ఆదివారం గత వారంలోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ : fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-3-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 41 పేజీలు: 10+4 వెల: 6.50

బడ్జెట్ పత్రాలపై రూపాయి గుర్తు మార్చిన స్టాలిన్
మే 20న నిసార్ ఉపగ్రహ ప్రయోగం
5



అసెంబ్లీలో రగడ.. రగడ


# జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

స్పీకర్‌పై బిఆర్ఎస్ సభ్యుని అనుచిత వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ సభ్యుల తీవ్ర నిరసన

బడ్జెట్ సమావేశాలయ్యేదాకా జగదీశ్‌ను సస్పెండ్ చేయాలని ప్రతిపాదించిన మంత్రి శ్రీధర్‌బాబు.. ఇరు పక్షాల సభ్యుల తీవ్ర స్థాయి వాగ్వాదాలు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని వెల్లడించారు. శాసనసభలో గురువారం మధ్యాహ్నం విరామం అనంతరం తిరిగి ప్రారంభమయ్యాక సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని గవర్నర్, స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనేదానిపై జగదీ శ్‌రెడ్డిపై వేటు వేశారు. బడ్జెట్ సెషన్స్ ముగిసే వరకు జగదీ శ్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేయాలని సభావ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపాదించగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దానికి ఆమో దం తెలిపారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే సంద ర్భంలో బిఆర్ఎస్ సభ్యులు జగదీశ్‌రెడ్డి స్పీకర్ పట్ల చేసిన వ్యాఖ్య లపై మంత్రులు, సభ్యులు పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ >>2

## జగదీశ్! అసహానం వద్దు: స్పీకర్ 2



జగదీశ్ వ్యవహారం

# ఎథిక్స్ కమిటీకి

తర్వాత తదుపరి చర్యలు తీసుకోండి

ఆయన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ఉన్నాయి: డి.సిఎం భట్టి

**హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త:** శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఈ సెషన్ మొత్తం పూర్తిగా సస్పెండ్ చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క కోరారు. ఈ సభ్యుడి వ్యవహార శైలిపై ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేసి వారి నిర్ణయం మేరకు తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. శాసనసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి చులకనగా మాట్లాడటం >>2

## 15 నుంచి ఒంటిపూట బడులు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్య డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వేసవి ఎండల నేపథ్యంలో ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది విద్యా సంవత్సరం ముగిసే వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నట్లు డైరక్టర్ ప్రకటించారు. ఒంటిపూట బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకుపని చేయనున్నాయి. 10వ తరగతిపరీక్ష కేంద్రాలున్న పాఠశాలల్లో మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు జరగనున్నట్లు డైరక్టర్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12. 30 గంటలకు మధ్యాహ్న >>2


# కేంద్రం కుట్రను తిప్పికొడతాం

దక్షిణాది ప్రాధాన్యతను కుదించే యత్నాలను సాగనివ్వం

నియోజకవర్గాల పునర్విభజనను ఆమోదించం: సిఎం రేవంత్

డీలిమిటేషన్‌పై చర్చకు రావాలని ఆహ్వానించిన తమిళ సిఎం స్టాలిన్

ఢిల్లీలో సిఎం రేవంత్‌కు లేఖ అందించిన డిఎంకె ప్రతినిధి బృందం



గురువారం ఢిల్లీలో సిఎం రేవంత్‌కు ఆహ్వాన లేఖ అందిస్తున్న డిఎంకె ప్రతినిధి బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి13:** నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను తిప్పికొట్టే కార్యాచరణ చేపడతామని గౌరవ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అది నియోజకవర్గాల పునర్విభజన కాదని దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను కుదించే ప్రయత్నమని సీఎం అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు కలిగే నష్టాలు.. చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించేందుకు చెన్నైలో ఈ నెల 22న జరిగే సమావేశానికి హాజరుకావాలంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆహ్వానించారు. ఈ మేరకు తమిళనాడు సీఎంరాసిన లేఖను ఆరాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె.ఎన్.నెహ్రూ ఆధ్వర్యంలోని డీఎంకే ప్రతినిధి బృందం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం అందజేసింది. 2026 తర్వాత చేపట్టే జన గణన వరకు నియోజకవర్గాల పునర్విభజన చేపట్టకూడదని నిబంధనలున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం అంతకుముందు గానే ఈ ప్రక్రియను తెరపైకి తెచ్చిందని తమిళనాడు సీఎం స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై తమ రాష్ట్రంలో ఇప్పటికే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశామని లేఖలో వెల్లడించారు. ఈ విషయంలో తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలతో కూడిన ఐక్య కార్యాచరణ కమిటీలో (జేఏసీ) చేరేందుకు అంగీకారం తెలపాలని స్టాలిన్‌లేఖలో కోరారు. భవిష్యత్ కార్యాచరణ చేపట్టేందుకు జేఏసీలోకి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక ప్రతినిధిని నియమించాలని లేఖలో సూచించారు. ముఖ్యమంత్రిని కలిసిన డీఎంకే ప్రతినిధి బృందంలో ప్రత్యేక ప్రతినిధి ఏకేఎస్ విజయన్, డీఎంకే పార్లమెంటరీ పార్టీ నేత కనిమొళి, డీఎంకే ఎంపీలు ఏ.రాజా,ఎన్.ఆర్. ఇళంగో,కళానిధి వీరస్వామి, అరుణ్ నెహ్రూ ఉన్నారు. డీఎంకే ప్రతినిధుల బృందం కలిసిన తర్వాత సిఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నాన్ని ఏరకంగానూ సహించబోమని హెచ్చరించారు. మేం (దక్షిణాది రాష్ట్రాలు) దేశానికి ఎంతో సేవ చేశామని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి బీజేపీకి పెద్దగా ప్రాతినిధ్యం లేదని.. దక్షిణాది రాష్ట్రాల్లో ఓటమితో ఈ >>2

త్వరలో..

## 'భారత్ సమ్మిట్'

రానున్న ఒబామా..

ఎవరిట్రాప్‌లో పడను

కెసిఆర్ అసెంబ్లీలో చర్చకు రావాలి.. ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి13:** తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట అంతర్జాతీయ సమావేశ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే >>2

## చిన్నారిని మింగిన లిఫ్ట్

అపార్ట్‌మెంట్ లిఫ్ట్‌లో ఇరుక్కుని నాలుగేళ్ల బాలుడు మృతి

గుండెలవిసేలా తల్లిదండ్రుల రోదన



సురేందర్ (ఫైల్)

**హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని అపార్ట్‌మెంట్లలో నాసిరకం లిఫ్టులు ప్రాణాలు బలిగొంటున్నాయి. తాజాగా బుధవారం రాత్రి ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి సంతోష్‌నగర్ కాలనీలో ముజ్తాబా అపార్ట్‌మెంట్ లిఫ్ట్‌లో ఇరుక్కుని నాలుగున్నరేళ్ల చిన్నారి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, శామ్ బహదూర్ నేపాల్‌నుంచి వచ్చి >>2



బీజాపూర్ జిల్లాలో లొంగిపోయిన 17 మంది మావోయిస్టులు

## 17 మంది మావోయిస్టుల లొంగుబాటు

9 మందిపై 24 లక్షల రివార్డు

లొంగిపోయిన వారిలో డివిజన్ ఏరియా కమిటీ మెంబర్లు

**చర్ల, మార్చి 13, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లుతుంది.గడిచిన ఏడాదిన్నర కాలంలో అనేక మంది ఎన్ కౌంటర్లలో మృతిచెందిగా పదుల సంఖ్యలో మావోల లొంగుబాట్లు జరిగాయి. అనేక మందిని అరెస్టు చేసారు. తాజాగా బీజాపూర్ జిల్లా గంగలూరు ఏరియా కమిటీలో క్రియాశీలకంగా ఉన్న 17 మంది మావోయిస్టులు మావోయిస్టు భావజాలాన్ని వదిలి పోలీసు ఉన్నతాధికారుల ఎదుట లొంగిపోయారు.లొంగిపోయిన వారిలో 17 మంది మావోయిస్టులు ఉండగా వీరిలో 09 మంది పై 24 లక్షల రివార్డు ఉన్నట్లు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు. లొంగిపోయిన వారిలో డివిజన్ కమిటీ మెంబర్ ఏరియా కమిటీ మెంబర్లు ఇద్దరు మిలిషియా ప్లాటూన్ కమాండర్ ఇద్దరయ జనతన సర్కార్ అధ్యక్షుడు ఒకరు దీరీలీళీ అధ్యక్షుడు ఒకరు పార్టీ సభ్యుడు , రీతిలీళీ అధ్యక్షుడు జనతన సర్కార్ ఉపాధ్యక్షులు ఇద్దరు ప్లాటూన్ డిప్యూటీ కమాండర్ జనతన సర్కార్ సభ్యుడు నలుగులు బిశిది సభ్యుడు ఒకరు ఉన్నారు. గంగళూరు ఏరియా కమిటీ దీజుదిలీ మెడియం దినేష్ మోడీయం ఏరియా కమిటీ సభ్యురాలు తన భార్యతో సహా పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసుల ఒత్తిడి పెరగడం, మావోయిస్టు సంస్థ నిరంతర నష్టాలను చవిచూడటం వలన, డివిసిఎం స్థాయి మావోయిస్టు,ఇతర రివార్డుపొందిన మావోయిస్టులతో కలిసిపోలీసుల ముందు లొంగిపోయారు.

# 'స్పేస్ అన్ డాకింగ్' సఫలం

అంతరిక్షంలో అరుదైన ఘనత

అమెరికా, రష్యా, చైనాల తర్వాత మనమే



షార్ నుంచి ప్రయోగించిన స్పేడెక్స్ ఉపగ్రహాలు అంతరిక్షంలోకి చేరినప్పటి చిత్రం

**శ్రీహరికోట (తడ), మార్చి 13 ప్రభాతవార్త:** ఇస్రో తన పరిశోధనలతో మరోసారి సూపర్ అనిపించుకుంది. గత ఏడాది డిసెంబర్ 30న మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా ప్రయోగించిన రెండు స్పేడెక్స్ ఉపగ్రహాల అన్‌డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసుకుంది. 56 రోజుల పరిశోధనల తర్వాత గురువారం ఈ ఘనత ఇస్రో సొంతమైంది. రాకెట్ ప్రయోగం జరిగిన అనంతరం రెండు ఉపగ్రహాలను ఒక్క చోటికి చేర్చడం, వాటి అనుసంధానం, అనంతరం మళ్లీ విడిపోయి క్షేమంగా కక్ష్యకు చేరడం వంటి పరిశోధనలు ఇస్రో శాస్త్రవేత్తలు ఇన్ని రోజులుగా చేపట్టారు. భూకేంద్రాల నుంచి ఈ కార్యక్రమం కొనసాగించారు. ఇస్రోకు చెందిన వివిధ సెంటర్లతో పాటు మనకు సమీపంలోని కొన్ని అంతరిక్ష పరిశోధన భూకేంద్రాల సహకారం కూడా తీసుకున్నారు. గురువారం ఈ అన్‌డాకింగ్ కార్యక్రమం విజయవంతమై ఉపగ్రహాలు క్షేమంగా కక్ష్యకు చేరిన దృశ్యాలను ఆన్‌బోర్డు కెమెరాలు చిత్రీకరించాయి. ఈ అన్‌డాకింగ్ దృశ్యాలు ఇస్రో ఎక్స్‌లో విడుదల చేసింది. కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. భవిష్యత్‌లో భారత అంతరిక్ష పరిశోధనలు, కీలక ప్రయోగాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్ 30న శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా స్పేడెక్స్-1, స్పేడెక్స్-2 ఉపగ్రహాలను ఇస్రో అంతరిక్షంలోకి పంపించింది. 440 కిలోగ్రాముల బరువైన ఈ ఉపగ్రహాలను కొంచెం దూరంగా కక్ష్యలోకి రాకెట్ ప్రవేశపెట్టింది. అప్పటి నుంచి విభిన్న పరిశోధనలు మొదలయ్యాయి. ప్రయోగం జరిగిన సమయంలో ఇస్రో ఛైర్మన్‌గా ఎస్.సోమనాథ్ ఉన్నారు. అనంతరం అంతరిక్షంలోని ఉపగ్రహాలను దగ్గరకు చేర్చే ప్రక్రియ దాకా సోమనాథ్ భూకేంద్రాల నుంచి పరిశోధనలు చేపట్టారు. ఆ తర్వాత ఆయన నుంచి ఇస్రో ఛైర్మన్‌గా వి.నారాయణన్ బాధ్యతలు చేపట్టారు. కొత్త ఛైర్మన్ ఆధ్వర్యంలో అన్‌డాకింగ్ ప్రక్రియను క్రమక్రమంగా చేసుకుపోయారు. ఇది గురువారం నాటికి ఫలించింది. ఈ ఉపగ్రహాల అన్‌డాకింగ్ తర్వాత ఇస్రోకు భవిష్యత్ ప్రయోగాలపై పూర్తి నమ్మకం ఏర్పడింది. టార్గెట్, ఛేజర్ అనే రెండు ఉపగ్రహాలు ఇందులో భాగం కాగా, వాటిని స్పేడెక్స్ జంట ఉపగ్రహాలుగా పేర్కొంటున్నారు. ఉపగ్రహాలు రెండూ ఒకచోట అనుసంధానం కావడం, మళ్లీ అవి విడిపోవడం, ఇప్పటిదాకా క్షేమంగా పనిచేయడం వంటి కార్యక్రమాలు ఇస్రో పరిశోధనలకు గీటురాయిగా నిలుస్తున్నాయి.

## ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రాజీవ్ యువ వికాసం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం రేవంత్‌రెడ్డి సర్కారు కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందు కోసం సంబంధిత వర్గాల నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. తెలంగాణలో మొత్తం 5 లక్షల మంది కోసం ఈ పథకం కింద రూ.6,000 కోట్లు ఖర్చు చేయనుంది. సంక్షేమ శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం ఈ పథకం ద్వారాప్రతిఅసెంబ్లీ నియోజకవర్గానికి 4, 200మందికి చొప్పున లబ్ధి చేకూరుతుంది. ఈ పథకానికి బ్యాంకు లింకేజీని పెడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక ఏడాది బీసీ కార్పొరేషన్, ఎంబీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్లకు రూ.2,500 కోట్లు కేటాయించారు అలాగే, ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పథకాల కోసం రూ.2,136 కోట్ల కేటాయింపు జరిగింది. ట్రైకార్‌లో స్వయం ఉపాధి పథకాలకు రూ.657.96 కోట్లను కేటాయించారు.

# అదిగో.. తెలుగు వారధి!

120 కిలో మీటర్ల 167వ జాతీయ రహదారి

రూ.12 వేల కోట్లు కేటాయించిన కేంద్రం

కృష్ణానదిపై రెండు వరుసలతో కేబుల్ బ్రిడ్జి

రేపు ఖరారుకానున్న టెండర్లు..

తిరుపతికి తగ్గనున్న దూరం



కేబుల్ బ్రిడ్జి నమూనా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి, 13, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లోని సోమశిల వద్ద కృష్ణానదిపై నిర్మించతలపెట్టిన కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది. ఎట్టకేలకు కృష్ణానదిపై నిర్మించే బ్రిడ్జికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఈనెల 15న బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లుఖారారు కాన్నుట్లు తెలిసింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య దూరాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 167వ జాతీయరహదారిని నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈక్రమంలో బ్రిడ్జి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయితే రెండు రాష్ట్రాల మధ్య దూరం తగ్గడంతోపాటు అద్భుతమైన పర్యాటక కేంద్రంగా కూడా కేబుల్ బ్రిడ్జి నిలువనున్నది. తెలంగాణ -ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య దూరాన్ని తగ్గించి, ప్రమాదాలను నివారించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సోమశిల కృష్ణానదిపై నిర్మించ తలపెట్టిన సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం అంశంపై మళ్లీ కదలిక మొదలైంది. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య కృష్ణానది ఉండడం వల్ల ఈ రెండు రాష్ట్రాల మధ్య ప్రజలు రాకపోకలు సాగించాలంటే చిన్నచిన్న పడవల ద్వారా ప్రయాణం చేయాల్సి ఉంది. లేనిఎడల అచ్చంపేట, కొల్లాపూర్, నియోజకవర్గాల ప్రజలు మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల మీదుగా బయలుదేరి కర్నూలు మీదుగా వారి వారి గమ్య స్థానాలను చేరాల్సి ఉంటుంది. అయితే ఇది దూరభారంతో కూడుకున్నది. బీదలు, అత్యవసర పనులు ఉన్నవాళ్లు చిన్నచిన్న పడవల ద్వారా రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో లెక్కకు మించిన ప్రాణాలు నీటిలో కలిసిపోయాయి. పలుమార్లు ఘోర ప్రమాదాలు సంభవించాయి. ఈ పరిస్థితులను అధిగమించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య దూరాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం 167వ జాతీయరహదారిని నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. కల్వకుర్తి సమీపంలోని కొట్ర గ్రామం నుంచి ఆంధ్ర రాష్ట్రంలోని నంద్యాల వరకు జాతీయ రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టి నిధులు మంజూరు చేసింది. సోమశిల >>2

## వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్‌కు ట్రాన్స్ కో సిఎండి కృష్ణ భాస్కర్ ఎంపిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి13:** వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్‌కు తెలంగాణ ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్ ఎంపిక అయ్యారు. స్టాటిస్టిక్స్,అనాలిటిక్స్ సంబంధించిన అంశంపై గత సంవత్సరం నుంచి ప్రపంచ బ్యాంకు ఫెలోషిప్ కోర్సు నిర్వహిస్తుంది. మాసాచూసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి) కోర్సులో మాస్టర్ ఆఫ్ అప్లైడ్ సైన్స్‌లో చదువుకొని అందులో చేసిన ప్రాజెక్టు వర్క్ ప్రధాన ఆధారంగా ఈ ఫెలోషిప్‌కు ఎంపిక చేశారు. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఫెలోషిప్ కోసం 2,600 పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా 33 మంది ప్రభుత్వంలో పని చేసిన >>2



న్యూఢిల్లీ రోహిణిలోని ఆశా కిరణ్ హోమ్‌లో పిల్లలతో కలిసి హోలీ జరుపుకొంటున్న సిఎం రేఖాగుప్తా

## కేంద్రం కుట్రను తిప్పికొడతాం

>> రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవాలని బీజేపీ భావిస్తోందని సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ సూత్రప్రాయంగా ఇప్పటికే నిర్ణయించిందని సీఎం వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతి తీసుకొని తాను చెన్నై సమావేశానికి హాజరవుతానని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ రాష్ట్రంలోనూ చర్చలు జరిపేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు రేవంత్ తెలిపారు. ఈ మేరకు అన్ని పార్టీల నేతలను అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డిలకు సూచించినట్లు సీఎం తెలిపారు. తాము నిర్వహించే సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామని... ఆయన సమావేశంలో పాల్గొని అక్కడ వెల్లడైన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్లాలని సీఎం అన్నారు. మా హక్కుల రక్షణకు తెలంగాణ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి పాటుపడాల్సి ఉన్నందున ఆయనను పిలుస్తామని, ఆయన దీనికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణకు అంతా పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. 22న చెన్నైలో నిర్వహించే సమావేశంలో నియోజకవర్గాల పునర్విభజనతో కలిగే నష్టాలు.. వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణను రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్ని పార్టీలు, పౌర సంఘాల అభిప్రాయాలు సేకరించేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారని సీఎం అన్నారు.

## చిన్నారిని మింగిన లిఫ్ట్

>> నగరంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో కాపలాదారుడిగా పని చేస్తున్నాడు. లిఫ్ట్ పక్కనే ఉన్న చిన్నగదిలో నివాసం ఉంటున్నాడు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో తన కుమారుడు సురేందర్ ఆడుకుంటూ లిఫ్ట్ తలుపుల మధ్యకు వెళ్లాడు. ఈ విషయాన్ని ఎవరూ గుర్తించలేదు. 10 నిమిషాల తర్వాత సురేందర్ ఎక్కడున్నాడని వెతకగా లిఫ్ట్ మధ్యలో ఇరుక్కుని చిన్నారి రక్తపుమడుగులో అపస్మారక స్థితిలో ఉన్నాడు. వెంటనే అపార్ట్‌మెంట్‌వాసులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని లిఫ్ట్ మధ్యలో ఇరుక్కున్న బాలుడిని బయటకు తీసి హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోని వైద్యులు అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందిన విషయం తల్లిదండ్రులకు తెలియడంతో కన్నీటి పర్యాంతమయ్యారు. వీరు నేపాల్ నుంచి జీవనోపాధి నిమిత్తం 7 నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చారు. తొలుత గుడిమల్కాపూర్‌లో నిర్మాణంలో ఉన్న భవనానికి కాపలాదారుగా పని చేశారు. 3 నెలల క్రితం ప్రస్తుతం ఉంటున్న అపార్ట్‌మెంట్‌కు కాపలాదారుగా వచ్చాడు. నిర్వాహకులు గది ఇస్తామని చెప్పడంతో శామ్ బహదూర్ భార్య, కుమార్తె, కుమారుడిని నేపాల్ నుంచి తీసుకువచ్చాడు.

**సాంకేతిక లోపంతో గాంధీలో ఆగిపోయిన లిఫ్ట్**

**సికింద్రాబాద్,ప్రభాతవార్త:** సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో గురువారం మధ్యాహ్నం లిఫ్ట్ మధ్యలోనే ఆగిపోయింది. దీంతో అందులో ఉన్న రోగులు, వారి సహాయకులు తీవ్ర ఆందోళన చెందారు. దాదాపు అరగంట సమయం పాటు లిఫ్ట్ మధ్యలోనే నిలిచిపోవడంతో భయంతో వణికిపోయారు. సాంకేతిక లోపం కారణంగా ఆస్పత్రి ప్రధాన భవనంలోని నాలుగవ లిఫ్ట్ ఆరవ అంతస్తు వద్ద మధ్యలోనే ఆగిపోయింది. దీంతో లిఫ్ట్‌లో ఉన్న దాదాపు 15మంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. టెక్నీషియన్ వచ్చి మరమ్మతులు జరుపడంతో రోగులు, వారి బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. తరచుగా ఇలంటి పరిస్థితులు నెలకొంటున్నట్లు సిబ్బంది చెబుతున్నారు.

## జగదీశ్ వ్యవహారం ఎథిక్స్ కమిటీకి

>> ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే విధంగా ఉందని వ్యాఖ్యానించారు. "మా అందరి తరపున మీరు పెద్ద మనిషిగా మాత్రమే కూర్చున్నారే తప్ప ఈ సభ నీ సొంతం కూడా కాదు" అని స్పీకర్‌ను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చులకనగా మాట్లాడటం చూస్తుంటే వారు మిమ్మల్ని సభాపతిగా చూడటం లేదన్నారు. మీ స్థానంలో ఎవరు కూర్చున్నా సభాపతినే. గడ్డం ప్రసాద్‌ను సభాపతిగా చూడకుండా ఇంకో రకంగా చూడటం బాధాకరమన్నారు. శాసనసభ సమావేశాల ప్రారంభం సందర్భంగా బిఆర్ఎస్ఎల్పీ సమావేశం నిర్వహించి కెసిఆర్ ఇదే ఉద్బోధ చేశారా అని ప్రశ్నించారు. మీ సంస్కారం చూస్తుంటే బాధగా ఉంది. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసినట్టుగా చేసిన వ్యాఖ్యలను సభలో సభ్యులందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నామని చెప్పారు. అసెంబ్లీ ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిదని, అలాంటి అసెంబ్లీలో సభను నియంత్రిస్తూ, ఆర్డర్లో పెడుతూ, సజావుగా నడిపించడానికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి భారత రాజ్యాంగం స్పీకర్ కు విశేష అధికారాలు ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గురించి ఒక సభ్యుడు శాసనసభ వెలుపల అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయమై ఆనాడు ఎథిక్స్ కమిటీకి పంపించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2014 బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాడు ప్రతిపక్ష సభ్యులుగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌ల సభ్యత్వాన్ని రద్దు చేసిందన్నారు. సభ సాంప్రదాయాలు కాపాడటానికి కఠిన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. సభ సాంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. సభాపతిని గౌరవించాల్సిన అవసరం ప్రతి సభ్యుడుపై ఉందని నొక్కి చెప్పారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదా తీర్మానంపై చాలా ఉన్నతంగా, గొప్పగా ధన్యవాదాలు చెప్పాల్సిన ప్రతిపక్ష సభ్యులు అవహేళనగా మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసే విధంగా ఉందని అన్నారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

>> భోజనం అందించి విద్యార్థులను ఇంటికి పంపించనున్నారు. ఒంటిపూట బడులు ఉన్నప్పటికీ.. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల్ని సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు మాత్రం కొనసాగుతాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ స్పష్టం చేశారు. 2024-25 విద్యా సంవత్సరం ఆఖరి రోజైన ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు అమలు చేసేలా పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్లు(ఆర్‌జెడి)లు, జిల్లా విద్యాశాఖ అధికారులు(డిఈవో)లు తగిన చర్యలు చేపట్టాలని డైరక్టర్ ఆదేశించారు.

## ట్రాన్స్‌ కో సిఎండి కృష్ణ భాస్కర్ ఎంపిక

>> అధికారులను ఎంపికగా చేశారు. కాగా భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక అధికారి కృష్ణ భాస్కర్ కావడం గమనార్హం. ఫెలోషిప్‌లో భాగంగా వాషింగ్టన్ డిసీలో తొమ్మిది రోజుల పాటు నేరుగా ట్రైనింగ్ పొందేందుకు రావాలంటూ వరల్డ్ బ్యాంక్ అధికారులు కృష్ణ భాస్కర్‌కు ఆహ్వానం పంపారు. ఆరు నెలల కోర్సులో భాగంగా ప్రత్యేక శిక్షణ తదుపరి డిజిటల్ అనుబంధంగా ఈ కోర్సు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఫెలోషిప్‌కు ఎంపికైన కృష్ణ భాస్కర్ అమెరికా వెళ్లడానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి13:** రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎంభరోసా ఇచ్చారు.

## ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి13:** తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీల ఎన్నిక ఏకగ్రీవమైంది. గురువారం సాయంత్రం 3 గంటలకు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగిసింది. దీంతో కాం గ్రెస్ పార్టీ నుంచి విజయశాంతి, అద్దంకి ద యాకర్, శంకర్ నాయక్, సీపీఐ నుంచి నెల్ల కంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి డాక్టర్ దా సోజు శ్రవణ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డి ప్రకటిం చారు. ఈ సందర్భంగా ఆ ఐదుగురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ఏకగ్రీ వంగా ఎన్నికైన కొత్త ఎమ్మెల్సీలకు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, మార్చి 13 ,ప్రభాతవార్త :** నగరంలోనని ట్యాంక్ బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం హై టెన్షన్ వాతావరణం నెలకొంది.అసెంబ్లీ నుంచి ఎంఎల్ఏ జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఆఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు దీంతో ఆందోళన విరమించాలని పోలీసులు వారికి విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ ఎంఎల్ఏలు ఎంతకు వినక పోవడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో హరీష్‌రావు, కేటిఆర్,జగదీష్ రెడ్డి,కోవా లక్ష్మీ, సబితా ఇంద్రారెడ్డి తదిరులు ఉన్నారు.కాగా అంతకు ముందు అసెంబ్లిలో జగదీష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మేము కూడా ప్రజలు ఎన్నుకుంటేనే సభలోకి వచ్చాం.మీరు మేము ఎన్నుకుంటే స్పీకర్ అయ్యారు. ఈ సభ మీ సొంతం కాదు. అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీంతో రగడ మొదలయ్యింది. క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ ఎంఎల్ఏలు డిమాండ్ చేసినా జగదీష్ రెడ్డి వెనక్కి తగ్గలేదు. దీంతో సభ్యుల డిమాండ్ మేరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ స్పీకర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో బిఆర్ఎస్ ఎంఎల్ఏలు సభ నుంచి వాకౌట్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు.

### వారం - వర్జ్యం

తేది : 14-03-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల పౌర్ణమి మ.12.25
పుబ్బ ఉ.6.18
వర్జ్యం మ.2.17-4.03
దు.ఉ.8.49-9.37, 2) మ.12.49-1.37
శుభసమయం : ఉ.9.30-10.30,
సా.4.50-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటారు. రుణాలు తీరుతాయి.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు పరిష్కరించుకుంటారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :**నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. రుణబాధలు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి.

**తుల :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:**ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు లాభ సాటిగా సాగుతాయి. భూవివాదాలుతీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


# జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

>> సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లా డుతూ స్పీకర్‌పై ఏహ్య భావంతో మాట్లాడటం తగదని జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండి పడ్డారు. స్పీకర్‌ను అవమానించేలా మాట్లా డతారా, ఇదేనా మీ నాయకుడు నేర్పిన గౌరవం అని ప్రశ్నించారు. మీ సంస్కారం చూస్తుంటే బాధగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా మర్యాదలు కాపాడాలంటే కఠిన నిర్ణయాలు తప్పవని, అవమానకరంగా మాట్లాడిన జగదీష్‌రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందిగా స్పీకర్‌ను కోరారు. అంతేకాకుండా సభ్యత్వం రద్దుపై ఎథిక్స్ కమిటీకి పంపుతామన్నారు. మరో మంత్రి ధనసరి అనసూయ మాట్లాడుతూ దళిత స్పీకర్‌ను బీఆర్ఎస్ పదేపదే అవమానిస్తోందన్నారు. దళితులను అవమానించడమే బీఆర్ఎస్ పని అని జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డారు. అట్టడుగు వర్గాల ప్రజలు ఇప్పుడిప్పుడే అధికారంలో భాగస్వామ్యం అవుతున్నారని, అది చూసి తట్టుకోలేక అవమానకరంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నువ్వు అంటూ ఏక వాక్యంతో సంభోదించడం ఎతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. స్పీకర్‌కు విశేషమైన అధికారాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొన్ని వర్గాలకు, కొన్ని కుటుంబాలకు మాత్రమే గౌరవం ఉంటుంది అన్నట్లుగా మీకు గౌరవం లేదన్నట్లుగా మాట్లాడటం సరికాదన్నారు. జగదీశ్‌రెడ్డి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రతిపాదించారు. ఇంకో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తన అభిప్రాయం వ్యక్తం చేస్తూ సభలో స్పీకర్‌ను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. అహంకారంతోనే జగదీశ్‌రెడ్డి వ్యవహరించారని మండిపడ్డారు. దళితులంటే బీఆర్ఎస్‌కు గౌరవం లేదని తప్పుపట్టారు. స్పీకర్ వ్యవస్థను, పార్లమెంటరీ వ్యవస్థను అవమానించేలా మాట్లాడిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని స్పీకర్‌ను కోరారు. తదుపరి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై బీఆర్ఎస్ నేతలు సభలో ఆందోళనకు దిగారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడిన దాంట్లో తప్పేముందని ప్రశ్నించారు. అధికార పక్షం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆపార్టీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఉరిశిక్ష వేసే వారికి కూడా చివరికోరిక ఏంటని అడుగుతారని, ఈ విషయంలో ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదన్నారు. తొలుత జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సభ అందరిదని, సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని అన్నారు. తమ అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారని తెలిపారు. ఈ సభ మీ సొంతం కాదని వ్యాఖ్యలు చేశారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆక్షేపించారు. జగదీశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం రేగింది.

# జగదీశ్! అసహానం వద్దు: స్పీకర్

### బెదరింపులా.. జగదీష్ క్షమాణలు చెప్పాల్సిందే : శ్రీధర్‌బాబు
### స్పీకర్ అందరి తరుపు పెద్దమనిషి.. ఈ సభ మీ సొంతం కాదు: జగదీశ్‌రెడ్డి
### సభామర్యాదలు అధికారపక్షం పాటించడంలేదు: తలసాని శ్రీనివాస్‌యాదవ్
### అధికారం కోసం కెసిఆర్ లక్ష వాగ్దానాలు చేశారు : కోమటిరెడ్డి వెంకటరెడ్డి
### సభలో సమానహక్కులు కావాలని జగదీశ్ అనడం తప్పా: హరీష్ రావు

**హైదరాబాద్,మార్చి 13,ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన రెండు రోజున తీవ్రగందరగోళం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉద్దేశించి "స్పీకర్ అందరి తరుపు పెద్దమనిషి మేం అంతా కలిసి ఎంచుకుంటే మీరు అక్కడ కూర్చున్నారు ఈ సభ మీ సొంతం కాదు" అంటూ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు శాసనసభలో దుమారం రేపాయి. ప్రతిపక్షంగా తమకు కనీసం గౌరవం ఇవ్వడం లేదంటూ బిఆర్ఎస్ సభ్యులు స్పీకర్‌పై ఆరోపణలతో నిరసనలు వ్యక్త చేయగా, బిఆర్ఎస్ సభ్యులు దళిత స్పీకర్‌ను అవమానించారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వారిస్థానాల నుంచి లేచి ముందుకొచ్చి నిలుచొని నిరసన తెలిపారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మాణం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. తీర్మానంపై ముందు మాట్లాడిన విప్ ఆదిశ్రీనివాస్, నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గత ప్రభుత్వం వైఖరిని ఎండగట్టడమే లక్ష్యంగా సభలో మాట్లాడినారు. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై చర్చమొదలు పెడుతూనే "గవర్నర్ చేత 36నిమిషాల ప్రసంగంలో 360 కాంగ్రెస్ పాలకు 360 అవాస్తవాలు మాట్లాడించారని 15నెలల మీ పనితనం తెలిసిన గవర్నర్ అది చదవడానికి గింజుకొన్నారు.మనస్ఫూర్తిగా చదవలేదని, యాంత్రికంగా చదివేశారు" అంటూ వ్యంగ్యోక్తులతో పిట్టకథతో ప్రసంగం మొదలు పెట్టడంతో సభలో అలజడి మొదలైంది. రైతులకు రుణమాఫి జరగలేదు. రైతు భరోసా రాలేదు. మహాలక్ష్మీ పథకం కింద నెలకు 2500 ఇవ్వలేదు.ఆటోఅన్నలకు 12వేలు, తులంబంగారం, ఇందిరమ్మ ఆత్మీయభరోసా బోనస్ అంత బోగస్ అంటూ జగదీష్‌రెడ్డి ప్రసంగం సాగిపోతుండగా అధికార పార్టీ నేతలు బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఆయన అసహానంకు గురైనారు. రైతుల గురించి మాట్లాడుతుంటే ఎందుకు భయపడుతోంది ఈ ప్రభుత్వం అని ప్రశ్నించడంతో స్పీకర్ ఆయనమైక్ కట్‌చేసి విప్ ఆదిశ్రీనివాస్‌కు అవకాశం ఇవ్వగా పచ్చకామెర్లోడికి లోకమంత పచ్చగ కనపడుతుంది మా ప్రభుత్వం రెండులక్షల రుణమాఫి కోసం 21వేల కోట్లు వ్యయం చేసిందని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ప్రస్తుతం గవర్నర్‌కు గౌరవం ఇవ్వాలి కానీ సభను పక్కదారి పట్టించడం ఇదేం పద్దతి అని విప్ ఆదిశ్రీనివాస్ మండిపడ్డారు. ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేచి మాట్లాడుతూ కేసీఆర్ అధికారం కోసం లక్ష వాగ్దానాలు ఇచ్చారు అన్ని అమలు చేశారా మేం ఒక్కొక్కటి అమలు చేస్తూ పోతున్నాం.మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ లేచి ప్రభుత్వం తూకిత్తా అంటే తూకిత్తా అంటూ వ్యవహరించడం తగదు సభా మర్యాదలను అధికార పక్షం పాటించడంలేదు.మేము మాట్లాడినప్పుడు అభ్యంతర కరమైనవి ఉంటే రాసుకుని తర్వాత మాట్లాడవచ్చు మా సభ్యుడు మాట్లాడటం మొదలై రెండు నిమిషాలు కాలేదు,ఇటు విప్ అటు ఇద్దరు మంత్రులు అంతరాయం చేయడం ఎంత వరకు సమంజం,మీరు మాట్లాడుతున్నప్పుడు మేం అంతరాయం కలిగించలేదు మీరు మాకు అంతరాయం కలిగించవద్దు అని తలసాని అన్నారు. అధికార పక్షం సభ్యులను డిప్యూటీ సీఎం ముఖ్యంగా శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి సభ సక్రమంగా జరిగేలా చూడాలని తలసాని అన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కల్పించుకొని ప్రతిపక్షాలు గవర్నర్ ప్రసంగంపైనే మాట్లాడాలని సూచించారు. ఈ తర్వాత జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ తాను గవర్నర్ ప్రసంగంపైనే మాట్లాడుతున్నానని అధికారం పక్షం నుంచి మంత్రి ఏం మాట్లాడారో రాష్ట్రమంతా చూస్తుందని ఆయన మాట్లాడిన మాటాలకు గవర్నర్ ప్రసంగానికి సంబంధం ఉందా? అని ప్రశ్నించారు. దానిపై తేల్చాలని ఆయన సూచించారు. సభలో ఉండమంటే ఉంటా? లేకపోతో పోతానన్నారు. సభలో జరుగుతుందని రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారన్నారు అని జగదీష్‌రెడ్డి అన్నారు. అనంతరం స్పీకర్ స్పందిస్తూ జగదీశ్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ అసహానానికి గురవొద్దని సహనంతో ఉండాలన్నారు. సభాసంప్రదాయాలను కాపాడాలన్నారు. పదేళ్ల మంత్రిగా ఉన్నారన్నారు. సభా సంప్రదాయాలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. దీనికి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఏం విరుద్ధంగా మాట్లాడాలో చెప్పాలన్నారు. ఈసభ అందరిదీ. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు అంటూ జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనితో సభలో తీవ్రస్థాయిలో గందరగోళం చెలరేగింది. నా విషయంలోనే సభా సంప్రదాయాలకు విరుద్ధంగా మాట్లాడారని స్పీకర్ ఆవేదన వ్యక్తంచేయగా,స్పీకర్‌నుద్దేశించి జగదీష్‌రెడ్డి బెదిరింపు వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ సభ్యుల అభ్యంతరం వ్యక్తంచేశారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా ఏం మాట్లాడానో చెప్పండి అని జగదీశ్‌రెడ్డిసవాల్ చేశారు.మిమ్మల్ని ప్రశ్నించడం సభా సంప్రదాయాలకు విరుద్ధం కాదని జగదీష్‌రెడ్డిఅన్నారు. జగదీష్‌రెడ్డి మాట్లాడిన ప్రతి పదాన్ని వెనక్కి తీసుకోవాలని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జగదీష్‌రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే అంటూ శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. జగదీష్‌రెడ్డి అహంకారంతో మాట్లాడొద్దు అని మంత్రి శ్రీధర్‌బాబు హితవుచెప్పారు ఈరోజు స్పీకర్ ఛైర్‌పై దూషించేలా జగదీశ్‌రెడ్డి మాట్లాడారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పాల్సిందే అని శ్రీధర్‌బాబు అన్నారు. శ్రీధర్‌బాబు వ్యాఖలపై హరీశ్‌రావు అభ్యంతరంవ్యక్తంచేశారు. జగదీష్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడారు? సభలో సభ్యులందరికి సమాన హక్కులు ఉన్నాయనడంలో తప్పు లేదు అని హరీష్‌రావు సమర్థించారు. సభ అంటే కాంగ్రెస్ పార్టీ లేదా ప్రభుత్వానికి సంబంధించింది కాదు. సభలో అందరికీ సమాన హక్కులు ఉంటాయని జగదీష్‌రెడ్డి అన్నారు అంతకంటే అధికంగా ఏం మాట్లాడినారని హరీష్‌రావు శ్రీధర్‌బాబును నిలదీశారు.గందరగోళం మధ్య స్పీకర్ జగదీశ్‌రెడ్డి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. సభను ఆర్డర్‌లో పెడితేనే నేను మాట్లాడతాను అంటూ జగదీశ్‌రెడ్డి అన్నారు. స్పీకర్ అధికారం గురించి మాట్లాడాలనుకున్నా జగదీశ్‌రెడ్డి మరో మారు అన్నారు. సభా సంప్రదాయాలు తేలాలి.. స్పీకర్ అధికారాలు తేలాలి అని జగదీష్‌రెడ్డి సభ్యుల హక్కులు తేలాలి అన్నీ తేలాకే నేను మాట్లడతా అని జగదీశ్‌రెడ్డి పట్టుబట్టినారు.దీనితో కాంగ్రెస్ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించారని ఆరోపించారు. జగదీష్‌రెడ్డి యావత్ దళిత జాతికి క్షమాపణ చెప్పాలి అడ్లూరి లక్ష్మణ్ కూడా గొంతు కలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు స్పీకర్‌ను గౌరవించాల్సిన బాధ్యత లేదా? స్పీకర్‌ను ఏకవచనంతో సంబోధించిన జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని అడ్లూరి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.స్పీకర్‌పై జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై గందరగోళం జరగడంతో ఉదయం 11.37 నిమిషాలకు సభ వాయిదా వేశారు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి జైశంకర్‌తో భేటీ అయిన సిఎం రేవంత్ బృందం

## 'భారత్ సమ్మిట్'

>> అవకాశం ఉందని చెప్పా రు. భాంత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసినట్లు సీఎం తెలిపారు. గురువారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ నిర్వహించారు. అదీగాక త్వరలో హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయని నెలరోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.తాను ఎవరి ట్రాప్‌లో పడబోనని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని చెప్పారు. ఈ విషయంలో ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. తాను ఎవరో తెలియకుండానే పీసీసీ అధ్యక్షుడిగా, సీఎంగా ఎంపిక చేశారా అంటూ ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగానికి కేసీఆర్ రావడం కాదు, అసెంబ్లీలో చర్చలకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నందునే తనను ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకురావాలని ఆయనను ప్రశ్నిస్తున్నానని రేవంత్ చెప్పారు. కిషన్‌రెడ్డి మాత్రం రాష్ట్రానికి రావాల్సినవి పట్టించుకోవట్లేదని విమర్శించారు. తాను ప్రధానిని ఆరు గ్యారంటీలు అడగడం లేదని, ప్రధాని, కేంద్రమంత్రులు ప్రకటించిన హామీలు అడుగుతున్నామని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన అడుగుతున్నానని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై విన్నవిస్తున్నట్లు చెప్పారు. మెట్రోకి కేంద్ర కేబినెట్ అనుమతి ఇస్తే పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ గేమ్‌చేంజర్‌గా మారిందని పేర్కొన్నారు. 10 ఏళ్లలో కేసీఆర్ ఒక్క కొత్త పాలసీ కూడా తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. తాను చేసినవన్ని ఎవరూ చేయలేదని అన్నారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.1 శాతానికి తగ్గించామన్నారు. రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్లలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే టన్నెల్‌లో ప్రాణాలు పోతుంటే ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ అనేది లిమిటేషన్ ఫర్ సౌత్ అని కేంద్రంపై ధ్వజమెత్తారు.

# అదిగో.. తెలుగు వారధి!

>> వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం ద్వారా రెండు రాష్ట్రాల మధ్య సులభంగా రాకపోకలు సాగించేందుకు మార్గం సుగమం అవుతుంది. ఇందుకోసం మొత్తం120 కిలోమీటర్ల పొడవున నిర్మించే 167వ జాతీయ రహదారికి , బ్రిడ్జి నిర్మాణానికి కలిపి కేంద్ర ప్రభుత్వం 12వేల కోట్ల రూపాయలను కేటాయించింది. ఇందులో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు టూరిజం డెవలప్‌మెంట్ కోసం కోసం దాదాపుగా 2వేల కోట్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు సమాచారం.

మూడు సంవత్సరాల క్రితమే రోడ్డు పనులు ప్రారంభమై ఇంకా కొనసాగుతుండగా.. బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి అటవీశాఖ తదితర విభాగాలకు సంబంధించిన అనుమతులు రాకపోవడంతో.. పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. బ్రిడ్జి నిర్మాణం కోసం టెండర్లు పిలిచినప్పటికిని పలు రకాల సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని భావించి టెండర్లు వేయలేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం బ్రిడ్జి అంశం పై చర్చించి వెంటనే ఆ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. టెండర్లు వేసే గడువును పెంచడంతో పాటు బ్రిడ్జి నిర్మాణానికి ఉన్న అనంతరాలను తొలగించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. రెండు రాష్ట్రాల మధ్య నిర్మాణం అవుతున్న 167వ జాతీయ రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మొత్తం 120 కిలోమీటర్ల పొడవున సాగవలసిన రోడ్డు పనులు తెలంగాణ రాష్ట్రంలో నార్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని కొట్ర గ్రామం నుంచి కొల్లాపూర్ వరకు 86కిలోమీటర్ల పొడవునా సాగుతున్నాయి. అవసరమైన చోట్ల బ్రిడ్జిల నిర్మాణం కూడా పూర్తి కావొచ్చింది. ఆంధ్ర రాష్ట్రంలో 34 కిలోమీటర్ల పొడవున సాగవలసిన రోడ్డు కోసం అవసరమైన స్థల సేకరణ జరుగుతుందని సమాచారం. త్వరలోనే భూ సేకరణ పూర్తి చేసి టెండర్లు వేసి పనులు చేపట్టనున్నారు. ఒక కిలోమీటర్ పొడవునా బ్రిడ్జిసోమశిల వద్ద కృష్ణానదిపై ఒక కిలోమీటర్ పొడవున సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం కానున్నది. ఈ బ్రిడ్జి పూర్తయితే రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించడంతో పాటు.. ప్రకృతి ప్రేమికులు ఈ బ్రిడ్జి ద్వారా ప్రయాణించి రెండు రాష్ట్రాల మధ్య ఉన్న కృష్ణానది జలదృశ్యాలు ప్రకృతి రమణీయతను ఆస్వాదించవచ్చు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల వద్ద కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే సుమారు 80నుంచి 90కిలోమీటర్ల దూరం తిరుపతికి తగ్గనున్నది. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాలంటే 550కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయితే ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఎన్‌హెచ్44 నుంచి కాకుండా ఎన్‌హెచ్167 నుంచి కొల్లాపూర్ నుంచి సోమశిల బ్రిడ్జి మీదుగా నంద్యాలకు చేరకోవచ్చని దీంతో గంటన్నర సమయం కూడా ఆదా అవుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రయాణ సమయంతోపాటు కిలోమీటర్ల దూరాన్ని కూడా తక్కువ చేసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.

# అసెంబ్లీ గ్యాలరీకి స్వల్పకంపనం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ మీడియా గ్యాలరీ స్వల్పంగా కంపిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా ఎయిర్ కండిషనర్ స్విచ్ఆన్ చేయగానే కంపనం తీవ్రత పెరిగిపోతుందని గురువారం ఉదయం 9:45కు అసెంబ్లీ టివి లైవ్ అప్‌డేట్ ఇచ్చే బృందం గుర్తించారు. అదేవిధంగా గ్యాలరీ ముందు ఉన్న రైలింగ్ కూడా బిగుతు పట్టుకోల్పోయి వూగుతున్నట్లు గుర్తించారు. స్వల్ప కంపనం నిలువరించడానికి కొంత సేపు ఎసిని కూడా ఆఫ్ చేశారు. అయినా కూడా కంపనం ఉంటంతో అసెంబ్లీకి చెందిన సివిల్ ఇంజనీరింగ్ పనులు పర్యవేక్షించే అధికారి వచ్చిన పరిశీలించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత మరమ్మతులు చేయాల్సి ఉంటుందని ఒక నిర్ధారణకు వచ్చారు. గ్యాలరీ మొత్తం చెక్కతో చేసి ఉండటంతో దానిపై భారం పెరగడందని భావిస్తున్నారు. నాటి సిఎం ఎన్టీ రామారావు హయాంలో నిర్మించిన నూతన భవనంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడం ప్రారంభమైంది.



# వేసవిలోనూ వర్షాలే!

## కొన్ని రాష్ట్రాలకు వర్ష సూచన చేసిన వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ, మార్చి 13:** వేసవికాలం ఆరంభమై కొన్ని రాష్ట్రాల్లో వేసవి గాడ్పులు ప్రారంభం అయినా పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో మార్చి 15వరకూ జమ్ముకాశ్మీర్, బీహార్, పశ్చిమ బెంగాల్‌సహా అనేక రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ వర్షాలు రెండు వేరువేరు తుపానులన ప్రభావంతో వస్తాయని అంచనావేసింది. జమ్ముకాశ్మీర్‌నుంచి బీహార్‌వరకూ, పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడుప్రాంతాల్లో కూడా వర్షాలు కురుస్తాయి. ఈ వర్షాలవల్లనే రెండు కీలకమైన తుఫానులు కూడా వస్తాయని అంచనా వేసింది. దీనివల్ల దేశంలోని ఉత్తర, తూర్పు, దక్షిణప్రాంతాల్లో ప్రభావం ఎక్కువగా ఉంటుందని వెల్లడిం చింది. తుపాను మొదట ఇరాక్ ప్రాంతంలో ఉద్భవించి ఉత్తరభారత్‌లోని జమ్ముకాశ్మీర్, హిమాచల్, ఉత్తరాఖండ్, పంజాబ్ ప్రాంతాలను ప్రభావితం చేస్తుందని ఐఎండి తెలిపింది. వర్షం ఉరుములతో కూడిన భారీ వర్షాలు ఉంటాయి. దీనితో ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంత వాసులు కూడా అప్రమత్తంగా ఉండా లని వాతావరణ శాఖ తెలిపింది. ఇక రెండో తుపాను బంగ్లాదేశ్ సమీపంలో ప్రారంభం అయి భారత్‌వైపు కదులు తుందని తేల్చింది. తూర్పు, ఈశాన్య రాష్ట్రాలకు భారీ వర్షాలుంటాయని తెలిపింది. 15 వరకూ భారీ వర్షాలు తప్పవని అంచనా వేసింది. ఇక రాజస్థాన్‌లోనూ ఈ నెల 15 వరకూ వర్షాలుంటాయని చెప్పిన వాతావరణ శాఖ దక్షిణ భారత్‌లో ప్రధానంగా తమిళనాడులో ఈ ప్రభావం ఎక్కువ ఉంటుందని తెలిపింది. నాలుగు దక్షిణ తమిళనాడు జిల్లాల్లో భారీ వర్షాలుంటాయని తెలిపింది. కేరళ, మహారాష్ట్ర ప్రాంతాల్లో కూడా 15 వరకూ అడపాదడపా వర్షాలు మోస్తరునుంచి భారీగా కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.



రగ్బీలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు

# చరితకెక్కిన చాప్టా-కె విద్యార్థులు

## రగ్బీలో రాణించిన రత్నాలు

## జాతీయ స్థాయిలో ఇద్దరు ఎంపిక

**సంగారెడ్డి బ్యూరో/నారాయణఖేడ్, మార్చి 13, ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా నారాయణఖేడ్ మండలంలోని మారుమూల ప్రాంతమైన చాప్టాకె జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రగ్బీలో జాతీయ స్థాయిలో ఇద్దరు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానానోపాధ్యాయులు నర్సింలు తెలిపారు. అరకొర వసతులతో కొనసాగుతున్న పాఠశాలలో సైతం మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు, అటు నుంచి జాతీయ స్థాయికి ఎదగడం గర్వించదగిన విషయమని పలువురు కొనియాడారు. నారాయణఖేడ్ మండలం చాప్టకె జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఆరుగురు బాలికలు, ఆరుగురు బాలురు సెలెక్ట్ కావడం జరిగిందని, రాష్ట్ర స్థాయిలో ఆడి ఒక బాలిక, ఒక బాలుడు జాతీయ స్థాయికి సెలెక్ట్ కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. జాతీయ స్థాయికి సెలెక్ట్ అయిన సుమిత్ర (పదవ తరగతి), బి.విశ్వనాథ్‌లు ఇద్దరితో పాటు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు సైతం పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ మారుతి, ఎంపికైన విద్యార్థినీవిద్యార్థులను పలువురు ప్రశంసించారు. మారమూల ప్రాంతమైన పేదవిద్యార్థులను ప్రభుత్వము ఆదుకొని వారికి ఆట స్థలాలు, క్రీడ సామాగ్రి ఇచ్చి ప్రోత్సహిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఈ ప్రాంతానికి మంచిపేరు తెస్తారని తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.

# సెంట్రల్ వర్సిటీ భూముల విక్రయాన్ని నిలుపుదల చేయాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ లేఖ

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూములను విక్రయించడంపై సిపిఎం మండిపడింది. సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం లేఖ రాశారు. యూనివర్సిటీ భూములను వేలం వేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయు)కి చెందిన 400 ఎకరాల భూమిని విక్రయించాలనే తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, యూనివర్సిటీ భూముల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సీఎంకి రాసిన లేఖలో జాన్‌వెస్లీ కోరారు. వర్సిటీ ఆవిర్భావ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వే నంబర్ 25 కింద 2300 ఎకరాల స్థలాన్ని పరిశోధన మరియు విద్యారంగ అభివృద్ధికి కేటాయించిందని.. ప్రస్తుతం ఈ భూమిని వేలం వేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేయడం సరైన నిర్ణయం కాదన్నారు.

గచ్చిబౌలి ప్రాంతంలో ఉన్న ఈ 400 ఎకరాలను స్పోర్ట్స్ అకాడమీ నిర్మాణానికి మార్కెట్ విలువ కంటే చాలా తక్కువకు కేటాయించిందని.. అయితే తగిన అభివృద్ధి చేయడంలో ఆ కంపెనీ విఫలమవ్వడంతో ఆ భూములను ప్రభుత్వం హైకోర్టు ఆదేశాల ద్వారా తిరిగి పొందిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇట్టి భూమిని రు. 18వేల కోట్ల (అంచనా విలువ)కు 2025 మార్చి 8 నుండి 15 తేదీల మధ్యన వేలం వేస్తున్నట్లు పత్రికల్లో వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూము లను ఎవరి ప్రయోజనాల కోసం వేలాన్ని నిర్వహిస్తుందని.. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని.. ఈ భూములను వర్సిటీకి కేటాయించి విద్య, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతున్నట్టు జాన్‌వెస్లీ లేఖలో కోరారు.

# ఆశలన్నీ రోబోలపైనే..

## డి1, డి2 ప్రాంతాల్లో సింగరేణి, ర్యాట్ మైనర్స్ బృందాల సేవలు

## బురద, నీటిని తొలగించేందుకు రోబోల వినియోగం

## 20 రోజులుగా టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్



సహాయక చర్యల్లో రెస్క్యూ సిబ్బంది

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 13, ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బిసి టన్నెల్లో సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఆశలన్నీ రోబోలపైనే ఉన్నాయి. మానవులు వెళ్లలేని స్థలానికి రోబోలో వెళ్లి రెస్క్యూ చర్యలు నిర్వహించే అవకాశం ఉన్నది. ప్రమాదం జరిగిన స్థలాన్ని ఊహా చిత్రంగా గీయించి రోబో సహాయంతో మానవ ఆనవాళ్లు గుర్తించే చర్యలు ముమ్మరంగా జరుగుతు న్నాయి. ఊహాచిత్రం ఆధారంగా ప్రమాద స్థలం వరకు రోబోల ద్వారా తవ్వకాలు జరుగుతున్నాయి. అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ఆర్టిఫిషియల్ ఇంజలిజెన్స్, ఆల్గారిథమ్ ఆధారంగా తవ్వకాలు జరుపుతున్నాయి. అయితే భరించలేనంత దుర్వాసన వస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద గత నెల 22న జరిగిన ప్రమాదంలో 8మంది చిక్కుకోగా పంజాబ్‌కు చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని గుర్తించి వెలికితీసి సొంతగ్రామానికి తరలించిన సంగతి తెలిసిందే. మిగతా ఏడుగురి ఆచూకీ ఇప్పటివరకు లభించలేదు.

డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,గురువారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, తదుపరి చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ, ఏ రోజుకు ఆ రోజు చేయవలసిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగు తున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నట్లు, ప్రమాద ప్రదేశంలో తవ్వకాలు జరుగుతున్న డి1, డి2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు తెలియజేశారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ యొక్క భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కూడా కొనసాగుతున్నట్లు తెలియజేశారు. డి1, డి2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు, టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో, అన్వి రోబోటిక్స్, హైడ్రా అధికారులు, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, సహా సహాయక చర్యల్లో పాల్గొంటున్న అన్ని బృందాల అధికారులు హాజరయ్యారు.

# కార్పొరేట్ సంస్థల కోసమే నేషనల్ మార్కెటింగ్ విధానం

## రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి విమర్శ



**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** నేషనల్ మార్కెటింగ్ విధానం కార్పొరేట్ సంస్థల కోసమే నని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నేషనల్ మార్కెటింగ్ విధానంపై గురువారం వివిధ శాఖల అధికారులతో అత్యవసర సమావేశంను బిఆర్‌కె భవన్‌లో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి నిర్వహించినారు .అనంతరం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూకొత్త విధానం అమలైతే ఉద్యోగాలు పోవడమే కాదు, ఏటా వెయ్యి కోట్లు రాష్ట్ర సర్కార్కు రాబడికి గండి పడుతోందని వివరించారు. రైతులను మోసం చేయడానికి కేంద్రం జాతీయ మార్కెటింగ్ విధాన ముసాయిదా అని ఆయన విమర్శించారు, రైతు పండించే ఉత్పత్తులను, అమ్ముకునే వ్యవస్థ దేశం లో దశాబ్దాలుగా అమలు జరుగుతోందని గుర్తుచేశారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అధికారంలో ఉంటే అప్పుడూ అనేక సంస్కరణలు తీసుకొచ్చేది కానీ ఇప్పుడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చింది ఆయన విమర్శించారు. ఆ నల్ల చట్టాలపై రైతులు సుదీర్ఘమైన పోరాటం చేయడంతో ప్రధాని మోడీ వాటిని రద్దు చేశారు. కానీ అదే మార్గంలో నేషనల్ మార్కెట్ పాలసీ తీసుకురాబోతుంది. వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధాన ఫ్రేమ్ వర్క్ ముసాయిదా పేరుతో మార్కెటింగ్ వ్యవస్థను ప్రైవేట్ పరం చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుంది అని ఆయన ఆరోపించారు. . అదేవిదంగా అగ్రికల్చర్, మార్కెటింగ్, సివిల్ సప్లై, మార్కెఫెడ్ డిపార్మెంట్ అధికారులు, రైతు సంఘాల నాయకులు, ఎన్జీవోలు, ఈ రంగంలో అనుభవం వున్న అనేకమందితో లోతుగా చర్చించింది. సూత్రప్రాయంగా భవిష్యత్ లో కార్పొరేట్ వ్యవస్థ చేతుల్లోకి మార్కెటింగ్ వ్యవస్థ పోతుందని రైతు కమిషన్ నిర్ధారణకు వచ్చింది. ఇంకా దీనిపై ఒకటి రెండు సమావేశాలు నిర్వహించి భవిష్యత్‌లో నేషనల్ మార్కెటింగ్ పాలసీ అమలైతే.. ఉద్యోగాలు పోవడంతోపాటు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా కోల్పోతుందని కమిషన్ హెచ్చరించింది. ప్రతి యేటా మార్కెటింగ్ శాఖకు ఫీజుల రూపంలో 1000 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. ఇక మార్కెటింగ్ శాఖలో 2500 పైగా ఉద్యోగులు వివిధ స్థాయిలో పనిచేస్తున్నారు. ఇవన్నీ నేషనల్ మార్కెటింగ్ పాలసీ వస్తే కోల్పోయే అవకాశం ఉంది. దీనిపై రైతు కమిషన్ నిర్దిష్టమైన వ్యవసాయ మార్కెటింగ్ విధానం అమలు అయ్యేలా ఒక నివేదికను రూపొందించి త్వరలోనే ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. ఈ సమా వేశంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్, భూమి సునీల్, రాములు నాయక్ లతో పాటు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, మలక్‌పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీలక్షి ్మ హాజరయ్యారు.

# సిసోడియా, జైన్‌లపై కేసు నమోదుకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ, మార్చి 13:** ఆమ్ ఆద్మీపార్టీకి వరుసవెంబడి షాకులు తగులుతున్నాయి. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నాయకులపై కేసులునమోదుకు రాష్ట్రపతి ద్రౌపదిముర్మ అనుమతి ఇచ్చారని సమాచారం. ఢిల్లీలోని పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణంలో రూ.1300 కోట్లమేరకుంభకోణం జరిగిం దనే అరోపణలపై మనీశ్ శిసోదియా, సత్యేందర్‌జైన్‌పై ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి అనుమతిచ్చారని బిజెపినేతల సమాచారం. ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంట్ 2400 తరగతి గదుల నిర్మాణంలో స్పష్టమైన అవకతవకలు ఉన్నట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్ 2020 ఫిబ్రవరి 17న ఓ నివేదికలో వెల్లడించింది. ఈ క్రమంలోనే 2022లో ఢిల్లీప్రభుత్వ విజిలెన్స్ డైరెక్టరేట్ ఈ కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తునకు సిఫారసు చేస్తూ ప్రధాన కార్యదర్శికి నివేదికిచ్చింది. ఈక్రమంలోనే కేజ్రీవాల్ హ యాంలో మంత్రులుగా ఉన్న వీరిద్దరిపైనా ఎఫ్ఐఆర్‌నమోదుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు సమాచారం. గతంలోమద్యం విధానం కేసులో సిసోడియా, మనీలాండరింగ్ కేసులో సత్యేందర్‌జైన్‌లు అరెస్టు అయి బెయిల్‌పై విడుదలయిన సంగతి తెలిసిందే.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II,**
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
**O. A. No. 544 OF 2024**

**BETWEEN:**
**IDFC FIRST BANK LTD ....Applicant**
**AND**
**M/s. G ARUN KUMAR TRADERS & OTHERS .... Defendants**
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To
1. M/S. G Arun Kumar Traders, 1 4 308 22 2 Siddiq Nagar, Bholakpur, Hyderabad, Telangana-500080.
2. G Jayasree, 1 4 308 22 2 Siddiq Nagar, Bholakpur, Hyderabad, Telangana-500080.
3. Gujjari Ravinder, 1 4 308 22 2 Siddiq Nagar, Bholakpur, Hyderabad, Telangana-500080.
**.... Defendants**

Please take the Summons in the above **O.A. No. 544 OF 2024** filed by the applicant for recovery of money of **Rs. 23,50,450.58 Ps/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vartha Telugu Daily".
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i. To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii. To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number serial number 3A of the original application;
iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and /or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **16-04-2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.
Take notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the **03rd Day of MAR, 2025.**
**(BY ORDER OF THE TRIBUNAL)**
SEAL
**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-II,**
**HYDERABAD.**

# మరోసారి ఆల్‌టైమ్ గరిష్టానికి పసిడి ధరలు

## అదే దారిలో వెండి కూడా పరుగులు



**ముంబయి, మార్చి 13:** హోలి పండుగకు ముందు బంగారం, వెండి కొనాలని చేస్తున్నవారికి కోలుకోని షాక్ తగిలింది. రువారం పది గ్రాముల 22 క్యారెట్ల బంగారం, 24 క్యారెట్ల బంగారాలధరలు భారీగాపెరిగాయి. పసిడి రూటులోనే వెండిధరలు కూడా పరుగులుతీస్తున్నాయి. ఒక్కరోజే వెండి రెండువేలుపైబడి పెరిగింది. పదిగ్రాముల బంగారం ధరల్లో వెయ్యిరూపాయలుపైగా పెరిగి నట్లు తేలింది. తులంధర లక్ష రూపాయలకు చేరుకునేందుకు ఎంతోకాలం పట్టదని బులియన్ నిపుణులు చెపుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో గురువారం పదిగ్రాముల 99.9స్వచ్ఛమైన పసిడిధరలు రూ.600 పెరిగి 89,450కి పెరిగాయి. గడచిన ఫిబ్రవరి 20న పసిడిధరలు రూ.89,450గా కొనసాగాయి. మళ్లీ సుమారు 20 రోజుల తర్వాత బంగారంధర మళ్లీ అదేస్థాయికి చేరింది. వెండికూడా కిలోకు వెయ్యిరూపాయలుపెరిగింది. గడచిన ట్రేడింగ్ సెషన్‌లో రూ.1,00,200గా ఉన్న వెండి నేడు 1,01,200కి చేరింది. ఐదునెలల గరిష్టానికి సమాంతరంగా నమోదయింది. అంతర్జాతీయంగాచూస్తే ఔన్స్ బంగారం ధరలు 2946 డాలర్లకు చేరింది. ద్రవ్యోల్బణం పెరగడంతో నియంత్రణకోసం అమెరికాసెంట్రల్ బ్యాంకు ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను తగ్గించింది. ఈకారణంతోనే నగదులో ఉన్న పెట్టుబడులన్నీ కూడా బంగారంవైపు పెరిగాయని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకులు సౌమిల్‌గాంధీ అన్నారు. ఇక బంగారం పరంగా 18 క్యారట్ల బంగారం ఒకగ్రాము 6644. 10గా ఉంది. 22 క్యారెట్లు 81,200గా నమోదయింది. ఇక విజయవాడలో 22 కానయరెట్లధర రూ.81,200, 24 క్యారెట్ల ధర పదిగ్రాములు 88,580, 18 క్యారెట్లధర రూ.66,440రూపాయలుగా ఉంది. అమరావతిలో 22 క్యారెట్లు రూ.81,200, 24 క్యారెట్లు 88,580, 18 క్యారెట్ల ధరలు రూ.66,440గా ఉన్నట్లు బులియన్ మార్కెటీర్లు చెపుతున్నారు.

# ఆందోళనలతో అట్టుడికిన సెంట్రల్ వర్సిటీ

## వర్సిటీ భూముల వేలంపై విద్యార్థుల నిరసన

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 13, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరోసారి ఆందోళనలతో అట్టుడికింది. ప్రభుత్వం తాజాగా వేలం వేసేందుకు నిర్ణయించిన 400 ఎకరాల భూములపై విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.



సెంట్రల్ యూనివర్సిటీలో ఆందోళన చేపడుతున్న విద్యార్థులు

ఆ భూములు మొత్తం సెంట్రల్ వర్సిటీకి చెందినవేనని, భూముల వేలాన్ని నిలిపివేయడంతో పాటు పర్యావరణాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు గురువారం వర్సిటీలో ఆందోళన చేపట్టారు. వర్సిటీ ఈస్ట్ క్యాంపస్ వద్ద గల హెలీప్యాడ్ సమీపంలో సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్‌తోపాటు పలు విద్యార్థి సంఘాల విద్యార్థులు, ఉద్యోగులు భారీ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల ఆందోళనలతో సెంట్రల్ వర్సిటీ ఉద్రిక్తంగా మారింది. బుధవారం రాత్రి సైతం పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. శేరిలింగంపల్లి మండల పరిధిలోని కంచ గచ్చిబౌలి సర్వే నెంబరు 25లోని ప్రభుత్వ భూమిని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఏర్పాటు సమ యంలో యూనివర్సిటీకి కేటాయించారు. అయితే కేటా యించిన భూములన్నీ వర్సిటీకి నేటికి బదలాయింపు జరుగకపోగా, ఇప్పటికి రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూములుగానే ఉన్నాయి. ఈ క్రమంలో 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వే నెంబరు 25లోని 400 ఎకరాల భూమిని కేబినేట్ ఆమోదం లేకుండా ఐఎంజి అకాడమిక్స్, భారత్ ప్రైవేట్ లిమిటెడ్‌లకు కేటా యించింది. ఈ కేటాయింపుల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపణలు పెద్దఎత్తున వచ్చాయి. దీంతో కొద్దిరోజుల్లోనే ఈ కేటాయింపులను ప్రభుత్వం రద్దు చేసింది. ఐఎంజి అకాడమిక్స్, భారత్ ప్రైవేట్ లిమిటెడ్‌లు 2006లో కోర్టుకు వెళ్లగా భూ కేటాయింపులపై స్టే విధించిన కోర్టు వివాదం తేలే వరకు ప్రభుత్వ ఆధీనంలోనే సదరు భూములు ఉండాలని సూచించింది. సుదీర్ఘ వాదనల తర్వాత సదరుభూములు ప్రభు త్వానికే చెందుతాయని, ఐఎంజి అకాడమిక్స్, భారత్ ప్రైవేట్ లిమిటెడ్‌ల కేటాయింపులను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ప్రభుత్వం ఈ మధ్య కాలంలో ఈ 400 ఎకరాల భూములను వేలం వేసి భారీ ఎత్తున ఖజానా నింపుకోవాలని ప్రయత్నాలు ప్రారంభించింది. దాంతో హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ వర్గాలు భగ్గుమన్నాయి. అవి సెంట్రల్ యూనివర్సిటీకే చెందుతాయని విద్యార్థులు అంటున్నారు. ఇప్పటికే వర్సిటీ భూములు వేల ఎకరాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కు కేటాయించారని, వర్సిటీ భవిష్యత్ అవసరాల కోసం భూములు లేకుండా పోయాయని విద్యార్థులు వాపో యారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో పోలీసులు వర్సిటీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.

-వినోబాభావే

# అన్నదాతల ఆత్మహత్యలను ఆపలేమా?

అందరూ శాఖాహారులే కానీ గంప కింద కోడి మాయమైనట్లుగా ఉంది రైతుల పరిస్థితి. వీరూ వారు అన్న తేడా లేకుండా అందరు నాయకులు రాజకీయ పార్టీలు అంతా రైతుల సంక్షేమం, అభ్యున్నతి గురించి మాట్లాడేవారే. అధికారంలో ఉన్నవారైతే మరో అడుగు ముందుకు వేసి తమది రైతుల పక్షపాత ప్రభుత్వమని, వారి అభివృద్ధే ధ్యేయమని చెప్పుకునేవారే. ఇప్పుడే కాదు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇవే మాటలు చెప్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామాల్లో ఉండి రైతు కుటుంబంలో జన్మించి నాయకులుగా ఎదిగినవారు సైతం ఇలామాట్లాడి శాసన సభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా ముఖ్యమంత్రులుగా పదవుల్లోకి వచ్చిన తర్వాత రైతులను, గ్రామాలను విస్మరిస్తున్నారే మోననిపిస్తున్నది. ఎన్నికల మేనిఫెస్టోల్లో కూడా రైతుల గురించి చేసే వాగ్దానాలు వింటుంటే, చూస్తుంటే అసలు రైతులకు ఇక స్వర్ణయుగమేననిపిస్తున్నది. కానీ అధికారంలోకి రాగానే మరచిపోవడమో లేక మరిచిపోయినట్టు నటించడమో ఆనవాయితీగా అయింది. ఎన్నికల ముందు నాయకులు చెప్తున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలు అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం రైతులకు కూడా తెలియంది కాదు. అంతేకాదు తాము వేదిక లెక్కి ఇస్తున్న హామీలు, అధికారంలోకి వస్తే అమలు చేయలేమని కూడా నాయకులకు తెలియంది కాదు. ఎన్నికల్లో పరాజయంపాలై ప్రతిపక్షంలో కూర్చుంటే పాలక పక్షాన్ని ఇబ్బంది పెట్టేందుకు తాము అధికారంలోకి వచ్చి ఉంటే రైతుకు ఎంతో చేసి ఉండేవారమని, తమ ఎన్నికల మేనిఫెస్టోను యధాతథంగా అమలు చేసి ఉండేవారమని చెప్పుకునేవారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఆదిలో కొంతమేరకు ఎన్నికల మేనిఫెస్టోకు కొంత ప్రాధాన్యత ఇచ్చినా ఆ తర్వాత క్రమేణా విస్మరించడం పెరిగిపోయింది. ఎవరు ఎంతకాలం ఎలామోసం చేసినా, రైతులు మాత్రం తమలో తాము కుమిలిపోవడం తప్ప నోరు విప్పరు. దీంతో వారికి కొంత బాధా, భారం తగ్గి కొంత ఊరట చెందుతారు. అయితే కొందరు బయటపడకుండా తమలో తాము రోధిస్తుంటారు. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా సమస్య పరిష్కారానికి కనుచూపు మేరలో కన్పించని పరిస్థితి నెలకొంటే, కొందరు విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యల వైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని మాటలు చెప్పినా, మరెన్ని పథకాలు ప్రకటించినా ఈ ఆత్మహత్యలు ఆగడం లేదు. వ్యవసాయరంగం అంతకంతకు కుదేలైపోతున్నది. ప్రకృతి పెట్టే ఇక్కట్లు కొన్ని అయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇక్కట్లు ఎదుర్కోవడానికి మానవుడు కొంతమేరకు సిద్ధమవుతున్నారు, అధిగమించగలుగుతున్నారు. అందులో భాగంగానే ఈ తుఫాన్‌లు, కరవులు, అకాల వర్షాలు, వడగండ్ల వానల భారం మోయగలుగు తున్నారు. కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మనుషులు చేస్తున్న మోసాలను భరించలేకపోతున్నారు. అలా గనివారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. విత్తె దగ్గర నుంచే రైతుల కష్టాలు ఆరంభమవుతున్నాయి. నకిలీ, నాసిరకంతో మోసపోయి పెట్టిన పెట్టుబడి సర్వం కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక తమను మోసం చేసిన వారిని నిలదీస్తే దాడిచేయడానికి వచ్చారని రైతులపై కేసులు పెట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోతున్నది. యేటా వేలాది మంది అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. జాతీయ నేరాల నమోదు సంస్థ 1995 నుంచి రైతుల ఆత్మహత్యలను నమోదు చేస్తున్నది. ఇప్పటివరకు ఎన్ని లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారో పరిశీలిస్తే ఆవేదన చెందని గుండె ఉండదు. తాము చనిపోతే ప్రభుత్వం అందించే సహాయంతో తమ కుటుంబ సమస్యలు ముఖ్యంగా కుమార్తెల పెళ్లిళ్లు అవుతాయని ఏకంగా లేఖరాసి పెట్టి చనిపోయిన అన్నదాతలు ఎందరో ఉన్నారు. రోజూ పదుల సంఖ్యలో దేశవ్యాప్తంగా పిట్టల్లా రాలిపోతున్నారు. ప్రభుత్వాలు రైతు సంక్షేమంకోసం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. కొత్తకొత్త పథకాలతో కోట్లాది రూపాయలు సబ్సిడీ రూపేణ గుప్పిస్తున్నారు. మరెన్నో మాటలు చెప్తున్నారు. కానీ అవేమీ ఈ ఆత్మహత్యలను ఆపలేకపో తున్నాయి. వ్యవసాయ సంక్షోభానికి అడ్డంపడుతున్నాయి. లోపం ఎక్కడుంది? కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర వన్నీ పాలకులకు తెలియని విషయాలు కాదు. కానీ పరిష్కారం వైపు అడుగులు వేయలేకపోతున్నారు. దీనికితోడు 1991 లో ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాలు, ఆర్థిక సంస్కరణలు, సరళీకరణ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ బాధలు భరించలేక లక్షలాది మంది రైతులు వ్యవసాయాన్ని వదిలివేస్తున్నట్లు జాతీయ గ్రామీణాభివృద్ధిశాఖ నివేదికలే వెల్లడిస్తున్నాయి. ఒకనాడు వ్యవసాయం చేయడం ఎంతో గౌరవప్రదంగా భావించే రైతులు నేడు వ్యవసాయం శాపంగా పరిణమించిందని వాపోతున్నారు. వ్యవసాయం కాక మరేదైన జీవనవిధానం ఎన్నుకోగలిగితే చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా రైతులు వ్యవసాయం విడిచి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రపంచ మొత్తంలో ఎక్కడైనా ప్రజలను బతికించడానికి రైతులు పంటలు పండిస్తారు. అలాంటి అన్నదాతలే స్వయంగా ప్రాణాలు తీసుకునే పరిస్థితి దాపురించిందంటే లోపం ఎక్కడుందో కనుగొని పరిష్కరించాల్సిన తరుణం ఆసన్నమైంది.

విచారణకు భయపడిపారిపోయే వ్యక్తి తన నేరాన్ని తనకు తానుగా అంగీకరించినట్టే.



వైరన్

యేడాదికి ఒక చెడు అలవాటు మానితే, కొంతకాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.



ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### అవార్డులు ఇవ్వడంలోనూ వివక్షే

జ్ఞానపీఠ్, పద్మశ్రీ, పద్మవిభూషణ్, ద్రోణాచార్య, అర్జున, భారతరత్నవంటి అత్యున్నత అవార్డులనుగతంలో ఎంతో మంది అందుకున్నారు. అయితే వారంతాతామున్న రంగాలకు చేసిన సేవ, ప్రతిభ ఆధారంగానే ఈ అవార్డులను అందుకోగలిగారు. కానీ ఇప్పుడుకొందరు యోగ్యత, అర్హత లేకపోయినా తమ వారికి అవార్డులు ఇప్పించుకోవటం కోసంకేంద్రప్రభుత్వంలో మంత్రులుగాపనిచేస్తున్న వారిపై ఒత్తిడితెస్తున్నారు. బతిమలాడుకుంటున్నారు. నానా ప్రయత్నాలు చేస్తున్నారు. మరోపక్క కేంద్రప్రభుత్వం యోగ్యత, అర్హత ఉన్నవారికి కాకుండా తమకు ఇష్టమైన వారికి అవార్డులు ఇస్తున్నారు. రాజకీయ నాయకుల జోక్యంతో అన్ని వ్యవస్థల్లోనే అవార్డుల కమిటీ కూడా వివాదస్పదమవుతూ విమర్శలకు గురవుతోంది.

-మిథునం, హైదరాబాద్

### ఉపాధి హామీ 150 రోజులకు పెంచాలి

ఉపాధి హామీలో వంద రోజులును కనీసంగా 150 రోజులకు పెంచవలసిన అవసరం ఎంత అయిన వున్నది. ఎందుకనిఅస్తవ్యస్త వాతావరణ పరిస్థితులు అగమ్యగోచరమైన ఋతువుల నేపథ్యంలో స్థిరమైనపని పౌరుల ప్రాథమిక హక్కు. కాబట్టి ఆ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. నిజమైన ఆర్థిక ప్రజాస్వామ్యంను నెలకొల్పే ఆదేశిక సూత్రాలఅమలుకు రాజ్యం బాధ్యత వహించాలి. కాబట్టి ఆదిశగా అడుగులువేయాలి. ఇలా చేయడం ద్వారా రెండు ప్రయోజనాలున్నాయి. ఒకటి ఎక్కువ పని దినాలు కల్పించడంవల్ల కొనుగోలు శక్తిని పెంచడం తద్వారా గిరాకిని పెంచడం తద్వారా ఉత్పాదకతను పెంచుతుంది.

-భారత అవినాష్, జనగామ

### టీవీ ధారావాహికలపై సెన్సార్?

ప్రస్తుతం టీ.వీల్లో అన్నిఛానల్స్‌లో ప్రసారమయ్యే ధారావాహికలలో ఎక్కువగా ఇతరులకు హాని కలిగించడం, వివాహేతరసంబంధాలు, తనకు కావాల్సింది దక్కించుకునేందుకు ఏమైనా చేయడం లాంటివి చూపిస్తున్నారు. ఈదృశ్యాలు ఎక్కువగా నేటి యువతరంపై ప్రభావం పడవచ్చు. సినిమాలు మాదిరిగానే సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ పొందిన తర్వాతే టీ.వీల్లో ధారావాహికలు ప్రసారం అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### ఎవరున్నా జరిగేవే

ఎస్.ఎల్.బి.సిలో ఎనిమిది మంది చిక్కుకొని గల్లంతయిన సంఘటన ప్రమాదవశాత్తు జరిగినదేకాని రేవంత్‌రెడ్డో, కాంగ్రెస్ ప్రభుత్వమో కావాలని చేసిందికాదు. ప్రభుత్వంలో ఏ పార్టీవారు ఉన్నా ఇలాంటి దుర్ఘటనలు జరుగుతూనే ఉంటాయి. బి.ఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా చాలా జరిగాయి. దీనికి ఎవరూ ఏమీ చేయలేరు. ఎందుకంటే ప్రమాదాలు జరుగుతాయని ముందే ఎవరూ ఊహించలేరు కనుక. తెలంగాణలో అనే ఏముంది? దేశంలోని వివిధ రాష్ట్రాలలో కూడా ఎన్నో దుర్ఘటనలుజరుగుతున్నాయి. ఇటీవల ముగిసిన కుంభమేళాలో ఎంతో మంది మరణించారు. ఢిల్లీలో రైలు ప్రమాదం జరిగింది. ఉత్తరాఖండ్‌లో తరచు కొండచెరియలు విరిగిదారినపోతున్న జనాల మీద పడుతుంటాయి. ఇవన్నీ ఏంటి? ప్రమాదాలు కావా?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మరుగునపడుతున్న మానవ సంబంధాలు

మానవ సంబంధాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి. సంసారబంధాలు కూడా ధర్మం తప్పుతున్నాయి. భార్యా భర్తలు వివాహేతర కారణాలవల్ల ఒకరి నోకరిని అనేక పద్ధతుల ద్వారా హతమార్చడం, అలాగే ఆస్తితగాదాలతో కొడుకులు, తండ్రులు, తల్లులు కూడా హత్యలకు పాల్పడడం, వావివరుసలకు విలువ ఇవ్వకుండా మానభంగాలకు మరగడం, ఇటువంటి వార్తలు నిత్యందర్శనమిస్తున్నాయి. ప్రేమలు విఫలం కావడం, పెళ్ళికి పెద్దలు అనుమతించకపోవడం, సెల్‌ఫోను కొనలేదని, నిత్యం వాటితో కాలక్షేపం చేయవద్దని మందలించినందుకు, వారికి చావే శరణ్యమవుతోంది. ఇకపోతే ఆర్థిక సమస్యలు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇటువంటి సామాజిక సమస్యల మీద ప్రభుత్వాలు తక్షణం స్పందించి ఈ అర్ధాంతర మరణాలు, అనైతిక సంబంధాలను అరికట్టే చర్యలు తీసుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వికలాంగులకు మరుగుదొడ్ల సౌకర్యం

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ వైకల్యాలు కలిగిన వికలాంగుల సౌకర్యార్థం మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి. వారి నిత్య అవసరాల నిమిత్తం రోజువారి ప్రయాణంలో రైల్వే స్టేషన్‌లో బస్సు స్టేషన్‌లో వారికి అనుకూలమైన మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి. కొన్ని ప్రాంతాలలో ఉన్న సులబ్ కాంప్లెక్స్‌లలో వీరికి డబ్బులు తీసుకోకుండా ఉచిత సేవలు అందించాలి. ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణ మెటీరియల్ ఉచితంగా సరఫరా చేయాలి

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నదుల పరిరక్షణ అందరి బాధ్యత

**రాజకీయ నాయకుల దూరదృష్టి, అధికార యంత్రాంగం కార్యాచరణ, స్వతంత్ర న్యాయ వ్యవస్థలు స్వప్రయోజనాలకు కాకుండా ప్రజా భవిష్యత్తుకు, శ్రేయస్సుకు అంకిత భావంతో పనిచేయాలి. ముఖ్యంగా అడవులను రక్షించడానికి, క్షీణించిన భూములను తిరిగి నాటడం నీటి చక్రాన్ని పునరుద్ధరించడానికి, నీటిని స్థిరంగా నిర్వహించడానికి స్థానికంగా ఉన్నవారికి అధికారం ఇవ్వడం ప్రధానం. అడవులే నదుల మనుగడకు ప్రధానమైనవి. ప్రజలు నదులపై అవగాహన పెంచుకొని అన్ని రకాల కాలుష్యాన్ని నివారించి, రాబోయే భవిష్యత్తు తరానికి మంచి భూమిని, నదులని, పర్యావరణాన్ని అందించడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి.**

డాక్టర్ ఎ. భాగ్యరాజ్

మంచి నీరు మానవులు, వన్యప్రాణుల మనుగడకు కీలకమైనది. నదులు ప్రపంచంలోని మంచినీటిలో ఎక్కువ భాగాన్ని అందిస్తాయి. ఇది త్రాగడానికి, వంటకు, పరిశుభ్రతకు, పరిశ్రమల అవసరానికి ప్రముఖమైనది. కొన్ని వేల సంవత్సరాల క్రితం మొహంజదారో, హరప్పా, సింధూ నాగరికత పుట్టింది నదీపరివాహక ప్రాంతాలలోనే. భారత దేశంలో సుమారుగా 400కి పైగా నదులున్నాయి. మన రాష్ట్రం అనేక శతాబ్దాల నాటి సాగు నీటిపారుదల వారసత్వాన్ని కలిగి ఉంది. గతంలో పురాతన రాజులు, పాలకులు ప్రజలకు నీటిపారుదల సామర్థ్యాన్ని తాగునీటిని సృష్టించడానికి నదులపై కట్టలు ఆనకట్టలను నిర్మించడం ద్వారా కృత్రిమ సరస్సులు జలాశయాలను నిర్మించారు. రాష్ట్రంలో తూర్పున ప్రవహించే నదులలో ఎక్కువ భాగం పశ్చిమ తూర్పు కనుమల నుండి బంగాళాఖాతం వరకు నీళ్లు రావడం మన రాష్ట్రానికి ప్రకృతీ ప్రసాదం. ఆంధ్రప్రదేశ్లో 40 పెద్ద, మధ్య, చిన్నతరహా నదులున్నాయి. జనాభాలో దాదాపు 70శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. మన రాష్ట్రంలో నాగావళి, కృష్ణ, గోదావరి, వంశధార, పెన్నానదులు ప్రముఖమైనది. 19వ శతాబ్దంలో రాష్ట్రంలోని తీరప్రాంత జిల్లాల్లో లక్షలాది ఎకరాల బంజరు భూములను అన్నపూర్ణగా మార్చిన సర్ ఆర్థర్ కాటన్, సర్ చార్లెస్ అలెగ్జాండర్ ఓర్ కల్నల్ జాన్ పెన్నీ క్విక్విక్ వంటి వారు పూజ్యులు. నదుల కోసం అంతర్జాతీయ కార్యాచరణ దినోత్సవం ప్రాముఖ్యత 1997లో, ఆనకట్టల వల్ల ప్రభావితమైన ప్రజల మొదటి అంతర్జాతీయ సమావేశం బ్రెజిల్లోని కురిటిబాలో 20 దేశాల ప్రతినిధులు మార్చి 14ని ఆనకట్టలకు వ్యతిరేకంగా నదులు, నీరు జీవం కోసం అంతర్జాతీయ కార్యాచరణ దినోత్సవంగా ప్రకటించడానికి అంగీకరించారు. నదులు, ఇతర జల వనరులు పరీవాహక ప్రాంతాల క్షీణతకు వ్యతిరేకంగా కలిసి పనిచేయడానికి. ఈ రోజును నేడు అంతర్జాతీయ నదుల కోసం కార్యాచరణ దినోత్సవంగా పిలుస్తారు. ఈ రోజుని మానవుల జీవితాల్లో నదుల ప్రాముఖ్యతను, పరిశుభ్రమైన ప్రవహించే నీటిని సమానంగా పొందేలా ప్రోత్సహించడానికి, రక్షించడానికి, మానవ కార్యకలాపాల కారణంగా నదుల వంటి మంచినీటి పర్యావరణ వ్యవస్థలు ఎలా కలుషితమవుతున్నాయో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. నదులు నీటిపారుదల నీటికిప్రాథమిక వనరు, పెద్దఎత్తున వ్యవసాయాన్ని, ఆహారఉత్పత్తిని కొనసాగించడానికి నదీ ఆధారిత నీటిపారుదలపై ఎక్కువగా ఆధారపడతాయి. నదులు జంతువులు, చేపలు, ఉభయచరాలు, పక్షులు జలమొక్కలతో సహా విస్తృత శ్రేణి వృక్ష జంతు జాతులకు ఆవాసాలను అందిస్తాయి. ఆరోగ్యకరమైన నదీ వ్యవస్థలు జీవవైవిధ్యం పర్యావరణ స్థిరత్వానికి దోహదం చేస్తాయి. నదులు ఎత్తైన ప్రాంతాల నుండి వరద మైదానాలు, డెల్టాలకు అవక్షేపాలు పోషకాలను తీసుకువెళతాయి. ఈ ప్రక్రియ నేలను సుసంపన్నం చేస్తుంది. దానిని సారవంతమైనదిగా వ్యవసాయానికి అనుకూలంగా చేస్తుంది. ఉదాహరణకు, గోదావరి కృష్ణ. నదుల వార్షిక వరదలు పరీవాహక (డెల్టా) ప్రాంతంలో భూమిని సారవంతంగా చేస్తాయి. నదులు ఉష్ణోగ్రత, తేమను ప్రభావితం చేయడం ద్వారా ప్రాంతీయ వాతావరణాలను నియంత్రించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి, సహజ శీతలీకరణ వ్యవస్థలుగా పనిచేస్తాయి. భూగర్భ జలాలను పెంచడం జలాశయాలను తిరిగి నింపడంద్వారా నీటి చక్రాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. వరదల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. చుట్టూవున్న ప్రాంతాలకు కరువు పరిస్థితులను నివారిస్తాయి. ప్రధాన నదులు జల విద్యుత్తును, అదే సమయంలో శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తాయి. నదులు చారిత్రాత్మకంగా వస్తువులు ప్రజలను రవాణా చేయడానికి సహజ రహదారులుగా పనిచేస్తున్నాయి. భారీ వస్తువుల తరలింపును సులభతరం చేస్తాయి. రవాణా ఖర్చులను తగ్గిస్తాయి. పడవ ప్రయాణం వన్యప్రాణుల పరిశీలన వంటి కార్యకలాపాల కోసం పర్యాటకులను ఆకర్షిస్తాయి. నదుల వెంబడి పర్యాటకం స్థానిక ఆర్థికవ్యవస్థలకు దోహదం చేస్తుంది. చిన్న వ్యాపారాలకు అవకాశం ఇస్తుంది. స్థానికంగా వాణిజ్య మత్స్య సంపద ద్వారా లక్షలాది మందికి ఆహారం ఆదాయాన్ని అందిస్తాయి. అనేక పరిశ్రమలకు శీతలీకరణ, ప్రాసెసింగ్ వ్యర్థాల తొలగింపు కోసం నది నీటిపై ఆధారపడతాయి. ప్రపంచవ్యాప్తంగా నదులు ప్రమాదంలో ఉన్నాయి. వాతావరణ మార్పు, బాధ్యతారహిత అభివృద్ధి ప్రాజెక్టుల వల్ల క్రమంగా విచ్ఛిన్నమవుతున్నాయి. కలుషితమవుతున్నాయి, బలహీనపడుతున్నాయి. నదులు ప్రమాదంలో ఉన్నప్పుడు, మన సమీపభవిష్యత్తు కూడా ప్రమాదంలో ఉంటుంది. ఆరోగ్యకరమైన నదులు పరిశుభ్రమైన నీటిని పొందే అవకాశం మనందరినీ కలిపేది ప్రాథమిక మానవ హక్కులు. నదుల తరపున చర్య తీసుకోవడం ద్వారా, నదులను రక్షించే శక్తి మనకు ఉందని సమాజాలకు స్వచ్ఛమైన, స్వేచ్ఛగా ప్రవహించే నీటిని పొందే అవకాశం ఉండని, నదులను చివరికి వాటి జీవితాలను ప్రత్యక్షంగా ప్రభావితం చేసే నిర్ణయాలలో పాల్గొనే హక్కు, బాధ్యత అందరిపైనా ఉంది. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఆనకట్టలను తొలగించడానికి పనిచేస్తున్నా, నీటి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నా, లేదా నదీ అభివృద్ధిలో తమ అభిప్రాయాన్ని కలిగి ఉన్నా, మనం కలిసిపనిచేయాలి. ఎందుకంటే ప్రతి నది భవిష్యత్తు మన భూమి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. మంచినీటి వనరులు 1970 నుండి 83శాతం క్షీణతను చవిచూశాయి. ఇది భూసంబంధమైన లేదా సముద్ర వాతావరణాలలోఅనుభవించిన రేటు కంటే రెండింతలు. వాటికి మన సహాయం అవసరం. ప్రస్తుత ఆధునిక రోజుల్లో అధిక నిర్మాణాలు, ఆక్రమణ కార్యకలాపాలు పారిశ్రామిక మురుగునీటిని నదులలోకి వదలడం వల్ల మంచినీటి పర్యావరణ వ్యవస్థలుభూమి ఉపరితలంపై అత్యంత దారుణంగా క్షీణించాయి. ప్రపంచ వ్యాప్తంగా, ప్రతిరోజూ రెండు మిలియన్ (20లక్షల) టన్నులకు పైగా మురుగునీరు పారిశ్రామిక, వ్యవసాయ వ్యర్థాలు నీటిలోకి విడుదలవుతున్నాయి. ముఖ్యంగా మన దేశంలో, యమునా నది అత్యంత కలుషితమైన వాటిలో ఒకటిగా విస్తృతంగా గుర్తించబడింది. ముఖ్యంగా న్యూఢిల్లీ దిగువన, ఇక్కడ గణనీయమైన పారిశ్రామిక గృహ వ్యర్థాలు విడుదల వుతాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా నదులు కొంత మంది మానవుల దురాశ కారణంగా ప్రతి రోజూ కలుషితమవుతున్నాయి. ఇది మనుగడ కోసం నదులపై ఆధారపడిన సమాజాలను ప్రభావితం చేస్తుంది. భూమి స్థిరమైన అభివృద్ధి కోసం నదీ వనరులను అటువంటి కలుషితాల నుండి రక్షించాలి. ప్రస్తుతం నెదర్లాండ్స్ ప్రపంచంలోనే అత్యుత్తమ నదీనిర్వహణ వ్యవస్థను కలిగి ఉంది. సరస్సు, నది లేదా సముద్రం వంటి నీటి వనరుల దగ్గర చెత్త వేయకూడదు. నదీ పరీవాహక ప్రాంతాలలో ఒడ్డున కూడా చెట్లు నాటాలి. చెట్లు నేల కోతను అరికట్టడమే కాకుండా నేల తేమను నిలుపుకుంటాయి. నదీ కాలువలపై నిర్మాణాల ద్వారా లేదా వ్యర్థాలను పారవేయడం ద్వారా సహజ నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నారు. రాజకీయనాయకుల దూరదృష్టి, అధికార యంత్రాంగం కార్యాచరణ, స్వతంత్ర న్యాయ వ్యవస్థలు స్వప్రయోజనాలకు కాకుండా ప్రజా భవిష్యత్తుకు, శ్రేయస్సుకు అంకిత భావంతో పనిచేయాలి. ముఖ్యంగా అడవులను రక్షించడానికి, క్షీణించిన భూములను తిరిగి నాటడం నీటిచక్రాన్ని పునరుద్ధరించడానికి, నీటిని స్థిరంగా నిర్వహించడానికి స్థానికంగా ఉన్నవారికి అధికారం ఇవ్వడం ప్రధానం. అడవులే నదుల మనుగడకు ప్రధానమైనవి. ప్రజలు నదులపై అవగాహన పెంచుకొని అన్ని రకాల కాలుష్యాన్ని నివారించి, రాబోయే భవిష్యత్తు తరానికి మంచి భూమిని, నదులని, పర్యావరణాన్ని అందించడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి.



# ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లేదా?

మేకిరి దామోదర్

ప్రభుత్వాలకు, ప్రజలకు అనుసంధానకర్తలుగా ఉద్యోగులు వారి విధులను నిర్వహిస్తూ ఉంటారు. ప్రభుత్వాలు మారినా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన వివిధ రకాల బిల్లులు ఈ కుబేరులో పెండింగ్లో ఉండడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీంతో వారి బాధ వర్ణనాతీతం. గత మూడేళ్ల నుంచి వివిధ రకాల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న వారి బిల్లులను చెల్లించడంలేదు. ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు ఇతర బిల్లులను చెల్లించడం లేదు. చివరకు చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన బిల్లులను చెల్లించడంలో కూడా ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నది. గత పాలకుల హయాంలో నుంచి ఉద్యోగుల ఏ ఒక్క సమస్యను పరిష్కరించకపోగా వాటిఊసే ఎత్తకుండా ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటూ కాలాన్ని వెల్లదీసినా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు భరించారు. పాలకులు మారితే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్యోగులంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రెండో పీఆర్సీ కమిటీ ఏర్పడింది. 2023జూలై ఒకటో తేదీ నుంచి కొత్త పిఆర్సీ అమలు కావలసి ఉన్నది. 19నెలలు గడిచిపోయినా పిఆర్సీ నివేదికను ఇప్పటివరకు ప్రభుత్వానికి సమర్పించలేదు. 2025-26 బడ్జెట్లో డిఏలు, పీఆర్సీ అమలు గురించి ఏమైనా ప్రస్తావనో, బడ్జెట్ కేటాయింపులో ఉంటాయేమో అని ఉద్యోగులు 'చకోర పక్షుల్లా' ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 3.69 లక్షల మంది ఉద్యోగులు, 2.87 లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన మాత్రం ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్ చెల్లిస్తుంది. ఇదే ఉద్యోగులకు ఇచ్చే అతి పెద్ద ప్రయోజనంగా చెప్పుకుంటున్నారు. పస్తులుండి ఉద్యోగులు విధులు నిర్వహించాలా!. మాకు కుటుంబం, సమస్యలు, అనారోగ్యం ఇవేవీ ఉండవా? వీటిని పరిష్కరించరా? ఒక్కసారి మానవీయ కోణంలో ఆలోచించండి. గత మూడేళ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఏ ఒక్క సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. ఇది వాస్తవం కాదా!. ధర్నాలు చేస్తే కేసులు పెడుతున్నారు. సమస్యలు పరిష్కరించకపోతిరి, పట్టించుకోండని వినతి పత్రాలు ఇస్తే పట్టించుకోకపోతిరి. మా సమస్యలు గత, ప్రస్తుత ప్రభుత్వాల కాలయాపనలతో గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ఉద్యోగులకు నాలుగుడిఏలు పెండింగ్లో ఉన్నాయి. ఈ ఏడాది జనవరితో కలిపితే ఐదు డిఏలు అవుతాయి. డిఏల మంజూరీలో కూడా తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో పిఆర్సీ ప్రకటిస్తామని, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డు సమస్యలు లాంటి హామీలను అధికారం చేపట్టగానే పరిష్కరిస్తామని చెప్పింది. దానిపై ఇప్పటివరకు అంటే? అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. సమస్యలన్నీ పెండింగ్లో ఉన్నాయి. ఇలా గత, ప్రస్తుత ప్రభుత్వాలకు ఉద్యోగులు తమ సేవలతో పేరు ప్రతిష్టలు తెప్పిస్తున్నప్పటికీ, సమస్యలను మాత్రం పెడచెవిన పెడుతున్నారనే ఆవేదనలో ఉన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఇంకెప్పుడు చేస్తారు? ఇంకెన్నేళ్లు ఓపిక పట్టాలి. 2025-26 రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ రాబోతుంది. దీంట్లోనైనా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారి మనోవేదనను తీర్చాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందనేది విస్మరించరాదు. ఫ్రెండ్లీ గవర్నమెంట్ అనే మాటలు సమస్యలను పరిష్కరించలేవు కదా!. అనేక సమస్యలతో సతమతమవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. గతం నుండి సమస్యల పరిష్కారం కోసం ఆర్థికశాఖ అధికారులను కలిస్తే ప్రభుత్వాన్ని కలవమంటారు. ప్రభుత్వమంటే ఎవరు? అధి కారులు ప్రభుత్వంలో భాగం కాదా!. మా సమస్యలు పరి ష్కారం కాకపోతే ఏం చేయాలి? ఎవరిని అడగాలి. చావే దిక్కా అంటూ సగటు ఉద్యోగి తన ఆవేదనను వెళ్లబోసు కుంటున్నాడు. ఈ కుబేర్లో రూ.10వేల కోట్ల వరకు బిల్లులు పెండింగ్. 19 నెలలు గడిచినా పిఆర్సీ నివేదిక జాడే లేదు. జనవరితో కలిపితే 5డీఏలు కూడా పెండింగ్‌లోనే ఉన్నా యి. సీపీఎస్ రద్దుపై స్పష్టత లేదు. స్థానికత కోల్పోయిన 317 జీవో బాధితులకు న్యాయం జరిగనేలేదు. ఆర్థిక, ఆర్థి కేతర అంశాలపై దృష్టిసారించాలి. ఇన్ని సమస్యల పరిష్కా రానికి, ఇంకెన్నాళ్లనే ఆవేదన అయినా ఇంకా అమానవీ యంగా పరిష్కారంపై దృష్టి సారించని ప్రభుత్వ ఉదాసీ నతపై ఆవేదనతో కూడిన ఆగ్రహానికి లోనవుతున్నారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ఏ ఒక్కటి కూడా పట్టిం చుకోని, పరిష్కరించని ప్రభుత్వాల విధానాలను నిలదీయని తీరుతో ఉద్యోగ సంఘాల నాయకత్వాలపై గుర్రుతో ఉన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో దాటవేసే ధోరణిని ఎండగడుతూ ఉద్యోగుల పక్షాననిలబడి ఉద్యమాన్ని చేస్తారా! న్యాయమైన సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాలకు వంత పాడుతారా ఒక్కసారి ఆలోచించుకోండి. ఈ బడ్జెట్లో ఈ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యోగుల ఆగ్రహానికి మొదటగా బలి కావాల్సింది ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకత్వాలే సూమా!. మీ పదవుల కోసమో ప్రభావం కోసమో సగటు ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకండి. పరిష్కారానికి వెంటనే దారులువెతకండి. ఈ బడ్జెట్లో పరిష్కారాన్ని ప్రభుత్వం చేపట్టేలా ఒత్తిడి తీసుకురండి.

# కుటుంబాలను కబళిస్తున్న బెట్టింగ్ భూతం

జి. అజయ్ కుమార్

బెట్టింగ్ అనేది ఆన్‌లైన్ అయినా, ఆఫ్‌లైన్ అయినా జీవితాలు ఆగం కావడం కాయం. ఒక ఆటపై, పరిస్థితిపై డబ్బుని పెట్టి ఎక్కువ డబ్బురావాలని ఆశించడం, అది క్రికెట్, ఫుట్బాల్, క్యాసినో, ఆన్‌లైన్ రమ్మీ, ఆన్‌లైన్ గేమింగ్, ఎన్నికలు, కోడిపందాలు అని చాలా రకాలకు విస్తరించి వుంది. బెట్టింగ్ ఊబిలో ఎక్కువగా మధ్య తరగతి ప్రజలు, యువకులు చిక్కుకుంటున్నారు. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశ, కుటుంబ ఆర్థిక పరిస్థితులు వీరిని బెట్టింగ్‌కు బానిసలుగా మారుస్తున్నాయి. వీరితోపాటు బాగా చదువుకున్న వారు సమాజంలో ఉన్నత స్థితిలో వున్నవారు కూడా ఈ బెట్టింగ్‌కు బలియైన వారి జాబితాలో వున్నారు. ప్రతీ రోజు ఎక్కడో ఒక దగ్గర ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవడం వింటూనే వున్నా, బెట్టింగు వ్యసనం వల్ల డబ్బుల కోసం లోన్ యాప్స్‌లో అప్పులు అధిక వడ్డీలకు తీసుకొని అవి చెల్లించలేక మానసిక ఒత్తిడికిలోనై చాలా మంది యువత విపరీత నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇది సమాజానికి ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ వినియోగదారులను ఆకర్షించేందుకు తక్కువ పెట్టుబడి పెట్టుకునే అవకాశం కల్పిస్తాయి. మొదట కొంత డబ్బు గెలిచిన తరువాత మరింత పెట్టుబడి పెట్టేందుకు ప్రేరేపిస్తాయి. చివరికి మొత్తం డబ్బుకోల్పోయే స్థితికి తీసుకువస్తాయి. ఇది బెట్టింగ్ మాఫీయాలకి వెన్నతో పెట్టిన విద్య. మొదట ఆశచూపి చివరికి ఆగం చేస్తాయి. క్షణిక ఆనందాన్ని ఇచ్చి దీర్ఘకాల నష్టాలను మిగిలిస్తాయి. మధ్య తరగతి ప్రజలు డబ్బుకోసం ప్రతిరోజు చాలా పోరాడాల్సి వస్తుంది. వారి జీవితాల్లో డబ్బే అన్నిటినీ నిర్ణయించే వస్తువు. ఇదే బెట్టింగ్‌కు బానిసలుగా చాలామందిని మారుస్తుంది. తక్కువ కాలంలో, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయనే అత్యాశ, అలాగే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందే ఆశ చాలా మందిని బెట్టింగ్ వైపు మళ్లేలా చేస్తోంది. సాంకేతికత పెరిగే కొద్దీ అందరికి ఇంటర్ నెట్ అందుబాటులోకి వచ్చింది. పూట గడవని ఇళ్లు వుంటాయేమో గానీ ప్రస్తుతం సెల్‌ఫోన్, ఇంటర్ నెట్ లేని ఇల్లులు మాత్రం లేవు అనేలా వుంది ప్రస్తుతం సమాజంలో. అది మంచికి వాడితే పర్లేదు కానీ చెడుకు వాడితేనే ఇబ్బంది. వివిధ సోషల్ మీడియా



వేదికల ద్వారా (ఇనాగ్రామ్, ఫేస్‌బుక్స్, ట్విట్టర్ వంటి మరెన్నో) చాలా మంది బాధ్యత లేని ఇన్ఫ్లుఎన్సర్స్ , సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేయడం, వారిని గుడ్డిగా ఆరాధించే, అనుసరించే సామాన్య జనం వాటికి బానిసలుగా మారడం ప్రస్తుతం సమాజంలో ఒక పరిపాటిగా మారింది. నేను బెట్టింగ్ ఆడి ఇంత గెలిచాను అంత గెలిచాను అని ఫేక్ వీడియోల ద్వారా పబ్లిసిటీ చేసుకోవడం, తెలిసిన స్నేహితులు కుడా నమ్మి ఒత్తిడి తేవడం వంటివి బెట్టింగ్‌ను చాలా మందికి వ్యసనంలా మారేలా చేస్తున్నాయి. భారత దేశంలో బెట్టింగ్ యాప్స్‌కి పర్మిషన్స్ లేకున్నా ఇల్లిగల్ అని తెలిసినా కూడా వ్యవస్థలో వున్న లోపాలు, మానిటరింగ్ సరిగా లేకపోవడంవల్ల వివిధ మార్గాల ద్వారా బెట్టింగ్ మాఫియా వాటినీ జనాలకు చేరువచేస్తోంది, అలాగే త్వరతగతిన డబ్బు సంపాదించాలనే ఆశ కూడా బెట్టింగ్‌కు బానిసగా మారుస్తుంది. వ్యక్తిగత జీవితాలు నష్టపోవడం, ఆర్థిక సంక్షోభం, అప్పుల పాలు అవ్వడం, కుటుంబ కలహాలు రావడం, కుటుంబాలు ఛిద్రం కావడం, ఆత్మహత్యలకు పాల్పడడం, నేర ప్రవృత్తి పెరగడం, శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు రావడం, ఇలా వ్యక్తిగత జీవితాలను, కుటుంబాలను సర్వనాశనం చేసి సమాజంపై చెడు ప్రభావాన్ని చూపిస్తుంది. ఆన్లైన్ బెట్టింగ్‌యాప్స్‌పై ప్రభుత్వాలు శాశ్వత నిషేధం విధించాలి. బెట్టింగ్ మాఫియాపై, వాటిని ప్రమోట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. యువతలో, ప్రజలలో బెట్టింగ్‌ల వల్లకలిగే నష్టాల గురించి అవగాహన కల్పించడం, నష్టపోయిన వారి జీవితాలను ఉదహరించడం వంటివి చేయాలి. కుటుంబ సభ్యులు తమపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అదేపనిగా మొబైల్ వాడడం, సోషల్ మీడియాలో గంటల తరబడి ఉండడం వంటివి గమనించగానే వారిని హెచ్చరించడం, మానసిక ఆరోగ్యంపై అవగహన కల్పించడం వంటివిచేయాలి. ఎవరైనా బెట్టింగ్‌లో నష్టపోయిన వారు వున్నా వారికి మద్దతుగా నిలిచి వారిని దాని నుండి బయట పడేలా కౌన్సిలింగ్ లాంటివి ఇప్పించాలి. అలా చేస్తేవారిలో ఆత్మహత్యా ఆలోచనలు తగ్గుతాయి. బెట్టింగ్ అనేది ఒకసారి మొదలైతే అది జీవితాలను చిదిమేసే దాకా వదలదు. అది వ్యసనంగా మారకముందే గుర్తించి నిరోధించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఇందులో ప్రభుత్వాలు, కుటుంబాల పాత్ర ఎంతో ముఖ్యం. బెట్టింగ్ మిగిల్చే నష్టం తరతరాలను చిదిమేస్తుంది. చైతన్యంతో ప్రయత్నించకపోతే సమాజం అనేక విధాలుగా నష్టపోతుంది. కష్టపడకుండా వచ్చేది ఏది కష్టపెట్టకుండా మాత్రం పోదు అనే వాస్తవాన్ని విస్మరించరాదు.

# బడ్జెట్‌పత్రాలపై 'రూపాయి' గుర్తు మార్పు




## తమిళంలో 'రూ' గుర్తు వేసిన స్టాలిన్ సర్కార్

**చెన్నై,మార్చి 13:** తమిళనాడు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కేంద్రంలో ఇప్పటికే జాతీయ విద్యావిధానంపై కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో తమిళనాడు బడ్జెట్‌పత్రాలపై రూపాయి గుర్తును తొలగించింది. అదే స్థానంలో తమిళ భాషలో రూపాయి అక్షరాన్ని పొందుపరిచింది. బడ్జెట్ పత్రాల్లోకూడా గత ఏడాది బడ్జెట్‌కు సంబంధించి ఆర్ఇ గుర్తును సూచించాయి. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్వయంగా ఈ కొత్తలోగోను తన సోషల్‌మీడియా ఎక్స్‌లో విడుదలచేసారు. కరెన్సీ గుర్తును మార్చడం ద్వారా కేంద్రం అనుసరిస్తున్న ఏకపక్ష పోకడలను ఎంతమాత్రం అనుసరించేదిలేదన్న సంకేతాలను ఇచ్చినట్లయింది. రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దడాన్ని ఎప్పటినుంచో తమిళనాడు వ్యతిరేకిస్తోంది. అలాగే కొత్త జాతీయ విద్యావిధానంలో త్రిభాషా సూత్రం పేరిట హిందీని నేర్చుకోవాలని బలవంతం చేయడాన్ని స్టాలిన్‌సర్కారు తొలినుంచీ వ్యతిరేకిస్తోంది. అయితే ఇందుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వంనుంచి ఎలాంటి ముందస్తు నోటీసు లేదని కూడా తెలుస్తోంది. డిఎంకె నాయకుడు శరవణన్ అన్నాదురై మాట్లాడుతూ ఇదేమీ చట్టవిరుద్ధం కాదని, అక్రమం అంతకంటే కాదని ఇదేమీ మా షోడౌన్ అంతకంటే కాదని, తమిళభాషకు ప్రాధాన్యం కల్పించే లక్ష్యంతోనే ఇదంతా చేసినట్లు చెప్పారు.

ఈ మార్పుపై బిజెపి రాష్ట్రప్రతినిధి నారాయణన్ తిరుపతి మాట్లాడుతూ ఈ చర్యలు డిఎంకె భారత్‌లో అన్నింటికంటే ప్రత్యేకం అని భారత్‌నుంచి వేరుచేసినట్లుగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో తప్పుదారి పట్టించేందుకే ఇలాచేస్తోందని విమర్శించారు. బిజెపి రాష్ట్ర చీఫ్ అన్నామలై మాట్లాడుతూ త్రిభాషా సూత్రాన్ని తమ పార్టీ అమలుచేస్తుందని, ముఖ్యమంత్రి చర్యలు అనాలోచితంగా ఉన్నాయని ఆరోపించారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి 'స్టుపిడ్' అని సంభోదించడంతో ఈ వ్యాఖ్యలు మళ్లీ దుమారంరేపాయి. ఆర్ఇ గుర్తును 2010 జులైలో ఒక డిఎంకె ఎమ్మెల్యే కుమారుడే రూపొందించాడని ఇపుడు ఇలాంటి చర్యలు ఎలా తీసుకుంటారని అన్నారు. మరో తమిళ బిజెపి సీనియర్ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేకంగా డిఎంకె వ్యవహరిస్తోందన్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అధికారంలోని డిఎంకె, బిజెపిలమధ్య ఇప్పటినుంచే విమర్శల జడివాన కురుస్తోంది. ఎన్నికల వార్ అప్పుడే ప్రారంభించినట్లుగా కనిపిస్తోంది. డిఎంకె ఎఐఎడిఎంకె, బిజెపిలమధ్యనే ఈ పోటీ గట్టిగా నడుస్తుందన్నది తెలిసిందే. తమిళనాడులో ఇప్పటివరకూ అసలు కాలుపెట్టలేని బిజెపి ఈసారి ఎలాగైనా ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంతో ముందుకుపోతోంది. తమిళ భాషను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు బిజెపియే చేసిందని, డిఎంకె ఏమీ చేయలేదని ఆరోపించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ ద్రవిడియన్ ఐకాన్ ఇవి పెరియార్‌చేసిన వ్యాఖ్యలను గుర్తుచేసారు.

తమిళభాషను అనాగరిక భాష అని చేసిన వ్యాఖ్యలు గురునతచేస్తూ డిఎంకె ఇప్పటికీ ఆ నాయకుడి సిద్ధాంతాల్లోనే వెళుతోందని తమిళ భాష ఒక ఛాంపియన్ భాషగా తీసుకెళ్లాలని చూస్తోందని అన్నారు.



# ట్రంప్ ఎవరినీ వదలరు!

## జి-7 దేశాలకు కెనడా హెచ్చరిక

**ఒట్టావా, మార్చి 13:** వాణిజ్య యుద్ధభయాలు జి-7 దేశాలను వెంటాతున్నాయి. తాజాగా ఆ గ్రూప్ విదేశాంగ మంత్రుల సమావేశంలో కూడా ఈ అంశం చర్చకు వచ్చింది. కెనడా మంత్రి మెలానియో జోలీ మాట్లాడుతూ అమెరికాతో ముదురుతున్న ట్రేడ్‌వార్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రరాజ్య చర్యలతో ఎదురయ్యే పరిణామాలపై మిగిలిన దేశాలను హెచ్చరించారు. 'అత్యంత సన్నిహిత మిత్రదేశమైన మాతో అమెరికా ఇలా చేయగలిగితే.. ఇక ఎవరూ సురక్షితం కాదు' అని ఆమె వ్యాఖ్యానించారు. కెనడా రాబోయే విపత్తును ముందుగానే హెచ్చరిస్తోందన్నారు. అమెరికా చర్యలకు వ్యతిరేకంగా మిగిలిన మిత్రదేశాల మద్దతును కూడగట్టి ఎదుర్కొనేందుకు వీలుగా జోలీ ఈ చర్యలు చేపట్టినట్లు భావిస్తున్నారు.

మరోవైపు కెనడా సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తూ ట్రంప్ తరచూ చేస్తున్న వ్యాఖ్యలను కూడా జోలీ ఈ సమావేశంలో ప్రస్తావించారు. కెనడా అలాంటి బెదరింపులకు ఏమాత్రం వెనక్కి తగ్గదని ఆమె పేర్కొన్నారు. ఐరోపా సమాఖ్యతో కలిసి యుద్ధ విన్యాసాలు చేయడం, ఆయుధ తయారీ వంటివి తమ సార్వభౌమత్వ రక్షణకు అవసరమని వ్యాఖ్యానించారు.

మరోవైపు అమెరిక మంత్రి మార్కో రూబియో మాత్రం కెనడా స్వాధీనంపై ట్రంప్ వ్యాఖ్యలను కొంచెం తేలిగ్గా చూపించే ప్రయత్నం చేశారు. ఆర్థిక కోణంలో మాత్రమే తమ అధ్యక్షుడు కెనడాను 51వ రాష్ట్రం కావాలని ఆకాంక్షించారని వివరణ ఇచ్చారు.

'ఒకవేళ కెనడా 51 రాష్ట్రం అయితే అప్పుడు సరిహద్దుల గురించి, ఫెంటెనిల్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నది ట్రంప్ భావన' అని రూబియో సర్దిచెప్పారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 'జి-7 సమావేశానికి ఉద్దేశించిన అంశాలపై దృష్టి పెట్టాలని.. అంతే కానీ.. ఇది మేము కెనడా ఆక్రమిస్తాం అన్నందుకు ఏర్పాటు చేసిన సమావేశం కాదు' అని వ్యాఖ్యానించారు.

అమెరికా-కెనడా సంబంధాలుచరిత్రలో ఎన్నడూ లేని స్థాయిలో పతనంఅయ్యాయి. కెనడా ఉక్కు, అల్యూమినియంపై సుంకాలను 50 శాతానికి పెంచుతామని తొలుత ప్రకటించిన ట్రంప్.. ఆ తర్వాత వెనక్కి తగ్గారు. 25 శాతమే అమలు చేస్తామని ప్రకటించారు. దీనికి కెనడా కూడా తీవ్రంగా స్పందించింది. వాషింగ్టన్ నుంచి దిగుమతి అయ్యే 20 బిలియన్ డాలర్ల వస్తువులపై ప్రతీకారసుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది.



నిసార్ ఉపగ్రహాన్ని మోసుకెళ్లనున్న జిఎస్ఎల్‌వి రాకెట్

## మే 20న నిసార్ ఉపగ్రహ ప్రయోగం

### వేదిక శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం

### ఇస్రో, నాసా కలయికతో ఈ సంయుక్త ఉపగ్రహ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మార్చి 13 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అగ్రగాములుగా ఉన్న రెండు సంస్థలు ఏకమయ్యాయి. యుఎస్‌కు చెందిన నాసా, భారత్‌కు చెందిన ఇస్రోలు సంయుక్తంగా నిసార్ అనే ఒక ఉపగ్రహాన్ని రూపొందించాయి. ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపరచడం మాత్రమే కాకుండా అత్యంత ఆధునిక సామర్థ్యంతో ఉపగ్రహ సేవలు అందుబాటులోకి వస్తాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. గురువారం నిసార్ ఉపగ్రహ ప్రయోగ తేదీని ఇస్రో ప్రకటించింది. ఈఏడాది మే 20న ఉదయం 6 గంటలకు జిఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా మన శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి దీన్ని ప్రయోగిస్తున్నారు. సాధారణంగా దీన్ని శాటిలైట్‌గా కూడా పేర్కొంటున్నారు. ఉపగ్రహం అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశించి అవసరమైన సేవలు అందించేలాగా తయారు చేశారు. ఇందులో ఎల్ బ్యాండ్, ఎస్ బ్యాండ్‌లు అమర్చారు. ఎల్ బ్యాండ్‌లను నాసా రూపొందించింది. ముఖ్యంగా జిపిఎస్ సేవలు, హై కెపాసిటీతో భూమి చిత్రాలు తీసిపంపించే సామర్థ్యంగల పరికరాలు నాసా రూపొందించింది. ఇస్రో ఎస్ బ్యాండ్లను తయారు చేయడం కాకుండా మన రాకెట్ ప్రయోగ కేంద్రంనుంచి ఈకీలకఘట్టం నిర్వహించనుంది. 2,800 కిలోల బరువు ఉన్న నిసార్ ఉపగ్రహం డ్యూయల్ ఫ్రీక్వెన్సీ ఇమేజింగ్ రాడార్ శాటిలైట్‌గా ఉంటుంది. 39 అడుగుల పొడవున్న స్టేషనరీ రాడార్ వ్యవస్థకలిగిన ఇది మొత్తం బంగారు పూతతో కప్పివేయబడుతుంది. భూమి, సముద్రంలో మార్పులు ఎప్పటికప్పుడు కనుక్కోవడం, వాతావరణ మార్పులు స్పష్టంగా తెలుసుకొని విపత్తులు నివారించడం దీని లక్ష్యంగా చెప్తున్నారు. ఇటువంటి బహుళ ప్రయోజనకారి అయిన ఉపగ్రహాన్ని ఇస్రో, నాసాలు ప్రయోగిస్తుండటంతో భవిష్యత్‌లో ఎంతో ఉపయోగం ఉంటుందని, రెండు అతి పెద్ద సంస్థల కలయికతో మరిన్ని సంచలనాలు సృష్టించవచ్చని నమ్ముతున్నారు.

# సునీత రాక మళ్లీ వాయిదా!



**వాషింగ్టన్, మార్చి 13:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో చిక్కుకుపోయిన భారత అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు మరోసారి నిరాశఎదురయింది. తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లో ఉంటున్న ఆమె భూమిమీదికి రావడం మరింత ఆలస్యం అయ్యేలా ఉంది. ఐఎస్ఎస్‌నుంచి సునీతతోపాటు బచ్ విల్మోర్‌ను భూమిపైకి తెచ్చేందుకు నాసా స్పేస్ ఎక్స్ సంయుక్త కార్యాచరణ క్రూ10 మిషన్‌లోభాగంగా గురువారం జరగాల్సిన ప్రయోగం వాయిదా పడింది. అమెరికాలోని ఫ్లోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్9 రాకెట్ బయలుదేరేందుకు క్రూ 10మిషన్ సిద్ధంఅయింది. చివరి నిమిషంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం నిలిచిపోయింది హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య రావడంతో ఆపేసినట్లు నాసా ప్రకటించింది. శుక్ర, శనివారాల్లో ఈప్రయోగం తిరిగి నిర్వహిస్తామని వెల్లడించింది. షెడ్యూలుప్రకారం ఈ ప్రయోగం ఈనెల 25న జరగాలి. అయితే నాసా ముందుకు జరిపినా వాయిదా తప్పలేదు. క్రూ10 ద్వారా కొత్తబృందం ఐఎస్ఎస్‌కు చేరుకోగానే స్పేస్ ఎక్స్‌కుచెందిన డ్రాగన్ కానయప్సూల్ ఎండీవర్‌ద్వారా సునీ, విల్మోర్‌లు భూమిమీదకు తిరిగి వస్తారు. టెస్ట్‌మిషన్‌కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024 జూన్5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిదిరోజులకే వారు భూమి మీదకు రావాల్సి ఉంటే స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్ ఐఎస్ఎస్‌కు చేరుకోగానే సమస్యలు రావడంతో వాయిదాపడుతూ వచ్చింది. అందులోని ప్రొపల్సన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడి థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియంకూడా అయిపోయింది. ఈక్రమంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరుకు నాసా ఒక నిర్ణయానికివచ్చింది. దీనితో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్‌లైనర్ 2024 సెప్టెంబరు 7నక్షేమంగా భూమికి తిరిగివచ్చింది. అప్పటినుంచి సునీత, విల్‌మోర్‌అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఇపుడు కూడా సాంకేతిక సమస్యలు రావడంతో మళ్లీ వారిని తీసుకురావడం అనేది వాయిదాపడింది.

### ప్రశ్నపత్రాల లీకేజీల వల్ల ప్రమాదంలో

# 85 లక్షల మంది పిల్లల భవిష్యత్తు: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి 13:** ప్రశ్నాపత్రాల లీక్‌లపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మరోసారి స్పందించారు. ఈ లీక్‌లకారణంగా కష్టపడిచదివే విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. దీనిపై పోరాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. ప్రశ్నాపత్రాల లీకులతో 6 రాష్ట్రాల్లోని 85 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. వీటి కారణంగా కష్టపడి చదివే పిల్లలతో పాటు వారికుటుంబాలు ఒత్తిడికి గురవుతున్నాయి. వారి కష్టానికి తగిన ఫలితం అందడం లేదు. దీని వల్ల కష్టపడి పనిచేయడం కంటే నిజాయతీగా లేకపోవడమే మంచిదనే తప్పుడు సందేశం భవిష్యత్తు తరాలకు వెళుతుంది. అది ఆమోదయోగ్యం కాదు. నీట్ పేపర్ లీక్ దేశాన్ని కుదిపేసి ఏడాది కూడా కాలేదు. దీనిపై మేము పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశాం. ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం లీకులను అడ్డుకోలేకపోయింది. ఇది వారి వైఫల్యానికి నిదర్శనం. అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు విభేదాలు పక్కనపెట్టి దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే వీటిని అరికట్టగలం. ఈ పరీక్షలు మన పిల్లల హక్కు. దాన్ని ఎలాగైనా రక్షించాలి అని రాహుల్ రాసుకొచ్చారు.

# ఖగోళంలో రెండు అద్భుతాలు

## సూర్య చంద్రగ్రహణాలు ఆవిష్కృతం



**న్యూఢిల్లీ, మార్చి 13:** ఖగోళంలో రెండు అద్భుతాలు జరుగుతున్నాయి. ఈనెల 14న చంద్రగ్రహణం ఏర్పడుతుండగా 2నెల 29న పాక్షిక సూర్యగ్రహనం దర్శనమిస్తోంది. ఈ ఏడాది రెండు సూర్య, చంద్రగ్రహణాలు ఏర్పడతాయని ఖగోళ శాస్త్రజ్ఞులు తెలిపారు. సూర్య గ్రహణాలు, ఒక చంద్ర గ్రహణం భారత్‌లో కనిపించేందుకు అవకాశం ఉంది. ఒకగ్రహణం మాత్రమే వీక్షించగలమని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. సూర్యుడి కాంతి భూమిని చేరకుండా చంద్రుడు పూర్తిగా కమ్మేసిన సందర్భంలో సూర్యగ్రహణం ఏర్పడుతుంది. ఈ దృగ్విషయాన్ని సంపూర్ణ సూర్యగ్రహణంగా భావిస్తారు. సూర్యుడికి భూమికి మధ్య పాక్షికంగా చంద్రుడు అడ్డుగా వచ్చిన సందర్భంలో పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడుతుంది.

అలాగే భూమి చంద్రుడిని పూర్తిగా కమ్మేస్తే సంపూర్ణ చంద్రగ్రహణంగా పేర్కొంటారు. చంద్రుడిలో కొంతభాగం మాత్రమే భూమినీడలో కనిపించకుండా పోతే ఈ అంశాన్ని పాక్షిక చంద్రగ్రహణంగా భావిస్తారు. ఈ ఏడాది తొలి చంద్రగ్రహణం ఈనెల 13,14 తేదీలమధ్య వస్తోంది. ఇది సంపూర్ణ చంద్రగ్రహణం కావడం విశేషం. అయితే ఈగ్రహణం భారత్‌లో మాత్రం కనిపించే అవకాశం లేదు. ఆస్ట్రేలియా, ఐరోపా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా,పసిఫిక్ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, ఆర్కిటిక్ మహాసముద్రం, తూర్పు ఆసియా, అంటార్కిటికాలో మాత్రమే కనిపిస్తుంది. ఈ ఏడాది తొలిసూర్యగ్రహణం ఈనెల 29న ఆవిష్కృతం అవుతుంది.

ఈగ్రహణం పాక్షిక గ్రహణం. అయితే భారత్‌లో కనిపించదు. బెర్ముడా, బార్బడోస్, డెన్మార్క్, ఆస్ట్రియా, బెల్జియం, ఉత్తర బ్రెజిల్, ఫిన్లాండ్; జర్మనీ, ఫ్రాన్స్ హంగేరి ఐర్లాండ్, జర్మనీ ఫ్రాన్స్ ఐర్లాండ్‌తోపాటు పలుదేశాల్లో మాత్రమే కనిపిస్తుంది.

ఇక రెండోచంద్రగ్రహణం సెప్టెంబరు 7,8 తేదీల మధ్య కనిపిస్తుంది. ఈ గ్రహణం భారత్‌తోపాటు యూరప్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఉత్తర, పశ్చిమ అమెరికా ఆఫ్రికా సహా పలుదేశాల్లో కనిపిస్తుంది. రెండో సూర్య గ్రహణం సెప్టెంబరు 21న సంభవిస్తుంది. ఈ గ్రహణం కూడా భారత్‌లో కనిపించదు. న్యూజిలాండ్, ఫిజీ, అంటార్కిటికా, దక్షిణాస్ట్రేలియా సహా కొన్ని ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తుంది.

## రెండు పెళ్లి వాహనాలను ఢీకొన్న గ్యాస్ ట్యాంకర్ ఏడుగురు మృతి, ముగ్గురికి గాయాలు

**థార్(మధ్యప్రదేశ్), మార్చి 13:** రాష్ట్రంలోని థార్‌జిల్లాలో ఒక గ్యాస్ ట్యాంకర్ రెండు పెళ్లి వాహనాలను ఢీకొనడంతో ఏడుగురు స్పాట్‌లోనే చనిపోయారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్యాస్ ట్యాంకర్ రాంగ్ రూట్‌లో బమన్‌సుత గ్రామంలో బద్నావార్ ఉజ్జయిని హైవేపైవస్తోంది. రత్లాం, మాండ్‌సౌర్ ప్రాంతాలకు చెందిన ఈ పెళ్లిబృందం ఎదురువస్తోంది. థార్ ఎంపి మనోజ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ ట్యాంకర్ ముందు కారు, వెనుకనే వస్తున్న జీపును ఢీకొన్నది. నలుగురు అక్కడే చనిపోయారని, మరో ముగ్గురు ఆసుపత్రిలోచనిపోయినట్లు చెప్పారు.

### వాణిజ్య ఉద్రిక్తతలను

# చర్చలతో పరిష్కరించుకుందాం

## అమెరికాకు చైనా పిలుపు



**బీజింగ్, మార్చి 13:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టగానే చైనాపై సుంకాలతో డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. అందుకు ప్రతిగా బీజింగ్ కూడా దూకుడు నిర్ణయాలు తీసుకుంది. దీంతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య ఉద్రికత్తతలు నెలకొన్నాయి. ఈ పరిణామాలపై తాజాగా చైనా స్పందిస్తూ.. అగ్రరాజ్యంతో చర్చలకు పిలుపునివ్వడం గమనార్హం. 'ఆర్థిక, వాణిజ్య రంగాల్లో విభేదాలు, వివాదాల పరిష్కారం విషయంలో చైనా - అమెరికా దేశాలు సానుకూల, సహకార వైఖరిని అవలంబించాలని మేం ఎల్లప్పుడూ కోరుకుంటాం. అయితే, ఇరు దేశాల మధ్య ఆ సంప్రదింపులు, చర్చలు పరస్పర ప్రయోజనాలు, సమానత్వం, గౌరవంపై ఆధారపడి జరగాలని ఆశిస్తున్నాం. బెదరింపులు, కవ్వింపులతో ప్రతికూల ఫలితాలే వస్తాయి. అమెరికా, చైనాకలిసి పనిచేస్తాయని ఆశిస్తున్నాం. చర్చలతో సమస్యను పరిష్కరించుకోవడమే సరైన మార్గం' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి హీ యాంగ్‌కియాన్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

అమెరికా అధ్యక్షుడిగా జనవరిలో ప్రమాణ స్వీకారం చేసిన ట్రంప్.. ఆ వెంటనే మెక్సికో, కెనడాతో పాటు చైనాపై సుంకాలు విధించారు. ప్రమాదకర ఫెంటనిల్ సరఫరాను అడ్డుకోవడంతో విఫలమైనందుకు గానూ బీజింగ్‌పై 10 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవలే సుంకాలను 20 శాతానికి పెంచుతున్నట్లు మరో షాకిచ్చారు. దీనికి చైనా సర్కారు కూడా దీటుగా స్పందించింది. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు, పోర్క్, చికెన్ వంటి వాటిపై 15 శాతం వరకు టారిఫ్‌లు వసూలు చేస్తామని వెల్లడించింది.

రానున్న రోజుల్లో అగ్రరాజ్యం తీసుకునే నిర్ణయాలకు ప్రతిస్పందన కూడా అదే స్థాయిలో ఉంటుందని ఇదివరకే హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ యుఎస్‌తో చర్చలకు పిలుపునిస్తూ చేసిన తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

### మా సంపాదన మొత్తం

# భార్యలు తాగేస్తున్నారు!

## ఒడిశాలో ఫిర్యాదులు చేసిన భర్తలు

**కోరాపుట్(ఒడిశా), మార్చి 13:** భర్తలు తాగుబోతులయిపోయారని మా సంసారాన్ని నిలబెట్టాలని ఫిర్యాదులుచేసే భార్యలనే చూసాం. కానీ అందుకు విరుద్ధంగా మా కష్టం అంతా కూడా మా భార్యలు తాగేస్తున్నారంటూ భర్తలు ఫిర్యాదులుచేసినసంగతి వెలుగులోకి వచ్చింది. మద్యానికి బానిసలైన మా భార్యలు తాము కూలిచేసి సంపాదిస్తున్నదంతా మద్యానికి తగలేస్తున్నారని, మీరే మా కుటుంబాలను ఆదుకోవాలని భర్తలు పోలీసులకు ఫిర్యాదుచేసారు. విస్మయానికి గురిచేసే ఈ సంఘటన ఒడిశాలోని కోరాపుట్‌జిల్లాలో జరిగింది. బొరిగుమ్మ సమితిలోని పూజారిపుట్ పంచాయతీ కొండగూడ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తమ భార్యలపై పోలీసులకు ఫిర్యాదుచేసారు. గ్రామంలోని కొందరు యువకులు గత నాలుగేళ్లుగా నాటుసారా తయారుచేస్తూ అమ్ముతున్నారని, ఊళ్లో మగాళ్లంతా కూలిచేస్తూ డబ్బులు సంపాదిస్తుంటే ఆడవాళ్లు తమ కష్టాన్ని మద్యానికి దారబోస్తున్నారని వారు వాపోయారు. దీనితో తమ పిల్లల భవిష్యతు, కుటుంబాలుకూడా అంధకార మయం అవుతున్నాయన్నారు. సారా తయారీ స్థావరాలపై దాడులుచేయాలని వారు కోరారు. పోలీసులు అబ్కారీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన బాధితులు సారాను అడ్డుకోవాలనికోరారు. ఒడిశాలోని మారుమూల కొండల్లో నాటుసారా తయారీ భారీగా సాగుతోంది. ఇక్కడ తయారుచేసి మైదాన ప్రాంతాలక సరఫరాచేసి సొమ్ముచేసుకుంటున్నారు. దాడులుచేస్తున్నా భయపడటంలేదు. లాభసాటి వ్యాపారంగా మారడంతోకేసులకు వెనుకంజవేయడంలేదు. జైలుకెళ్లినా బెయిల్‌పై వచ్చి మళ్లీ వ్యాపారంచేసుకుంటున్నారు. ఈ నాటుసారాకు ఆనారోగ్యం తప్పదని, గ్యాస్ట్రిక్‌సమస్యలు, గుండె, కిడ్నీలు చెడిపోతాయని చెపుతున్నారు.నరాలు దెబ్బతిని మతిస్థిమితం కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే గతంతో పోలిస్తే నాటుసారా స్థావరాలపై పెద్దసంఖ్యలో పోలీసులు ఎక్సైజ్ అధికారులు దాడులుచేస్తున్నారు. ఆధునిక సాంకేతికత వినియోగించుకుని సారాయి స్థావరాలను కనిపెట్టి వాటిని ధ్వంసంచేస్తున్నారు. కాగా భార్యలపై భర్తలుచేసిన ఫిర్యా దులు ఇపుడు ఒడిశామొత్తం సంచలనం కలిగించింది.

# స్నేహితుడే కీచకుడు

## బ్రిటన్ యువతిపై లైంగికదాడి చేసిన సోషల్‌మీడియా స్నేహితుడు

**న్యూఢిల్లీ, మార్చి 13:** సోషల్‌మీడియాలో చిగురించిన స్నేహంతో తన మిత్రుడిని కలిసేందుకు వచ్చిన ఒక బ్రిటన్ మహిళను స్నేహం మాటున ఆతడి పైశాచికం బయటపడింది. ఢిల్లీలోని ఒక హోటల్‌లో దిగిన ఆమెను కలిసేందుకు వచ్చిన ఆ యువకుడు హోటల్‌రూమ్‌లోనే ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఢిల్లీలోని మహిపాల్‌పూర్‌ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు ఇద్దరిని అరెస్టుచేసినట్లుప్రకటించారు. ఈసంఘటన మొత్తం బ్రిటిష్ హైకమిషన్‌కు కూడా తెలియజేసారు. సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఒక బ్రిటిష్ మహిళతో ఢిల్లీ వాసి పరిచయం పెంచుకున్నాడు. గోవాలో పర్యటించిన ఈమహిళ ఢిల్లీకి వచ్చింది. తూర్పుఢిల్లీలోని తన సోషల్‌మీడియా స్నేహితుడిని కలిసేందుకు ఆమె ఢిల్లీకి చేరుకుని మహిపాల్‌పూర్‌లోని ఒక హోటల్‌లో దిగింది. ముందు ఆమెను హోటల్ లిఫ్ట్‌లో ఒక హౌస్‌కీపింగ్ సిబ్బంది వేధించాడు. ఆ తర్వాత హోటల్‌రూమ్‌కు వెళ్లినతర్వాత సోషల్‌మీడియాలోపరిచయం అయిన స్నేహితుడే ఆమెపై లైంగిక దాడికి దిగాడు. ఒక నెలరోజులక్రితమే ఆమె సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌పై పరిచయం అయిందని పోలీస్ అధికారులు తెలిపారు. తూర్పుఢిల్లీకి చెందిన కైలాష్ అనే యువకుడు ఇంగ్లీషు రాకపోయినా ట్రాన్స్‌లేషన్ యాప్ సాయంతో ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ఇద్దరూ కలవాలని నిర్ణయించుకుని తూర్పుఢిల్లీలోని మహిపాల్‌పూర్‌లోని ఒక హోటల్‌లో దిగిన ఆమెను కలిసేందుకు వచ్చిన కైలాష్ ఆమెపై అత్యాచారంచేసాడని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసునమోదుచేసి ఇద్దరినీ అరెస్టుచేసారు. ముందు హోటల్‌లోని సిసిటివి ఫుటేజిని తీసుకుని మొత్తం పరిశీలిస్తున్నారు.

# డాక్టర్ కుటుంబాన్ని వెంటాడిన అప్పుల భారం

## చెన్నైలో కుటుంబం మొత్తం ఆత్మహత్య



**చెన్నై, మార్చి 13:** నగరంలో నివసిస్తున్న ఒక వైద్యుడు ఆయన భార్య ఇద్దరు కుమారులు తమ ఇంట్లో విగతజీవులుగా పడి ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. చెన్నైలోని అన్నానగర్‌లోని ఇంట్లో ఈ సంఘటనను గుర్తించి ఇరుగుపొరుగు వాసులు చేసిన ఫిర్యాదుతో పోలీసులు వెంటనే ఆప్రాంతానికి చేరుకుని పరిశీలించారు. సోనోలాజిస్టు డాక్టర్ బాలమురుగన్, ఆతని భార్య న్యాయవాది సుమితి, వారి కుమారులు నీట్ అభ్యర్థి జస్వంత్‌కుమార్, 11వ తరగతి విద్యార్థి లింగేష్‌కుమార్‌లు ఇంట్లోని గదుల్లో వేలాడుతూ కనిపించారు. ఈ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులుపెరిగిపోవడంతో ఈ కుటుంబం ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపిస్తోంది. డా.బాలమురగన్ నగరంలో అనేక అల్ట్రాసౌండ్‌స్కానింగ్ సెంటర్లు నిర్వహించారు. దీనితో ఆయన భారీ స్థాయిలో అప్పుల్లో కూరుకునిపోయారు. డాక్టర్‌డ్రైవర్ ఇంటికిరాగానే తలుపుకొడితే ఎవ్వరూ స్పందించకపోవడంతో అనుమానం వచ్చింది. ఇరుగు పొరుగువారినికూడా సంప్రదించాడు. వారుసైతం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్‌కువెళ్లి సమాచారం ఇచ్చాడు. దీనితో 52 ఏళ్ల బాలమురుగన్, ఆతని 47 ఏళ్ల భార్యవారిద్దరు కుమారులు కూడా చనిపోయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారంతట వారే ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# బిఆర్ఎస్‌కు అహంకారం తగ్గలేదు

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** బిఆర్ఎస్‌కు ఇంకా అహంకారం తగ్గలేదని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి లేదని అన్నారు. అసెంబ్లీలో లాబీలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేస్తూ బిఆర్ఎస్‌కు దళిత స్పీకర్‌పై గౌరవం లేదని, దళిత స్పీకర్ కాబట్టే నువ్వు అంటూ సంబోధిస్తున్నారన్నారు. దళిత స్పీకర్ కాబట్టే ఏకవచంతో పిలుస్తున్నారన్న ఆమె.. గతంలో గవర్నర్‌గా నంసింహన్ ఉన్నప్పుడు ఆయన కాళ్లు మొక్కేవాళ్లని గుర్తు చేశారు. ఆ పార్టీ నాయకులకు మహిళా గవర్నర్ అన్నా, ఆదివాసీ రాష్ట్రపతి అంటే గౌరవం లేదని మంత్రి సీతక్క అన్నారు.

# సమాధానాలు చెబుతుంటే బిఆర్ఎస్ రన్నింగ్ కామెంట్రీ సరికాదు

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** శాసన మండలిలో బిఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తనపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికార పార్టీ నుంచి తాము సమాధానం చెప్తుంటే రన్నింగ్ కామెంట్రీ చేయడంపై మంత్రి తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. సభా సంప్రదాయాలు, పద్ధతులు నియమాలను పాటించాలని బిఆర్ఎస్ శాసన మండలి సభ్యులకు సురేఖ హితవు పలికారు. రేషన్ కార్డుల మీద బిఆర్ఎస్ పార్టీకి ప్రశ్నించే అర్హత ఉందా అని ఆమె ప్రశ్నించారు. అసలు వాళ్లు పదేళ్లు అధికారంలో ఉన్నపుడు రేషన్‌కార్డులు ఎందుకు ఇవ్వలేదో జవాబు చెప్పాలని మంత్రి సురేఖ నిలదీశారు.

# పంచాయతీల్లో బ్రాంచి పోస్టాఫీసులకు వసతి కల్పించండి

## సచివాలయంలో సిఎస్‌ను కలిసిన పోస్టుమాస్టర్ జనరల్ పివిఎస్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణలోని 32 జిల్లాలలో బ్రాంచిపోస్టాఫీసులకు గ్రామపంచాయతీ భవనాల్లో వసతి కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం సహాకారం అందించాలని తెలంగాణ సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ పివిఎస్ రెడ్డి చీఫ్‌సెక్రటరీ ఎ.శాంతికుమారిని అభ్యర్థించారు. గురువారం బిఆర్‌అంబెడ్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయన చీఫ్‌సెక్రటరీ శాంతి కుమారిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ వ్యాప్తంగా 32 జిల్లాలో 24.56 లక్షల గ్రామీణులకు సామాజిక భద్రత పెన్షన్‌లు అందించామని వివరించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రైతుల నుంచి సేకరించిన పత్తికి మద్దతుధరను రూ 926.36కోట్ల మేరకు రైతులకు చెల్లించామని తెలిపారు.మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం కింద 516.12కోట్లరూపాయలు వేతనాలుగా చెల్లించామని తెలిపారు.పిఎం కిసాన్ యోజనకింద 18.97కోట్లు చెల్లించామని శాంతికుమారికి వివరించారు. కేంద్రప్రభుత్వం,కేంద్రప్రభుత్వరంగ సంస్థలు కేవలం సమాచారా అనుసంధాన కర్తలుగాకాకుండాఆర్థికపరమైన లావాదేవిలు పోస్టాఫీసులతో జరుపుతుండటంతో ప్రజలకు పోస్టాఫీసు సేవలు నానాటి పెరుగుతున్నాయని అందువల్ల బ్రాంచి పోస్టాఫీసులను సురక్షితమైన ప్రాంతాల్లో , ప్రజల మధ్య ఉండటానికి వీలుగా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసుకోవడానికి అవకాశాలు కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్‌లకు ఈ విషయమై చొరవతీసుకోవడానికి వీలుగా ఉత్తర్వులు జారీచేయాలని కోరారు.

# గవర్నర్ ప్రసంగంపై ఆరంభమైన చర్చ

## మొదటిరోజు మాట్లాడిన ఆరుగురు సభ్యులు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమైన సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం శాసనమండలిలో చర్చ ప్రారంభమైంది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన చర్చ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. మొదటి రోజు చర్చలో ఆరుగురు సభ్యులు పాల్గొన్నారు. తీర్మానాన్ని కాంగ్రెస్ సభ్యులు జీవన్‌రెడ్డి ప్రవేశ పెట్టగా.. మరో సభ్యుడు మహేష్‌కుమార్‌గౌడ్ బలపరిచారు. జీవన్‌రెడ్డి మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన రైతు భరోసాను పంటకు రూ. 5వేల నుంచి రూ. 6వేలకి పెంచి అందజేస్తున్నామని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో కేవలం ఉప ఎన్నికలు వచ్చినప్పుడు తప్పితే మిగిలిన సమయంలో కొత్త రేషన్ కార్డులను ఇవ్వలేదనగా బిఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమయంలో మంత్రి కొండా సరేఖ కలుగజేసుకోవడంతో.. ప్రతిపక్ష బిఆర్ఎస్ సభ్యులు అడ్డుపడ్డారు.. దీంతో ఇటువ మంత్రి.. అటు బిఆర్ఎస్ సభ్యుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ, పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ రాష్ట్రంలో కుల గణన స్వాతంత్ర్యం కంటే ముందు జరిగిందని.. ఆ తరువాత ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. దేశంలో కులగణన చేసిన రాష్ట్రంగా నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. బిఆర్ఎస్ సభ్యుడు శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల నియామకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, బిఆర్ఎస్ సభ్యుడు తాతా మధు, కాంగ్రెస్ నుంచి బహిష్కరించబడిన తీన్మార్ మల్లన్న సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాలపై ఎమ్మెల్సీ తాత మధుకి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటరిచ్చారు. 10 సంవత్సరాలు పరిపాలించారు.. నోటిఫికేషన్ లు వేసి పేపర్ లీక్‌లు చేసి మళ్ళీ కోర్టు కేసులకు పోతే లాభం ఏముందని ప్రశ్నించారు. మీకు ఉద్యోగాలు నింపాలి అని తెలంగాణ ఉద్యమంలో అదే ప్రధాన డిమాండ్ అంటే ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మీ పార్టీ నేతలకు ఉద్యోగాలు పోతే ఆరు నెలల్లో రాజకీయ ఉద్యోగాలు పొందారు.. అదే ఉద్యోగ నియామకాలపై ఎందుకు శ్రద్ధ పెట్టలేదని ప్రశ్నించారు. 10 ఏళ్లలో ఒక్క గ్రూప్–1 నోటిఫికేషన్ అయినా పడిందా అన్నారు. 10 సంవత్సరాల్లో ఒకే ఒక్క డీఎస్సీ మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. 10 సంవత్సరాల్లో విద్యా వ్యవస్థ మొత్తం నిర్వీర్యం చేశారని.. 2 లక్షల 32 వేల ఖాళీలు ఉన్నాయని చెప్పి 10 సంవత్సరాల్లో ఎన్ని ఉద్యోగాలు నియమించారని ప్రశ్నించారు. నోటిఫికేషన్ ప్రాసెస్ నుంచి..కోర్టుల్లో ఎన్ని లిటిగేషన్‌లో ఉన్నవి.. అన్నిటినీ మేము సాల్వ్ చేశామన్నారు. కుటుంబాలతో సమేతంగా పిలిచి నియామక పత్రలు ఇచ్చామన్నారు.

**ప్రజాపాలన ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు చేపట్టాం..**

నోటిఫికేషన్‌లు ఇస్తే ఉద్యోగాలు ఇచ్చినట్టేనా అని ప్రశ్నించిన మంత్రి పొన్నం.. పూర్తిగా నియామకాలు చేపట్టినప్పుడే .. ఉద్యోగాలు ఇచ్చినట్టన్నారు. మీరు నోటిఫికేషన్లు ఇస్తే మేము ఏమైనా కోర్టుకు పోయామా? ఇష్యూస్ క్రియేట్ చేస్తే మేము సాల్వ్ చేసి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కుల గణన, బిసి రిజర్వేషన్లపై జరిగిన చర్చలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి మంత్రి పొన్నం ప్రభాకార్ సమాధానమిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి 150 ఇళ్లను ఒక యూనిట్‌గా తీసుకొని ఆ 150 ఇళ్లకు ఒక ఎన్యుమరెటర్‌ని ..10 మంది ఎన్యుమరెటర్లకు ఒక పరిశిలకుడిని పెట్టి వికేంద్రీకరణ ద్వారా శిక్షణ ఇచ్చి ప్రశ్నావళి ఇచ్చి సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. స్వచ్ఛందంగా తెలంగాణ సమాజం సమాచారం ఇచ్చిందని.. అందుకు సంబంధించి ప్రభుత్వం దగ్గర డేటా ఉంది.. ప్రభుత్వం డేటా దాచడం లేదన్నారు. సమాచారాన్ని ప్రభుత్వం అధికారికంగా శాసన సభలో లెక్కల ద్వారా చూపెడుతుందన్నారు. ఈ నెల 18న చట్టం చేస్తున్నామని తెలిపారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం 18వ తేదీకి వాయిదా

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 13, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో ప్రతిమంగళవారం, శుక్రవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తారు. అయితే ఈ నెల 14వ తేదీ(శుక్రవారం)న నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని హోలీ పండుగ సందర్భంగా మార్చి 18కి వాయిదా వేసినట్లు స్టేట్ మోడల్ అధికారి దివ్య తెలియజేసారు. దరఖాస్తుదారులు ఈ మార్పును గమనించి ఈ నెల 14న శుక్రవారం కాకుండా ఈ నెల 18న మంగళవారం రోజున ప్రజావాణి కార్య క్రమానికి హాజరు కావాలని స్టేట్ మోడల్ అధికారి తెలియజేసారు.

# విద్యారంగంపై ప్రత్యేకంగా చర్చిద్దాం

## శాసన మండలిలో ప్రతిపాదించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** గురు వారం నుంచి ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. శాసనమండలిలో బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ప్రతిపాదన చేశారు. అందరూ సభ్యులు అంగీకరిస్తే ప్రత్యేకంగా విద్యారంగంపై చర్చించి.. తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యావిధానాన్ని తీసుకు రావడానికి బాటలు వేద్దామని ప్రతిపాదించారు. అందుకు సభలోని అన్ని పార్టీల సభ్యులు అంగీకారం తెలపగా.. శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ కూడా సమర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో మార్పులు తేవడానికి గతంలో విజ్ఞప్తి చేశామని..ఫీల్డ్ లో చూస్తే బాధ కలుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్కూల్స్‌కి 10 ఎకరాల స్థలం ఉంది, తరగతి గదులు ఉండి, మంచి జీతాలు ఇచ్చి, ఇన్ఫ్రాస్ట్రక్టర్ ఉండి, ఉపాధ్యాయులు చదువు చెప్పగలిగే సామర్థం ఉండి విద్యార్థులు లేక వాటి వాతావరణం మార్చడానికి పెద్దల సభ నుండి ఒక మార్పు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులు లేక సమస్య వస్తుందని.. మా దగ్గర చిగురు మామిడి మండలం నవాబ్ పేట అనే గ్రామంలో 50 మంది విద్యార్థులకు 10 మంది ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేశారు. ఇందుకు టీచర్లను తప్పు పట్టడం లేదని.. ఆ గ్రామానికి 10 స్కూల్ బస్సులు వస్తున్నాయన్నారు.

మొన్న బస్వాపూర్ గ్రామంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభానికి వెళ్లాం అక్కడ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం అంటేనే నామోషిగా ఫీల్ అవుతున్నారన్నారు. గతంలో కరీంనగర్‌లో 4 హై స్కూల్స్ ఉండేవని.. ఇప్పుడు స్కూల్స్ పెరిగాయాన్నరు. . ఉపాధ్యాయులు పెరిగారు.. కానీ విద్యార్థుల సంఖ్య పెరగడం లేదన్నారు. బుధవారం రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ .. ప్రైవేట్ పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల సంఖ్య ఎంత ఆరా తీయండి అని చెప్పారని మంత్రి పొన్నం గుర్తు చేశారు. ఉపాధ్యాయ నియామకాలు పెరిగినా.. జీతాలు పెరిగిన విద్యార్థుల సంఖ్య పెరగడం లేదన్నారు. విద్యా వ్యవస్థ పట్ల మంచి సిస్టం రావాలని.. ఎడ్యుకేషన్ సిస్టంతోపాటు.. అక్షరాస్యత ఇతర రాష్ట్రాల్లో ని కేరళలో బాగుందని.. దీంతో అక్కడి మనుషుల్లో మార్పు వచ్చిందన్నారు. ఎడ్యుకేషన్ సిస్టం బాగుంటేనే వ్యవస్థ బాగుంటుందన్నారు. ప్రైమరీ ఎడ్యుకేషన్ విద్యార్థులకు బాగా అందాలని.. ఇందుకోసం విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ కొన్ని సూచనలు చేశారని తెలిపారు. మండలనికి ఒక స్కూల్,. బస్ సిస్టం ప్లాన్ చేస్తున్నారని చెప్పారు. తాను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచి విద్యా వ్యవస్థ మారాలని కోరుకున్నానని.. రాబోయే కాలంలో విద్య వ్యవస్థకు సంబంధించి అందరి ఆమోదయోగ్యమైన ఎడ్యుకేషన్ సిస్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక నిర్ణయం తీసుకోవాలని.. ఎడ్యుకేషన్ సిస్టం మీద ఒక నిర్ణయం తీసుకోవాలని.. చిన్న పిల్లల చదువుకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు.

# శాసనమండలిలో పలువురి ప్రత్యేక ప్రస్తావనలు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభం కాగా.. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనమండలి సభల్లోనూ చర్చ ప్రారంభమైంది. గురువారం శాసనమండలి సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. సమావేశాలు ప్రారంభం కాగానే ప్రత్యేక ప్రస్తావనలు(స్పెషల్ మెన్షన్స్)కి అవ కాశం కల్పిస్తున్నట్టు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రత్యేక ప్రస్తావన చేస్తూ.. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది వేతనాలు పెంచాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా ఇంకా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానం కొనసాగడం బాధకరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ సభ్యురాలు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ రాష్ట్రంలోని అంగన్ వాడీలకు వెంటనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెల 13 వ తారీఖు వచ్చినా ఇప్పటికీ వారికి వేతనాలను చెల్లించలేదని.. వెంటనే వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పెషల్ మెన్షన్ చేస్తూ.. రాష్ట్రంలో ఓవర్ సీస్ విద్యా స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకున్న వారం దరికీ వెంటనే నిధులు మంజూరు చేసేలా చూడాలన్నారు. అలాగే రాష్ట్రం లోని ఆటో డ్రైవర్లకు రూ. 12000 చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని కోరారు. డిప్యూటీ ఛైర్మనన బండ ప్రకాష్ ప్రత్యేక ప్రస్తావన సంద ర్భంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ మ్యూజియంలను ఏర్పాటు చేయా లని.. హెరిటేజ్ భవనాలను రక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

**మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ మృతికి మండలి సంతాపం**

అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలి సభ్యులుగా పనిచేసిన ఆర్ సత్యనారాయణ మృతికి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించాలని సభ్యులకు సూచించారు. మౌనంపాటించి మాజీ ఎమ్మెల్సీకి సభ నివాళులర్పించింది.

# హైదరాబాద్‌కు చెందిన 20 లక్షల కోట్ల సంపద వెయ్యి మంది చేతిలో బందీ!

## గత ప్రభుత్వ అవినీతి మూలాలు గవర్నర్ ప్రసంగం స్పృశిస్తే బాగుండేది

## పదేళ్లలో గవర్నర్‌ను అవమానించేలా వ్యవహరించారు : వేముల వీరేశం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్‌కు చెందిన 20 లక్షల కోట్ల సంపద వెయ్యి మంది చేతిలో బందీ అయిందని, గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ఆర్థిక విధ్వంసం, ఆర్థిక అసమానతలు పెరిగాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శాసనసభలో గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రతిపాదించగా ఎమ్మెల్యే వేముల వీరేశం బలపరుస్తూ మాట్లాడారు. గవర్నర్ చావుడప్పు కొడుతాడను కుంటే డిజె వాయించారని కెటిఆర్ అహంకారపూరితంగా మాట్లాడారని విమర్శించారు. 15 నెలలో అరవైవేల మంది యువతకు ఉపాధి కల్పించిన ఈ ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు వేసేది వాళ్ల మనషులతోనే, అలాగే కేసులు వేయించో పేపర్ లీక్ చేయించో నియామకాలు జాప్యం చేసేలా కుట్రలు చేసేదని వారే అన్నారు. గత ప్రభుత్వ అవినీతి మూలాలు గవర్నర్ ప్రసంగం స్పృశించి ఉండాల్సిందని, తెలంగాణను దోచుకొని మహారాష్ట్ర, పంజాబ్, తదితర రాష్ట్రాల్లో పంపిణీచేసి ఆర్థిక విధ్వంసానికి గత పాలకులు పాల్పడ్డారని వేముల వీరేశం అన్నారు.

పదేళ్లలో గవర్నర్‌ను అవమానించేలా గత పాలకులు వ్యవహరించారని అన్నారు. గతంలో గవర్నర్ ప్రసంగం లేకుండా బడ్జెట్ సమావేశాలు నిర్వహించారని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గవర్నర్ ప్రసంగం వినలేని ప్రతిపక్షం రాష్ట్రానికి అవసరమా అని ప్రజలు అనుకుంటున్నారు.

గవర్నర్ ప్రసంగం విన్న తర్వాత సూచనలు, సలహాలు ఇవ్వాలి కానీ అధికారం, పదవి కోల్పోయి భావదారిద్ర్యంతో ప్రతిపక్షం ఉందని ఆయన విమర్శిం చారు. రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేసి కాంగ్రెస్ ప్రజలకు సంక్షేమం అందిస్తోందని అన్నారు. గతంలో ఓటు బ్యాంకు కోసం సంబంధించిన పథకాలే తీసుకువచ్చారు. తెలంగాణ దిశ, దశ మార్చేలా ఒక్క పథకాన్ని తీసుకురాలేదని ఆయన అన్నారు. దక్షిణ తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులను ఎండిబెట్టి వివక్ష చూపించారు. గతంలో దక్షిణ తెలంగాణలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు అని ఆయన ఆరోపించారు.

గ్రూప్ 1 ఫలితాలు త్వరగా ఇస్తున్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలిపింది కాంగ్రెస్ పార్టీయేనే అని దానిని విజయతీరాలకు చేరించి కూడా కాంగ్రెస్‌అని ఆయన అన్నారు. ఆర్థిక విధ్వంసం జరిగినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని గాడిన పెట్టడానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం చూస్తే బిఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి వారు నిద్రపోవడం లేదని అన్నారు.

# నాణ్యమైన వస్తువులు వినియోగదారుల హక్కు

## రాష్ట్ర ప్రివెంటివ్ డిటెన్షన్ సలహా బోర్డు ఛైర్మన్ జైస్వాల్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** బ్యూరో ఆఫ్ ఇండియన్ బిజినెస్ స్టాండర్డ్స్(బిఐఎస్) ఆద్వర్యంలో గురువారం లాలాపేటలోని జిహెచ్‌ఎంసి స్టేడియంలో కన్స్యూమర్ కార్నివాల్ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రివెంటివ్ డిటెన్షన్ సలహా బోర్డు ఛైర్మన్ ఎం ఎస్‌కే జైస్వాల్, రాష్ట్ర ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పత్తులను పొందడం వినియోగదారులు హక్కని, వాటికి భంగం కలిగితే న్యాయ స్థానాలను ఆశ్రయించి వాటిని పొంద వచ్చన్నారు. వినియోగ దారులు తాము కొనుగోలు చేసే వస్తువులకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుకోవాలని తద్వారా నాణ్యమైన వస్తువులను పొందచ్చన్నారు. వినియోదారులు వారి హక్కులను తెలిపి వారిని చైతన్య పరిచే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వహకులను వారు ప్రత్యేకంగా అభినందిం చారు. వినియో గదారుల హక్కులపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో సుమారు 300 మంది రెసిడెంట్ సంక్షేమ సంఘం (ఆర్‌డబ్ల్యూఏ) సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోవినియోగదారులకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పిచేందుకు ఏర్పాటు చేసిన స్మార్ట్ సెల్ఫీ స్టాండ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# హామీలపై ప్రశ్నిస్తే రాద్ధాంతం చేస్తున్నారు

**అసెంబ్లీ మీడియా పాయింట్**



బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** హామీలు అమలు చేయడం లేదని ప్రస్తావిస్తే.. రాద్ధాంతం చేస్తూ సభను నిలిపివేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కావడం లేదని.. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు రూ.4000 ఇస్తామని ఇవ్వడం లేదని.. హామీలు అమలు చేయడం లేదంటూ జగదీశ్‌రెడ్డి సభలో ప్రస్తావించారన్నారు. తాము మాట్లాడిన దాంట్లో తప్పు లేకపోయినా స్పీకర్ ఎదుట హుందాగా విచారం వ్యక్తం చేసి సభను నడిపేలా చూడాలని సూచించారన్నారు. తప్పు చేయకున్నా స్పీకర్‌కి క్షమాపణలు చెప్పి సభను నడిచేలా చూడాలని కేసీఆర్ చెప్పారన్నారు. ఏమీ లేకున్నా ఏదో జరిగినట్లు నాలుగు గంటల సభ వాయిదా వేశారని జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై రికార్డులను అఖిలపక్షాన్ని పిలిచి పరిశీలించాలన్నారు.

**కెసిఆర్‌కు క్షమాపణ చెప్పాల్సిందే: గంగుల**

2009 నుంచి నేను అసెంబ్లీలో ఉన్నా.. వైఎస్ఆర్, చంద్రబాబు, రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి, కేసీఆర్ లాంటి సీఎంలను చూశాను. కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి లాగా చూస్తున్నడు. కానీ మేము తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తిగా చూస్తున్నాం. కేసీఆర్‌ను చావాలని కోరుకుంటావా? రేవంత్ రెడ్డిని ఒక వ్యక్తిగా చూడలేదు. రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సి అంటూ మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

**నీళ్లు ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను ప్రభుత్వం ఎండబెడు తుందన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ప్రజలు చూస్తున్నారన్నారు. సిగ్గు శరం లేకుండా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని సభా ప్రతిపక్ష నేత చావు కోరుతున్నారన్నారు. రైతులకు రైతుబంధు రాలేదని, రుణమాఫీ కాలేదని నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని ఒక జర్నలిస్టుకు ఇంటర్వ్యూ ఇస్తే ఆ జర్నలిస్టును బెయిల్ రాకుండా కేసులు పెట్టి జైలుకు పంపించారని.. ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు.

**సిఎం మాట్లాడే భాషా అది?:**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

గత 15 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష అభ్యంతరకరంగా ఉంది. ఆయన కేసీఆర్‌ను. కేసీఆర్ కుటుంబాన్ని ఎలా తిట్టాలని చూస్తున్నారు. పండబెట్టి తొక్కుత. లాగుల తొండలు విడుస్త... అంటూ గతంలో మాట్లాడిండు. ఇప్పుడేమో కేసీఆర్‌ను మార్చురీకి పంపిస్త అంటున్నడు.ఇది సిఎంమాట్లాడే భాషనేనా? కచ్చితంగా క్షమాపణ చెప్పాలి సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

**సిఎం కుర్చీని అవమానించేలా**
**హరీశ్‌రావు మాటలు: విప్ బీర్ల ఐలయ్య**

హరీష్ రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మండి పడ్డారు.. 'నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారు . వీళ్ల తీరును తెలంగాణ ప్రజానీకం గమనిస్తుంది. బీఆర్ఎస్ వాళ్లు ప్రజాప్రతినిధుల్లా



కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నార' బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు..

**హరీశ్‌రావు హద్దు మీరొద్దు :**
**ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**

హరీశ్‌రావు తమ నాయకుడిపై హద్దు మీరి మాట్లాడుతున్నారని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. ప్రజల పక్షాన నిలబడుతున్న నాయకత్వాన్ని విమర్శిస్తే ఊరుకోం' అని అది శ్రీనివాస్ పేర్కొన్నారు



**నిండు సభలో దళితులకు అవమానం :**
**కాంగ్రెస్ ఎమ్మెల్యే వినోద్**

అంబేద్కర్ అంటరాని తనం ఉండొద్దు అనుకునేవారు. 20వ శతాబ్దంలో కూడా అంటరానితనం ఉంది అనడానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి మాటలే నిదర్శనమని, స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి దళితులను అవమానించారని వినోద్‌కుమార్ మండిపడ్డారు. జగదీశ్వర్‌రెడ్డి స్పీకర్‌ని ఏకవచనంతో సంభోదిస్తూ మాట్లాడుతున్నారు. ఆయన భాష దొరల పోకడ కనిపిస్తోందని మట్ట రాగమయి పేర్కొన్నారు.

**తిట్టుకుంటూ టైంవేస్ట్ చేస్తున్నారు**
**బిజెపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ పాయల్ శంకర్**

కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై అసెంబ్లీలో సమయం వృథా చేస్తున్నాయని బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయలశంకర్ అన్నారు. పదేండ్ల వ్యవహారాలు చర్చకు రాకుండా బీఆర్ఎస్ భయపడుతుంటే.. 15 నెలల వైఫల్యాలు చర్చించకుండా కాంగ్రెస్ నాటకాలు ఆడుతోందన్నారు. వీరి తీరు చూస్తే సభ నడవకూడదు అనే ధోరణిలో ఉన్నట్లు కనిపిస్తుందన్నారు.ఒకరికొకరు తిట్టుకుంటూ వారికి వారే సహకారం చేసుకుంటూ సభ టైం వృథా చేస్తున్నారన్నారని పాయల్ శంకర్ అన్నారు.

# ఆ నలుగురు చేసిన అప్పుల వల్లే ఆర్థికంగా కుదేలు

## పదేళ్ల విధ్వంసం నుంచి ఇప్పడిప్పడే తేరుకొంటున్న రాష్ట్రం

## గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ఆ నలుగురు తీసుకొచ్చిన అప్పలతో అక్రమాలు చేసి తెలంగాణను ఆర్థికంగా కుదేలు చేశారని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ఏడు లక్షల కోట్ల అప్పుల భారం గత ప్రభుత్వం పెట్టిందని ఆయన ఆవేదన చెందారు. రాష్ట్రంలో ప్రతికూల ఆర్థిక వాతావరణం ఉన్నా రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానిదని ఆయన అన్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే వేగంగా జరిగాయంటే ఇప్పుడు మళ్లీ రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని ప్రాజెక్టులు వేగంగా ముందుకెళ్తున్నాయని అన్నారు.సన్న వడ్లు పండించిన వారికి రూ.500 బోనస్ ఇస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మెదటిరోజు నుంచే కూలిపోవాలని బిఆర్ఎస్ కుట్ర చేస్తోంది. కానీ మేం అధికారం కోసం కాకుండా మహిళలు ఆర్థికంగా స్థిరంగా ఉండేందుకు వివిధ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. మహిళలు 149.63 కోట్ల సార్లు బస్సుల్లో ఈ 15నెలల కాలంలో ప్రయాణించి రూ. 5,006 కోట్లు ఆదా చేసు కున్నారని గవర్నర్ ప్రసంగంలో పేర్కొనడం సంతోష దాయకమని అన్నారు. రైతుల సమస్యలకు రైతుబంధు ఒక్కటే సర్వరోగనివారిణిగా చూపేవారని మేం అధికారం లోకి వచ్చాక రైతు కూలీలకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇది గవర్నర్ తన ప్రసంగంలో వ్యక్తీకరించడం హర్షణీయమని చెప్పారు.



తెలంగాణ ఆర్థిక వ్యవస్థ బాగాలేకపోయినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోజుకు 18గంటలు పనిచేస్తుండటంతో అన్ని రంగాల్లో మార్పులు వస్తున్నాయి. ముఖ్యంగా విద్యాశాఖలో సమగ్రంగా మార్పులు వస్తున్నాయి. గత ప్రభుత్వ పాలనలో గురుకులాలను పట్టించుకోలేదు. కానీ 11వేల కోట్లతో 55 నియోజకవర్గాలలో గురుకులాలను పటిష్టం చేస్తున్నారని తెలిపారు. చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిన ఘనతప్రభుత్వానిది అని ఆయన చెప్పారు.గంజాయిరహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం నిరుపేదల భూములు మాయం చేసిందని ధరణిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కమీషన్లు తీసుకుంటున్నామని మాపై ఆరోపణలు చేస్తున్నారు. కెసిఆర్ రాష్ట్రానికి ఆర్థికంగా కేన్సర్ ఇచ్చారని, అది రోజురోజుకు బలపడుతోందని అన్నారు. కమీషన్ కాకతీయ కమీషన్ భగీరథ వారి హయంలోనే ఉన్నాయని అయితే మా ప్రభుత్వంపై అబాంఢాలు వేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. నిజానికి కమీషన్ కల్వకుంట్ల కుటుంబం అని చెప్పేందుకు వెనకడుగు వేసేది లేదని విమర్శలు చేశారు.

**తొలి పదేళ్లలో తెలంగాణకు చీకటి యుగం**

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అప్పులు, అవినీతి, అక్రమాల్లో నంబర్‌వన్. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో వ్యవ సాయంలో నంబర్ వన్, రైతుల సంక్షేమంలో నంబర్ వన్. ఉద్యోగుల నియామకాలు, పరిశ్రమ పెట్టుబడుల్లో నంబర్ వన్ రాష్ట్రం. రైజింగ్ తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ముందుకెళ్తోందని వివరించారు.



## ప్రజల మనస్సుల్లో నిలిచిపోయిన పెరియార్!

### నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలకు టీవికె విజయ్ కౌంటర్

**చెన్నై, మార్చి 13:** సంఘసంస్కర్త పెరియార్‌పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ చేసిన విమర్శలను తమిళగ వెట్రి కళగం(టివికె) అధ్యక్షుడు ప్రముఖ కోలివుడ్ నటుడు విజయ్ తీవ్రంగా ఖండించారు. ఏళ్లుగడిచినా ఆయన పేరు వాడకుండా ఉండలేనివిధంగా ప్రజల మనస్సుల్లో నిలిచి పోయారని కౌంటర్ ఇచ్చారు. తమిళన్ను అవమానించిన వ్యక్తికి పూల మాలలు వేస్తున్నారంటూ ఈవిఆర్‌పెరియార్‌ను పరోక్షంగా ప్రస్తావిస్తూ రాజ్యసభలో సీతారామన్ వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఆమె వ్యాఖ్యలపై స్పందించిన విజయ్ సమాజంలో సాంఘిక దురాచారాలు రూపుమాపేందుకు పెరియార్‌చేసిన కృషిని కొనియాడారు. బాల్య వివాహాలు వ్యతిరేకించారని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు. కులంపేరిట జరిగిన అకృత్యాలను ఖండించారని ఇలా మనం ఆయన గురించి చెప్పుకుంటూ పోవచ్చని విజయ్ అన్నారు. రిజర్వేషన్లు ఉండాలని ఇపుడు మనం చెపుతున్న మాటలు వందేళ్లక్రితమే ఆయన పిలుపునిచ్చారని గుర్తుచేసారు. పెరియార్ తమిళభాషను అవమానించినందుకు కేంద్ర మంత్రి నిజంగానే బాధపడతారా మీరు నిజంగా బాధపడి ఉంటే త్రిభాషాసూత్రాన్ని మాపై రుద్దడం ఆపేస్తారా పెరియార్‌గురించి ఎవరైనా అవమానకర వ్యాఖ్యలుచేస్తే అవి వివాదాస్పదం అవుతాయి. తమిళనాడుప్రజల మనసుల్లో ఎలా ఆయన నిలిచిఉన్నారో ఆయన్ను ఎలా గౌరవిస్తున్నారో ఈ ఉదాహరణ చాలు అని విజయ్ అన్నారు. విద్యావిధానాలు అమలులో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు.

# పునర్విభజనతో సీట్లు పెరుగుతాయి..

### బిజెపి కుట్ర పన్నుతున్నదని చెప్పడం సిఎం స్థాయికి తగదు
### రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ ఖండన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13:** నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించిన తీరు సరిగా లేదని ఎంపీ, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తప్పుపట్టారు.బిజెపి దక్షిణాది రాష్ట్రాలపై కుట్ర పన్నుతున్నది అని మాట్లాడడం ముఖ్యమంత్రి స్థాయికి తగదు. ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడేటప్పుడు విధివిధానాలు రూపొందించిన తర్వాత దాని లోటుపాట్లను ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ మేరకు గురువారం రాత్రి ఒ ప్రకటన విడుదల చేశారు. దక్షిణాదిలో అన్ని రాష్ట్రాల నాయకులు సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడడన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. దక్షిణాదిలో ఒక్క సీటు కూడా తగ్గదు అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారని పేర్కొన్నారు. వచ్చే సంవత్సరం తమిళనాడులో శాసనసభ ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల్లో ప్రజల దృష్టి మళ్లించి లబ్ది పొందాలని దురాలోచనతోనే తమిళనాడు సిఎండిలిమిటేషన్ తెరమీదికి తీసుకొచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.డీఎంకే పార్టీ పైన ముఖ్యమంత్రి స్టాలిన్ పైన అవినీతి ఆరోపణలు వచ్చాయని, గతంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని తెలిపారు.కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా కూడా ప్రో రేటా అనుగుణంగా ఒకవేళ పునర్విభజన జరిగితే సీట్ల సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గదు అని స్పష్టం చేశారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి హోదాలో స్టాలిన్ విఫలమయ్యారని, అవినీతికి తెర లేపారు కాబట్టి తమిళనాడు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిజెపిని ఆదరిస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజల్లో అసంతృప్తి, అసహనం, ఆగ్రహం పెరిగింది. దానిని కప్పిపుచ్చుకోవడానికి, కాలం వెళ్లబుచ్చడానికి చేస్తున్న ప్రయత్నమన్నారు.. కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న తెలంగాణ పట్ల గాని దక్షిణాదిపట్ల గాని అభివృద్ధి సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.2026లో రాజ్యాంగ సవరణ తరువాత చట్టం రూపొందించింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు పునర్విభజనపై ఎలాంటి ప్రకటన, దానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించలేదని చెప్పారు. దీనిపైన పార్లమెంటులో చర్చ జరుగుతుందనేది మొదటగా ముఖ్యమంత్రి రేవంత్ గ్రహించాలి. లోకసభలో, రాజ్యసభలో విధి విధానాలు రూపొందిస్తున్న సమయంలో తమ అభిప్రాయాలను కాంగ్రెస్ పార్టీ చెప్పవచ్చు కదా అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పడం కాంగ్రెస్ పార్టీ దురదృష్టాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి నాయకత్వంలో ఏర్పాటు వేసేది ప్రభుత్వ కమిటీనా? లేక కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసుకున్న కమిటీనా? ముందు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి తేల్చాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని,అందుకోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది అనేది ముఖ్యమంత్రి తెలుసుకోవాలన్నారు.

# గ్లోబల్ క్రిటికల్ మినరల్ రంగంలో కీలకపాత్ర

### ప్రైవేటు రంగాన్ని భాగస్వామ్యం చేసేందుకు పాలసీలు, సంస్కరణలు తీసుకొచ్చాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** దేశంలో అత్యంత వేగంగా పరుగులు పెడుతున్న రంగంగా గనులశాఖ ముందుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర గనుల శాఖ అద్భుత ప్రదర్శన కనబర్చిందని అన్నారు. గురువారం గోవాలో కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఎక్స్‌ప్లొరేషన్ లైసెన్స్ విధానం తీసుకురావడం, క్రిటికల్ మినరల్స్ కోసం అతిపెద్ద వేలం నిర్వహించడం ద్వారా మైనింగ్ రంగంలో కీలక ఘట్టాన్ని ఆవిష్కరించామని అన్నారు. గ్లోబల్ క్రిటికల్ మినరల్ రంగంలో మనం కీలక పాత్ర పోషిస్తున్నామని, అదే సమయంలో గనుల రంగంలో ప్రైవేటు రంగాన్ని భాగస్వామ్యం చేసేందుకు పాలసీలు, సంస్కరణలు తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పాలసీలతో పాటు మైనింగ్ రంగంలో నాణ్యత, పారదర్శకత తీసుకొచ్చామని, సమీప భవిష్యత్తులో దేశంలోని మైనింగ్ రంగాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు మరింతగా కృషి చేస్తున్నామన్నారు. అందుకే దేశవ్యాప్తంగా ఖనిజాల అన్వేషణ చేపట్టడమే కాకుండా వివిధ దేశాల సహకారం కూడా తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, లెడ్, జింక్, డైమండ్, గోల్డ్, కాపర్, వెనేడియం వంటి క్రిటికల్ మినరల్స్ అన్వేషణ కోసం ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో 13 బ్లాకుల వేలం ప్రారంభించాం. వేలం ద్వారా పొందిన ఎక్స్ ప్లొరేషన్ లైసెన్స్ ద్వారా ప్రైవేటు కంపెనీలు కూడా దాదాపు వెయ్యి చదరపు కి.మీ. వరకు ఖనిజాల అన్వేషణ చేపట్టే అవకాశం ఉంటుందన్నారు.

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి

### విదేశాంగ మంత్రి జైశంకర్‌కు సిఎం రేవంత్ వినతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13:** రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్‌ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## గవర్నర్ ప్రసంగం అంతా అబద్ధాలే

### దిశ, దశ లేని డాక్యుమెంట్
### అన్ని వర్గాలనూ మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
### అసెంబ్లీలో బిజెపి పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో గవర్నర్‌తో అన్నీ అబద్ధాలే చెప్పించారని బిజెపి పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. గవర్నర్ ప్రసంగంలో డొల్లే ఉందని, ఇది నిరాశపరచిందని చెప్పారు. ప్రభుత్వానికి డైరక్షన్ లేదని, విధివిధానాల రూపకల్పన, స్థిరమైన మార్గాలు లోపించి, పదాల గారడీ చేశారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లోనూ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం ఆయన మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలో దిశ, దశ లేదన్నారు. విజన్ డాక్యుమెంటరీలా ఉండాలి తప్ప గవర్నర్ ప్రసంగ పాఠం అంతా కొటేషన్లకే పరిమితమైందని ఆక్షేపించారు. మాటలకు మాత్రమే స్క్రిప్ట్ అని, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా లేదని చెప్పారు. హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలును పొందుపరచకపోవడం, దాటవేసే ప్రయత్నం చేయడంతో ప్రభుత్వ నిబద్ధత ఏ మాత్రం అనేది అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. సుపరిపాలన, పురోగమనం ఎక్కడా కనిపించడం లేదన్నారు. రూ.1.52 లక్షల కోట్ల అప్పు చేయడంపైనే చిత్తశుద్ధి చూపారని ఆరోపించారు. అలాగే కూల్చివేతలు, బలవంతపు భూసేకరణలో మాత్రం మోడల్‌గా ఉన్నారని ఎద్దేవా చేశారు.



## చీరె కట్టులోనే అందం

### మాంగళ్య షాపింగ్ చైర్మన్ కాసం నమశ్శివాయ

**హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త :** చీర కట్టు లోన స్త్రీ అందాలు అని మాంగళ్య షాపింగ్ మాల్ చైర్మన్ కాసం నమశ్శివాయ అన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ నగరం లో ప్రప్రథమంగా సారీ డాపింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం హైదరాబాద్ వనస్థలిపురం లోని మాంగళ్య షాపింగ్ మాల్ లో చెన్నై నగరానికి చెందిన ప్రముఖ సారీ డాపర్ కవిత ఆధ్వర్యంలో మొదటి సారిగా కార్యక్రమం నిర్వహించారు. చీరె కట్టు ఎలా ఉండాలి ఆ నైపుణ్యం సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరంలోని ఫ్యాషన్ డిజైనర్స్ బ్యూటీ పార్లర్ ప్రముఖులు ఎంతో ఆసక్తిగా గమనించి మాంగళ్య యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాంగళ్య షాపింగ్ డైరెక్టర్స్ కాసం శివ, పుల్లూరు అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణపై అసెంబ్లీలో మాల ఎమ్మెల్యేలు గళం వినిపించాలి

### మాల సంఘాల జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య

**హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణలో మాలలు, మాల ఉపకులాలకు జరిగిన అన్యాయంపై మాల సామాజిక వర్గం ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తమ గళం వినిపించాలని మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య కోరారు. జాతికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించక పోతే ఆయా ఎమ్మెల్యేలు జాతి ద్రోహులుగా మిగిలిపోతారన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో చెన్నయ్య మాట్లాడుతూ వర్గీకరణపై షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదిక తప్పుల తడకగా ఉందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వర్గీకరణకు చట్ట బద్దత కల్పించవద్దన్నారు. మంద కృష్ణమాదిగ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్ రెడ్డి బిల్లుకు చట్టబద్దత తీసుకువస్తే రాష్ట్రం అగ్ని గుండంలా మారుతుందన్నారు. మంద కృష్ణ మాదిగ బీజేపీతో అంటగాగుతూ ముఖ్యమంత్రిని బెదిరించే స్థితికి వచ్చారన్నారు. సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధంగా ఎంపరికల్ డేటా లేకుండా, కులాల వారిగా, గ్రూపుల వారీగా విభజించిన వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న చెన్నయ్య, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, తదితరులు

## ప్రజావాణికి 110 వారాలు..

### ఇప్పటి వరకు 92,072 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 13, ప్రభాతవార్త :** ప్రజావాణీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరగిందని, సీఎం ప్రజావాణీ సక్సెస్ రేటు 66శాతం ఉందని, మూలాలకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.జీ.చిన్నారెడ్డి అన్నారు. ఎం సీ ఆర్ హెచ్ ఆర్ డీ లో సిటీజన్ సెంట్రిక్ గవర్నెన్స్ ది రోల్ ఆఫ్ ప్రజావాణీ అండ్ ప్రజా పాలన ఇన్ తెలంగాణా అనే అంశంపై సింపోసియం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా కమీషనర్ రంగనాథ్, ప్రజావాణీ స్టేట్ నోడల్ ఆఫీసర్ దివ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే సమస్యల మూలాలకు వెళ్లి ఆ సమస్య పరిష్కారం కోసం చిత్త శుద్దితో కృషి చేస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందన్నారు. సీఎం ప్రజావాణీలో ఇదే తరహా పద్దతిని తాము అనుసరిస్తున్నామని చిన్నారెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజావాణీకి ప్రతి మంగళవారం ,శుక్రవారం నిర్వహించే ప్రజావాణీ లో ఇప్పటి వరకు 110వారాలు పూర్తి చేసుకుందని, ఇప్పటి వరకు 92,072దరఖాస్తులు వచ్చాయన్నారు.

## యుద్ధభూమిలో పుతిన్ పర్యటన

### మరోవైపు శాంతిచర్చల కోసం మాస్కోకు అమెరికా ప్రతినిధి బృందం



**మాస్కో, మార్చి 13:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ తొలిసారి యుద్ధభూమిలో పర్యటించారు. పశ్చిమరష్యాలోని కర్స్క్‌లో ఆయన ఆకస్మిక పర్యటనచేసారు. ఈ ప్రాంతంలోని కొంతభూభాగం ఉక్రెయిన్ దళాలు స్వాధీనంచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోపుతిన్‌పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. కర్స్క్‌లోని రష్యాదళాల కంట్రోల్ సెంటర్‌కు అధ్యక్షుడు వెళ్లారు. ఆయన మిలిటరీ దుస్తుల్లో ఉన్న దృశ్యాలు మీడియాలో ప్రసారం అయ్యాయి. యుద్ధభూమిలోని పరిస్థితులను రష్యన్‌జనరల్ స్టాఫ్ హెడ్ వలేరీ జెరసిమోవ్ పుతిన్‌కు వివరించారు. కొంతమంది ఉక్రెయిన్‌సేనలు తమకు లొంగిపోయినట్లు తెలిపారు. వీలైనంత సత్వరమే ఈప్రాంతంనుంచి క్యీవ్‌దళాలను తరిమికొట్టాలని పుతిన్ ఆదేశించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే యుద్ధంలో 30 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అంగీకరించారు. ఈ ప్రతిపాదనపై చర్చించేందుకు అమెరికా ప్రతినిధులు రష్యా బయలుదేరారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వైట్‌హౌస్‌వద్ద మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇపుడు రష్యాను ఒప్పించడంలో అమెరికా బృందాలు ఎంతవరకూ సఫలీకృతులవుతారన్నది తెలియాల్సి ఉంది.

## దక్షిణాది రాష్ట్రాల జెఎసి సమావేశానికి బిఆర్‌ఎస్‌కు ఆహ్వానం.. హాజరవుతామన్న కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13:** మార్చి 22న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తలపెట్టిన దక్షిణాది జెఏసీ సమావేశానికి బిఆర్‌ఎస్ పార్టీని తమిళనాడు ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు అక్కడి మున్సిపల్ శాఖ మంత్రి నెహ్రూ,డిఎంకె ఎంపీ ఇలంగో గురువారం హైదరాబాద్ వచ్చి బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసి ఆహ్వానించారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై అందరం కలిసి పోరాడుదామని ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. 22న జరిగే సమావేశానికి హాజరవుతామని,సమిష్టిగా పోరాడితే దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు.

## 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండినా పట్టింపులేదా?

### అసెంబ్లీలో తక్షణమే రైతు సమస్యలపై చర్చించండి
### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 56 లక్షల ఎకరాల్లో వరి, 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేసినప్పటికీ ఆయా పంటలకు తగిన సమయంలో నీటిని వదలకపోవడం వల్ల ఇప్పటికే దాదాపు 10 లక్షల ఎకరాల మేరకు పంట ఎండిపోయినట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. ప్రధానంగా ఆయకట్టు చివరి పంట లకు నీళ్లందక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, అయినా ప్రభుత్వ యంత్రాంగం రైతులను ఆదుకునేందుకు, పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరంగా ఉందన్నారు. వాస్తవానికి ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు నిండిపోయాయి. యాసంగి పంటలు వేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. యాసంగిలో ఏ ప్రాంతంలో ఏ పంట వేయాలనే అంశానికి సంబంధించి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను కూడా వ్యవసాయ శాఖ అమలు చేయలేదన్నారు. మరో నెల రోజుల్లో పంటలు కోతకు రాబోతున్న తరుణంలో పొలాలకు నీరందక పోవడంవల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని, చెరువుల్లో నీరు తగ్గడంతో భూగర్భ జలాలు పడిపోయి బావులు, బోర్ల కింద పంటలన్నీ ఎండి నేలరాలుతున్నాయన్నారు. ఎండిపోతున్న పంటలను రక్షించడానికి రైతులు ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రను వీడకపోవడం క్షమించరాని చర్య అని, పంటలు ఎండిపోయి పశువులకు మేపు కుంటున్నా, ఎండిన పంటను తగలబెడుతున్నా వ్యవసాయశాఖ మేల్కోకపోవడం, రైతుల పెట్టుబడి నష్టాన్ని గుర్తించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. తక్షణమే రాష్ట్ర రైతాంగం పడుతున్న ఇబ్బందులపై అసెంబ్లీలో చర్చించాలి. అసెంబ్లీ సాక్షిగా రైతులను ఆదుకునేందుకు ప్రకటన చేయాలి. మరింత నష్టం జరగకుండా వెంటనే ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని బండి సంజయ్‌కుమార్ అన్నారు.



గురువారం తెలంగాణ మాజీమంత్రి జనార్దన్‌రెడ్డి ఎపి సిఎం చంద్రబాబుతో భేటీ అయిన దృశ్యం

## రాజ్యాంగ రక్షణకు మరో పోరాటం చేయాల్సిందే

### గిరిజన శక్తి రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు



అభివాదం చేస్తున్న ఎంపి బలరాంనాయక్, మాజీ ఎంపి రవీందర్‌నాయక్, రాములు నాయక్, వెంకటేశ్ చౌహాన్ తదితరులు

**హైదరాబాద్, మార్చి 13,ప్రభావార్త:** రాజ్యాంగ పరిరక్షణకై మరోపోరాటం చేయాల్సిన అవసరం, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునే బాధ్యత పౌర సమాజంపై ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గిరిజన శక్తి అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్ ఆధ్వర్యంలో 'కేంద్ర ప్రభుత్వ విధానాలు..ప్రమాదంలో రాజ్యాంగం- సంక్షోభంలో ప్రజాస్వామ్యం' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి మహబూబాద్ ఎంపి బలరాం నాయక్, మాజీ ఎంపి రవీందర్‌నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకొచ్చి సుమారు 800 మందిని రైతులను పొట్టన పెట్టుకుందన్నారు. అలాగే జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి పేదలను చదువుకు దూరం చేసిందని విమర్శించారు. స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటిన ఇంకా దేశవ్యాప్తంగా దళిత ముస్లిం సమాజాపై ఏదో ఒక రకంగా దాడులు, వివక్షత, అణిచివేతను బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తుందని మండిపడ్డారు. అలాగే ప్రశ్నించే వారిని అర్బన్ నక్సలైట్ అనే ముద్ర వేసి పిడి యాక్ట్ లాంటి కేసులు పెట్టి ఆగొంతులను అణిచివేస్తుందన్నారు. అదేవిధంగా "డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలని కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ఈరకంగా రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలను రౌండ్ టేబుల్ సమావేశంలోని వక్తులందరూ ఐక్య కంఠంతో వ్యతిరేకించారు.

# సామాజిక న్యాయానికి కేరాఫ్ కాంగ్రెస్

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త:** సామాజిక న్యాయానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం రాత్రి గాంధీభవన్‌లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్‌లతో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి మహిళను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేసిందని తెలి పారు. 2014లో బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిరంకుశంగా అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్ సభ్యత్వం రద్దు చేశారని గుర్తుచేసుకున్నారు. గత అసెంబ్లీలో కాంగ్రెస్ ఇప్పటి డిప్యూటీసిఎం భట్టి విక్రమార్కను సిఎల్‌పి నేతగా అవకాశం ఇస్తే ప్రతిపక్ష హోదా లేకుండా చేశారని ఆరోపించారు. బిఆర్‌ఎస్ హయంలో డిప్యూటీ సిఎంగా ఉన్న రాజయ్యను కేసిఆర్ ప్రభుత్వం తొలగించిందని చరిత్రను వివరించారు. అసెంబ్లీలో దళిత స్పీకర్ పట్ల జగదీష్‌రెడ్డి వ్యవహరించిన తీరు సరికాదని మహేష్ అభిప్రాయపడ్డారు. దళితుల పట్ల బిఆర్‌ఎస్ నేతలు వ్యవహరిస్తున్నా తీరును ప్రజలు గమనించాలని అన్నారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుంటే ప్రతిపక్ష బిఆర్‌ఎస్ నేతలు బలహీన వర్గాలను కించ పరుస్తోందని ఆవేదన చెందారు. యేడాది కాంగ్రెస్ పాలనపై చర్చకు మేము సిద్దం బిఆర్‌ఎస్ నేతలు సిద్ధమా?అని సవాల్ విసిరారు. దేశ చరిత్రలో తక్కువ సమయంలో రికార్డ్ స్థాయిలో దోచుకుంది కేసిఆర్ కుటుంబం అని ఆరోపించారు. అసెంబ్లీలో ఉన్నత స్థానంలో దళితుడికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తూ స్పీకర్ పదవిస్తే, ఆ స్పీకర్‌ను కించపరిచేలా బిఆర్‌ఎస్ నేతలు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు బడుగు బలహీన వర్గా లకు రాజకీయంగా సమ న్యాయం జరగాలని రాష్ట్రంలో కులగణనను విజయ వంతంగా పూర్తి చేసి దేశానికే స్ఫూర్తిగా నిలిచామని ఆయన అన్నారు. కుల సర్వే గురించి కేటీఆర్, హరీశ్ రావుకు మాట్లాడే అర్హత లేదని విమర్శించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుంటే ప్రతిపక్ష బీఆర్‌ఎస్ బడుగు బలహీన వర్గాలకు కించపరుస్తోంది. బిసిలకు రిజర్వేషన్ల ఎస్సీ వర్గీకరణ పై చట్ట సభల్లో తీర్మానంచేసి కేంద్రానికి పంపబోతున్నాం . 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం తెలంగాణ బిజెపి నేతలు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ అందించడమే కాకుండా, మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తోందని తెలిపారు. దేశ వ్యాప్తంగా జనగణన తో పాటు కుల గణన చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేసిఆర్ పాలనలో వారి కుటుంబానికి తప్ప ఎవరికి ఉద్యోగాలు రాలేదు అని గతాన్ని మననం చేసుకున్నారు.

## నాగం గారూ.. ఎలా ఉన్నారు?

### తెలంగాణ మాజీమంత్రి జనార్దన్‌రెడ్డికి ఎపి సిఎం చంద్రబాబు ఆత్మీయ పలకరింపు

**విజయవాడ, మార్చి 13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి ఎపి సిఎం చంద్రబాబు నాయుడును అసెంబ్లీలో కలిశారు. చాలాకాలం తరువాత తనను కలిసిన నాగంను సిఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. నాగం గారూ...ఎలాఉన్నారు.. ఆరోగ్యం ఎలాఉంది.. చాలా రోజులు అయ్యింది కలిసి అంటూ పలకరించారు. పిల్లలు ఏం చేస్తున్నారు అని ఆరా తీశారు. నాగం కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్న చంద్రబాబు.. ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయనకు సూచించారు.

ఓబులాపురం మైనింగ్ అంశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం నేతలు చేసిన ఉద్యమాలపై నాడు కేసులు నమోదు అయ్యాయి. ఆ కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం జనార్ధన్ రెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి అసెంబ్లీలోని సిఎం ఛాంబర్‌లో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆనాటి కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు పాత ఘటనలను గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడుచేసిన ప్రజా పోరాటాలను గురించి చర్చించుకున్నారు.

నాగం ఫైర్ బ్రాండ్‌గా ఉండేవారని.. పార్టీ ఆదేశిస్తే దూసుకుపోయేవాళ్లని ఈ సందర్భంగా సిఎం అన్నారు. ఎంతో ఎమోషన్‌గా ఉండేవారంటూ నాటి ఘటనలను ప్రస్తావించారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నాగం ఈ వ్యాఖ్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి.. తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలనేదే తన అభిమతమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# ఎన్టీఆర్ సాంగ్‌కు ఫరియా అబ్దుల్లా స్టెప్పులు

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రీసెంట్‌గా దేవర సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేసిన సినిమా దేవర. దేవర సినిమా రిలీజ్ అయిన తర్వాత ఫ్యాన్స్ ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. ఇక ఇప్పుడు ప్రశాంత్ నీల్‌తో సినిమా, బాలీవుడ్ మూవీ వార్ 2లతో బిజీగా ఉన్నారు తారక్ మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ గురించి, ఆయన క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నటనలో ఎన్టీఆర్‌ను బీట్ చేసే వారు లేరు. ఎలాంటి పాత్ర అయినా యిట్టె ఒదిగిపోయి నటిస్తారు తారక్. అలాగే ఎన్టీఆర్ డాన్స్




గురించి ఎంత చెప్పినా తక్కువే.. ఇండియాలో ఉన్న బెస్ట్ డాన్సర్స్‌లో తారక్ ఒకరు. ఇటీవలే ఎన్టీఆర్ దేవర సినిమాతో భారీ హిట్ అందుకున్నాడు. అంతకుముందు ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో పాన్ ఇండియా హిట్ అందుకున్నాడు ఎన్టీఆర్. అలాగే ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నాడు. ముఖ్యంగా తారక్‌కు జపాన్‌లో ఎంతో మంది అభిమానులు ఉన్నారు. ఇక ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత వచ్చిన దేవర సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా కూడా ప్రేక్షకులను మెప్పించింది. అనిరుద్ సంగీతం అందించిన ఈ సినిమాలోని పాటలన్ని సూపర్ హిట్ అయ్యాయి. ముఖ్యంగా చుట్టమల్లే సాంగ్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. ఎక్కడ చూసిన ఈ పాటే వినిపిస్తుంది. అలాగే ఈ సినిమాలో మరోసాంగ్ కూడా సూపర్ హిట్ అయ్యింది. అదే దావూది సాంగ్. ఈ సాంగ్‌లో తారక్ అదిరిపోయే స్టెప్పులతో మతిపోగొట్టారు. అయితే ఈ సాంగ్‌ను కూడా చాలా మంది రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్‌చేశారు. దావూదిసాంగ్‌కు తాజాగా జాతిరత్నాలు బ్యూటీ ఫరియాఅబ్దుల్లా స్టెప్పులేసి వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# ‘గద్దర్’ ఫిల్మ్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ‘గద్దర్’ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ అవార్డుల ప్రక్రియ కోసం విధి విధానాలను ఖరారు చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో ఇవ్వని నంది పురస్కారాల స్థానంలో ఇక ప్రతియేటా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ పేరిట పురస్కారాలు ఇవ్వనున్నారు. మార్చి 13 నుంచి ఈ అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రభుత్వం పేర్కొంది. అయితే, ఈసారి పురస్కారాల ప్రదానోత్సవం ఉగాదికి కొంచెం అటు ఇటు కావచ్చని.. వచ్చే ఏడాది నుంచి ఉగాది రోజునే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2013 నుంచి గత ప్రభుత్వం సినిమా అవార్డులు ఇవ్వనందున వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని ఒక్కో ఏడాదికి ఒక్కో ఉత్తమ చిత్రానికి పురస్కారం ఇవ్వనున్నారు.



2024వ సంవత్సరానికి నటీనటులు సాంకేతిక నిపుణుల వ్యక్తిగత అవార్డులతో పాటు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, బాలల చిత్రం, జాతీయ సమైక్యత చిత్రం, పర్యావరణం, చారిత్రక సంపద తదితర విభాగాల సినిమాలకు గద్దర్ అవార్డులు ఇవ్వనున్నారు. అలాగే యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు తొలి ఫీచర్ ఫిల్మ్, సోషల్ ఎఫెక్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్ విభాగాల్లోను పురస్కారాలు నగదు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు రాసే ఫిల్మ్ జర్నలిస్టులకు కూడా అవార్డులు ఇస్తామని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు.



# ‘కాలమేగా కరిగింది’ నుంచి లిరికల్ సాంగ్

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా “కాలమేగా కరిగింది”. ఈ సినిమాను సింగార క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. సింగార మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన “కాలమేగా కరిగింది” సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి తను జతగా.. పాటను విడుదల చేశారు. తను జతగా.. పాటను మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ బ్యూటిఫుల్ ట్యూన్ తో కంపోజ్ చేయగా...శరత్ చంద్ర తిరునగరి డెప్త్ ఉన్న లిరిక్స్ రాశారు. కృష్ణ తేజస్వి ఆకట్టుకునేలా పాడారు. తను జతగా.. పాట ఎలా ఉందో చూస్తే తను జతగా లేని కథలో, ఈ ఒంటరి పరుగెక్కడికో, తను నేరుగ తాకే సడిలో, ఈ తుంటరి స్మృతి లెక్కడివో.. అంటూ ఎమోషనల్ లవ్ సాంగ్‌గా సాగుతుందీ పాట. నటీనటులు: వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార, తదితరులు టెక్నికల్ టీమ్: రచన– దర్శకత్వం: సింగార మోహన్ ప్రొడ్యూసర్: మరే శివశంకర్, బ్యానర్: సింగార క్రియేటివ్ వర్క్స్,డీవోపీ వినీత్ పబ్బతి.

# కాలేజ్ రోజుల్లో తనకు ఎన్నో లవ్ ప్రపోజల్స్

టాలీవుడ్ హీరో నాగ చైతన్య, హీరోయిన్ శోభితా ధూళిపాళ ఎప్పట్నుంచో ప్రేమలో ఉన్నారని వార్తలొచ్చాయి. కానీ అప్పుడు మాత్రం తమ మధ్య ఎలాంటి బంధం లేదని చెప్తూ తమ ప్రేమను రహస్యంగానే ఉంచారు. మొత్తానికి గతేడాది డిసెంబర్‌లో ఈ ప్రేమికులు ఇరు కుటుంబాలను ఒప్పించి, పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకుని ఒకటైన విషయం తెలిసిందే. నాగ చైతన్య శోభిత కంటే ముందు సినీ తార సమంతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కానీ వ్యక్తిగత మనస్పర్థల వల్ల పరస్పర అంగీకారంతో, సమంతలు విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకున్న తర్వాత నుంచి చైతన్య, శోభితతో ప్రేమలో ఉన్నాడు. అయితే శోభిత, చైతన్య కంటే ముందు ఓ వ్యక్తిని ప్రేమించిందట. ఈ విషయాన్ని స్వయంగా శోభితానే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. తన స్కూల్ డేస్‌లో శోభిత ఓ అబ్బాయిని ఇష్టపడిందట. కానీ ఆ అబ్బాయి మాత్రం అసలు శోభిత వైపే చూసేవాడు కాదట. అతని బిహేవియర్ చూసి తనకు చాలా బాధేసేదని చెప్పిన శోభిత, అతని చూపు తన వైపు తిప్పుకునేందుకు స్కూల్‌లో వ్యాస రచన లాంటి పోటీలపై ఫోకస్ చేశానని తెలిపింది. ఆ పోటీల్లో టాపర్‌గా నిలిస్తే అయినా ఆ అబ్బాయి తన వైపు చూస్తాడనుకుని ఆశతో శోభిత వాటిపై ఫోకస్ పెట్టిందట. అలా వాటిపై ఫోకస్ చేసే టైమ్‌లో అతని గురించి పట్టించుకోవడం పూర్తిగా మానేశానని, క్రమంగా తన మెచ్యూరిటీ లెవెల్స్ పెరిగాయని శోభిత తెలిపింది. కాలేజ్ రోజుల్లో తనకు ఎన్నో లవ్ ప్రపోజల్స్ వచ్చాయని చెప్పిన శోభిత, తాను కూడా కొన్ని లెటర్స్ రాశానని చెప్పింది. అయితే అబ్బాయిల విషయంలో తన అభిరుచి అసలు బావుండేది కాదని చెప్పిన శోభిత మొత్తానికి అక్కినేని రాకుమారుడైన నాగ చైతన్యను పెళ్లాడి తన టేస్ట్ బెస్ట్ అని ప్రూవ్ చేసుకుంది. గతంలో మేజర్, గూఢచారి, కల్కి సినిమాల్లో మెప్పించిన శోభితా బాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. ప్రస్తుతం శోభిత గూఢచారి2లో నటిస్తోంది.



ఇషితా రాజ్ నయా లుక్



# ఏప్రిల్ 10 ‘జాక్’

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో ‘జాక్ కొంచెం క్రాక్’ అనే చిత్రాన్ని చేస్తున్నారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. సిద్ధు, భాస్కర్‌ల క్రేజీ కాంబోకి తగ్గట్టుగానే జాక్ సినిమా ఉండబోతోందని టీజర్, పాటలు చూస్తేనే అర్థం అవుతోంది. ఈ సినిమాలో సిద్ధు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ప్రస్తుతం జాక్ సినిమాకు సంబంధించిన ఓ అప్డేట్‌ను మేకర్లు ప్రకటించారు. సౌత్‌లో సామ్ సీఎస్‌కి సంగీత దర్శకుడిగా ఉన్న డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాంటి క్రేజీ యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ శామ్ సీఎస్ ఈ జాక్ చిత్రానికి నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. రీసెంట్‌గా పుష్ప 2, సుడల్ 2లో శామ్ సీఎస్ అందించిన ఆర్‌ఆర్ అందరినీ మెప్పించిన సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్స్‌తో దూసుకు పోతోన్న శామ్ సీఎస్ ఇక జాక్ సినిమాలో సిద్ధుని ఏ రేంజ్‌లో ఎలివేట్ చేస్తారా? అని ఫ్యాన్స్ అంతా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి అచ్చు రాజమణి పాటలు అందిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్ సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. ఇంకా ఈ మూవీ రిలీజ్ అయ్యేందుకు దాదాపుగా 30 రోజులున్నాయి. ప్రస్తుతం మేకర్లు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు.ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మిస్తోంది. షూటింగ్ దాదాపు పూర్తికానుంది. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏప్రిల్ 10న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కానుంది.



# సంతానం కోసం ‘కత్రిన’ పూజలు

సెలబ్రిటీల ఆలయాల సందర్శన ఎల్లవేళలా ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటీవల హైదరాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయంలో ప్రత్యక్షమై బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ఆశ్చర్యపరిచింది. తెలంగాణలో పలు దేవాలయాల్లో గ్లోబల్ ఐకన్ ప్రియాంక పూజలు ఆచరించింది. గత వారం, నటి కం పార్లమెంటు సభ్యురాలు కంగనా రనౌత్ ఉడిపి దక్షిణ కన్నడలోని కాపు మరియమ్మ ఆలయం, కటీలు శ్రీదుర్గాపరమేశ్వరి ఆలయం సహా పలు దేవాలయాలను సందర్శించారు. గత నెలలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా కత్రినా కైఫ్ త్రివేణి సంగమంలో తన అత్తగారు వీణా కౌశల్‌తో కలిసి పవిత్ర స్నానం చేసింది. స్టార్ హీరోయిన్ పవిత్ర ఆచారాలలో తరించింది. పరమార్థ నికేతన్ ఆశ్రమం అధ్యక్షుడు స్వామి చిదానంద సరస్వతి, సాధ్వి భగవతి సరస్వతితో దైవాచారాల గురించి ముచ్చట్లాడుతూ కనిపించింది. కత్రినా కైఫ్ కర్ణాటక దక్షిణ కన్నడ జిల్లాలోని ప్రసిద్ధ కుక్కే సుబ్రహ్మణ్య ఆలయాన్ని కూడా సందర్శించారు. పవిత్ర సర్ప సంస్కార కర్మలో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించారు. కుక్కే సుబ్రహ్మణ్య ఆలయంలో పూజలు నిర్వహించేప్పుడు కత్రినా ముసుగు ధరించి, దుపట్టతో తల కప్పుకుని కనిపించింది. కుక్కే సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రాసస్థం ఎంతో గొప్పది. 5,000 సంవత్సరాల నాటి పురాతన ఆలయమిది. ఇక్కడ భక్తులు నాగ దోషాన్ని (సర్ప సంబంధిత బాధలు) తొలగించడానికి ఆచారాలు నిర్వహిస్తారు. వివాహం, ప్రసవంలో అడ్డంకులు వంటి వాటికి పరిహారం లభిస్తుంది. కర్ణాటకలో పలు ఆలయాలను సందర్శించేందుకు బాలీవుడ్ ప్రముఖులు ఎప్పుడూ ఆసక్తిగా ఉంటారు. కత్రిన కైఫ్ విక్కీ కౌశల్ జంట ప్రేమ వివాహం గురించి తెలిసిందే. విక్కీ, కత్రిన ఇద్దరూ బాలీవుడ్ లో కెరీర్ పరంగా చాలా బిజీగా ఉన్నారు. పెళ్లి తర్వాత కూడా ఈ జంట క్షణం తీరిక లేని షెడ్యూళ్లతో బిజీ. కొంత విలువైన సమయం కేటాయించి ఇప్పుడు కత్రిన ఆలయాలను సందర్శిస్తోంది. సంతాన ప్రాప్తి కోసమే కుక్కే సుబ్రమణ్య స్వామిని సందర్శించిందని అభిమానులు భావిస్తున్నారు. పవిత్రమైన పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆలయ ధర్మకర్తలకు కత్రినా తన కృతజ్ఞతలు తెలిపింది. ఈసారి నేను ఇక్కడికి రాగలిగినందుకు చాలా అదృష్టవంతురాలిని. నిజంగా సంతోషంగా కృతజ్ఞతతో ఉన్నాను. నేను స్వామి చిదానంద సరస్వతిని కలిశాను. వారి ఆశీర్వాదాలు తీసుకున్నాను.. అని అన్నారు. కత్రినా కుక్కే సుబ్రహ్మణ్య ఆలయాన్ని సందర్శించడం అభిమానులలో, భక్తులలో ఉత్సుకతను రేకెత్తించింది. ఆమె ఆలయంలో ప్రార్థనలు చేస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దక్షిణ కన్నడలోని ఇతర ప్రసిద్ధ దేవాల యాలను కత్రిన సందర్శి స్తుందో లేదో అనే దానిపై ఇప్పటికి అస్పష్టంగా ఉంది.



# రాధిక జార్జియస్ లుక్

టాలీవుడ్ క్రేజియస్ట్ హీరోయిన్ నేహా శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ‘మెహబూబా’ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ భామ తన ఫస్ట్ సినిమాతో ఒకే ఒకే అనిపించుకుంది. ఆ తర్వాత ‘డీజే టిల్లు’ మూవీతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డసరసన రాధిక పాత్రలో నటించి మెప్పించింది. అంతేకాకుండా తన నటనతో అందరినీ మంత్ర ముగ్ధులను చేసింది. ఇప్పటికీ ఈ బ్యూటీని రాధిక అనే అంటారనడంలో ఏమాత్రం సందేహం లేదు. అలాగే రీసెంట్‌గా వచ్చిన ‘టిల్లు స్క్వేర్’ మూవీలో క్లైమాక్స్ సీన్‌లో కనిపించి అలరించింది. దీంతో ఈ భామకు వరుస ఆఫర్లు క్యూ కడుతున్నాయి. కానీ అవి అనుకున్నంతగా హిట్ అయితే కాలేదు. దీంతో సోషల్ మీడియాలో నిత్యం యాక్టీవ్‌గా ఉంటూ లేటెస్ట్ ఫొటో షూట్స్, వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా నేహా శెట్టి తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో గ్రీన్ కలర్ డ్రెస్ వేసుకుని అచ్చం మహారాణిలా రెడీ అయింది. అయితే ఆ ఫొటోస్‌ను షేర్ చేస్తూ.. ‘మళ్ళీ చూడదగ్గ ఇష్టమైన లుక్’ అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పిక్స్ కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు నిన్ను ఇలా టిల్లు అన్న చూస్తే నీకు దబిడి దిబిడే అంటూ ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ ముద్దుగుమ్మ పోస్ట్ పై మీరు ఓ లుక్ వేసేయండి.



# ‘కోర్ట్’ బిగ్ సక్సెస్‌: ఆడియన్స్‌కి థాంక్స్

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ అలానే ప్రేమలో పాట కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ప్రశంసలు అందుకున్నాయి. ప్రిమియర్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రం మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాతలు ప్రశాంతి తిపిర్నేని, దీప్తి గంటా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **దీప్తి కోర్టు జర్నీ ఎలా స్టార్ట్ అయింది?** నాని, ప్రశాంతి స్క్రిప్ట్ విని ఒకే చేశారు. నేను ఆన్సెట్ ప్రొడ్యూసర్‌గా జాయిన్ అయ్యాను. నేను రోజు సెట్స్‌లో వుండేదాన్ని. నాని, ప్రశాంతి నాకు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. **కథ విన్నాక మీకు ఎలా అనిపించింది?** నేను స్క్రిప్ట్ మొత్తం చదివాను. డైరెక్టర్ జగదీష్ చాలా బాగా రాసుకున్నాడు. చాలా లేయర్స్ వున్నాయి. అన్నీ బాగా కనెక్ట్ చేసుకున్నాడు. స్క్రీన్ ప్లే చాలా టైట్‌గా ఉంటుంది. కథ నాకు చాలా నచ్చింది. **ప్రశాంతి వాల్ పోస్టర్ సినిమాలో కథ ఒకే అవ్వడం ఎలా వుంటుంది?** నాని, నేను ఇద్దరం కథ వింటాం. అయితే మా నమ్మకం అంతా నాని జడ్జిమెంట్ మీరే వుంటుంది. ఆన పెద్దగా లెక్కలేమీ వేయరు. ఒక కథ థియేటర్లో చూడాలనిపించేలా వుంటే ఒకే చేస్తారు. **ప్రశాంతి ప్రియర్స్‌కి ఎలాంటి రెస్పాన్స్ వస్తోంది?** ప్రిమియర్స్‌కి యునానిమస్‌గా ఎక్స్ లెంట్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ అఫ్ చూసి వావ్ అన్నారు. సెకండ్ హాఫ్ కోసం ఈగర్‌గా వెయిట్ చేశారు. సెకండ్ హాఫ్‌లోని హైలెట్స్ కూడా ఆడియన్స్‌కి చాలా నచ్చాయి. రెస్పాన్స్ చాలా బావుంది. మేము అనుకున్న దాని కంటే అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇలాంటి జోనర్ సినిమాని ఆడియన్స్ ఆదరించి బిగ్ సక్సెస్ చేయడం చాలా ఆనందంగా అనిపిస్తోంది. ఈ సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్నాం. ప్రిమియర్స్‌కి కొందరు లాయర్స్ కూడా వచ్చారు. వారికి చాలా నచ్చింది. ఒక కోర్ట్ రూమ్ డ్రామాని ఇంత నేచురల్ ప్రెజెంట్ చేయడం ఇంతముందు చూడలేదని చెప్పారు. ఇది మాకు మంచి కాంప్లిమెంట్. **దీప్తి మీకు ఇందులో నచ్చిన పాయింట్స్ ఏమిటి?** చాలా పాయింట్స్‌వున్నాయి. రోహిణి క్యారెక్టర్‌తో వచ్చే ఓ సీన్ చాలా నచ్చింది. అలాగే మంగపతి క్యారెక్టర్‌లో శివాజీ అద్భుతంగా చేశారు. ప్రతి ఇంట్లో అలాంటి ఓ క్యారెక్టర్ వుంటుంది. **డైరెక్టర్ జగదీశ్ గురించి?** డైరెక్టర్ జగదీశ్ ఈ సినిమాని చాలా రీసెర్చ్ చేసి రాశాడు. అందుకే సినిమా చాలా నేచురల్‌గా వచ్చింది. పోక్సో చట్టం గురించి ఆయన చాలా డీటెయిల్ ప్రెజెంట్ చేశాడు. **హిట్ 3 స్టేక్స్ చాలా పెద్దవి.. కానీ నాని కోర్టు నచ్చకపోతే హిట్ 3 చూడొద్దని చెప్పడం ఎలా అనిపించింది?** మాకు షాకే. నేను ప్రశాంతి డైరెక్టర్ శైలేష్ వంక చూశాం. (నవ్వుతూ) తనకి నమ్మకం వుంది కాబట్టే ఆ మాటని కాన్ఫిడెంట్‌గా చెప్పారు. **ఈ సినిమా కోసం ఎక్కడ ఎక్కువ స్పెండ్ చేశారు?** సెట్స్ పరంగా ఎక్కువ స్పెండ్ చేయలేదు కానీ ఈ కథకు మంచి యాక్టర్స్ కావాలి. ఆ విషయంలో రాజీ పడలేదు. ప్రియదర్శితో పాటు రోహిణీ, సాయి కుమార్, శివాజీ, హర్ష వర్ధన్, ఇలా మంచి యాక్టర్స్ వున్నారు. రోషన్ శ్రీదేవి కూడా వారి పాత్రలకు పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యారు.



# రంగుల బాంబులతో సంబరం

హోలీ అంటేనే ఆనందాల వేడుక. ఈ రంగులకేళీని మరింత సంబరంగా చేసుకోవాలా అయితే ఈ బాంబులు మీ దగ్గర ఉండాల్సిందే.



**గిఫ్ట్ కాదు..** పండుగేదైనా గిఫ్ట్ ఇచ్చిపుచ్చుకోవడం రివాజు. హోలీని మాత్రం ఎందుకు వదలాలి? చక్కగా ఈ కలర్ పాప్ బాక్సుని ఇచ్చేయండి. పైనున్న కవర్ అలా చించారో లేదో.. రంగులతో కూడిన బాక్సులు గాల్లోకి ఎగురుతాయి. అంతేనా రంగంతా తెరిచినవారిపై పడుతుంది. గిఫ్ట్ తెరిసినవాళ్లు ఆశ్చర్యంలో మునగడం ఖాయం. సరదాగా ప్రయత్నించండి.

**ఎంతసేపైనా ఆడుకోవచ్చు...** మనం ఆడినా ఆడకపోయినా పిల్లలకు సరదాగా ఉంటుం దని కొన్ని రంగులిచ్చి మరీ హోలీ ఆడిస్తాం. వీళ్లేమో నిమిషాల్లో రంగంతా అయిపోగొట్టి. మళ్లీ కావాలని వసానతరు. మనం మాత్రం ఎంతనీ ఎన్నిసార్లనీ ఇవ్వగలం? అందుకే ఈ కలర్ లేదా గులాల్ బాంబ్‌ని తెచ్చివ్వండి. ఒక వస్త్రంలో రంగు మూటలా చుట్టి ఉంటుంది. వీళ్లు చేయాలినసందల్లా ఎదుటివారి మీదకి ఈ బాంబుని విసరడమే. తగిలిన



చోటల్లా రంగు ముద్ర పడుతుంది. కంగారేం లేదు. దెబ్బ తగలదు సరదాగానూ ఉంటుంది. ఓ రెండు మూడు రంగులు ఇచ్చేస్తే పనివితీరా ఆడుకుంటారు. కొందరికి రంగులంటేనే భయం. ఆడేట ప్పుడు బాగానే ఉంటుంది. త్వరగా వదలవు కదా! అందుకే బాబోయ్ ఆడమనేస్తారు. అలాంటివాళ్లతో ఈ ప్రాంక్ చేయండి. ఏమీ లేదు. ఈ బాంబ్ బాక్సుని చేతిలో పెట్టి, నీకో సర్‌ప్రైజ్ అనేయండి చాలు. ఆతృతగా తెరుసానతరు కదా.. టప్‌మని కలరంతా మీద చిందుతుంది. 'హ్యాపీ హోలీ' అంటూ పరుగెత్తేయండి. సహజ. రంగులతో చేసినవే ఇలా సిద్ధమై వస్తున్నాయి. కాబట్టి, వాటిని ఎంచుకుంటేకంగారు లేకుండా ఆడేసుకోవచ్చు.

# సప్తవర్ణ శోభితమైన రంగేళి హోలీ

**భారతీయులు ఎంతో ఆనందంగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకొనే పండుగలలో హోలీ ఒకటి. ఇది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి లేక మార్చి నెలలో హిందూ క్యాలెండర్ ప్రకారం ఫాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి నాడు జరుపు కొనే పండుగ. దీనికి మరోపేరు కూడకలదు వసంత పౌర్ణిమ, మరియు ఫాల్గుణ పౌర్ణిమ అని కూడ పిలుస్తారు.**

హోలీ సప్తవర్ణ శోభితమైన చక్కని రంగుల పండుగ. చిన్న, పెద్ద తేడా లేకుండా సందడి చేసే వేడుక. అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ. వసంతకాలంలో కొత్త చిగురులకి స్వాగతం పలికే రంగుల రంగేళి హోలి. భారతీయ సాంప్రదాయానికి ప్రత్యేకంగా నిలిచే హోలి. ఆబాల గోపాలం కులమతాలకతీతంగా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ వచ్చిందంటే చాలు బంధువులు, స్నేహితులు ఒకచోట చేరి రంగులు పూసుకుంటూ సందడి చేస్తుంటారు. హోలీ మంటలు వేసి, కోలాటాలాడుతూ, సంప్రదాయ నృత్యాలు చేస్తూ భగవంతుని సేవలో మునిగి తేలడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తుంది. ప్రతి ఏడాది "పాల్గుణ శుద్ధ పౌర్ణమి" రోజున ఈ పండుగను జరుపుకుంటారు. దేశవ్యాప్తంగా వివిధ పేర్లతో వివిధ సంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకుంటారు. స్నేహం, ప్రేమ అనురాగం ఆప్యాయతలకు వేదికగా హోలి సంబరాలు చేసుకుంటారు. హోలిని రకరకాల పేర్లతో పిలుస్తారు. "హోలీ, హోలీకా పూర్ణిమ, మహా పాల్గుణి, రంగేళి" ఇలా వివిధ రకాల పేర్లతో ఈ పండుగని పిలుచుకుంటారు. ఏ పేర్లతో పిలిచినా రంగులతో ఆటపాటలు, సయ్యాటలతో, వసంతానికి స్వాగతం పలికే పండుగ ఈ హోలి.

ఈ పండుగ విశిష్టత గురించి వివిధ రకాల పురాణ గాథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిల్లో ఒక పురాణ గాథను మనం ఇప్పుడు తెలుసుకుందాం. వైష్ణవ పురాణాలను అనుసరించి పూర్వం రాక్షసులకు రాజైన హిరణ్యకశ్యపుడు తనని ఎవరు చంపకూడదని తపస్సు చేస్తాడు. వీరి తపస్సుకు మెచ్చి బ్రహ్మ ప్రత్యక్షమై వరం ప్రసాదిస్తాడు. దాంతో అతను స్వర్గ లోకంలో, భూమండలంలో విచ్చలవిడిగా దాడి చేయడం మొదలు పెడతాడు. దాంతో కుమారుడు ప్రహ్లాదుడు తండ్రి రాక్షసత్వానికి వ్యతిరేకంగా శ్రీ మహా విష్ణువును భక్తి శ్రద్ధలతో పూజిస్తాడు. శ్రీమహావిష్ణువును పూజించ వద్దని ప్రహ్లాదుని హెచ్చరిక చేస్తాడు తండ్రి. వినకపోవడంతో తండ్రి ప్రహ్లాదని నోటిలో విషం పోయగా అది అమృతంగా మారుతుంది. ఇలా ఏ పథకం వేసినా పారక పోవడంతో చివరికి తన రాక్షస చెల్లెలు హోళిక ఒడిలో కూర్చుని మంటల్లోకి వెళ్లాలని ఆజ్ఞాపిస్తాడు. తను పూజించే మహావిష్ణువు మీద నమ్మకంతో హోళిక ఒడిలో కూర్చుంటాడు ప్రహ్లాదుడు. అయితే ఈ సమయంలో కూడా హాని జరగకుండా హోళిక కప్పుకున్న దుప్పటి తొలగిపోయి ప్రహ్లాదుని రక్షించగా క్రూరమైన ఆలోచన చేసిన హోళిక ఆ మంటల్లో దాహనం గావింపబడుతుంది.

ఇలా హోళికా సంహారానికి గుర్తుగా హోలీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. రంగుల్లోనే జీవితం ఉంది అంటారు ఒకవి. భావాలను గమనిస్తే చాలు ప్రతి రంగును చూసినట్లేనని అన్నారు మరొకవి. నీకు నువ్వే, నాకు నేనే అనుకునే ఈ ప్రపంచంలో అందరినీ కలిపే పండుగే రంగుల హోలీ పండుగ. ఆనందాల ఎరుపు, కష్టాల నలుపు, స్వచ్ఛమైన తెలుపు ఇలా జీవితంలో అన్ని రంగులు ఉంటాయి. ఒక్కో రంగుది ఒక్కో ప్రత్యేకత. ప్రతి రంగుకు ఓ కథ ఉంది. రంగుల జాబితాలో






మొదటిది 'తెలుపు'. ఎందుకంటే అన్ని రంగులు తెలుపు బిడ్డలే. స్వచ్ఛమైన చిరునవ్వుని ఈ రంగుతో పోలుస్తారు. స్వచ్ఛతకు సంకేతంగా చెప్పుకునే తెలుపు అమాయకత్వాన్ని సూచిస్తుంది. ప్రకృతి రంగుగా చెప్పబడేది 'ఆకుపచ్చ' రంగు. నిలువునా పులకలు రేగిన మనసు



పచ్చని పైరుగా మారుతుంది. ఆకుపచ్చ ప్రకృతి రంగు. ఆరోగ్యానికి, ఆహ్లాదానికి ఈ రంగును చిహ్నంగా చెబుతారు. ప్రపంచంలో సూర్యునికి ఎంత ప్రత్యేకత ఉందో రంగుల ప్రపంచంలో 'పసుపు'కి కూడా అంత ప్రత్యేకత ఉంది. ఆహ్లాదాన్ని, ఉత్సాహాన్ని కలిగించే ఈ రంగును తెలుగు ప్రజలు శుభానికి చిహ్నంగా భావిస్తారు. వెచ్చని సిగ్గే 'ఎరుపు', త్యాగానికి చిహ్నం ఎరుపు. ఎరుపు రంగు గెలుపుకు చిహ్నం. ప్రేమకు చిహ్నం ఎరుపు. బహుశా మానవ జీవితంలో రక్తసంబంధాల గొప్పతనాన్ని తెలియజేయడానికి రక్తానికి కూడా ఇదే రంగు ఇచ్చాడు భగవంతుడు. దిగులు రంగు 'నలుపు'. అన్ని రంగుల్ని తనలో కలుపుకునే సముద్రమే నలుపు. శక్తిని సూచించేందుకు ఈ రంగును ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలుతుంది ఈ నలుపు రంగు. అలాగే అమ్మాయిలు, పిల్లల రంగుగా చెప్పుకునే 'పింకురంగు'కి ఆకర్షించే స్వభావం ఎక్కువగా ఉంటుంది. ఈ రంగు వల్ల మనిషి మానసిక ప్రవృత్తి మారుతుంది. 'నీలం రంగు' దీనిని పురుషుల రంగుగా అభివర్ణిస్తారు. ప్రశాంతత, భద్రత, క్రమబద్ధమైన జీవన విధానాన్ని సూచిస్తుంది. ఇది పల్స్ రేటును తగ్గించి శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుతుంది. ఈ అంశాలను గమనిస్తే తెలుస్తుంది కదా, మనిషి జీవితం రంగులతో ఎంత పెనవేసుకుందో. అందుకే రంగుల్లోనే లైఫ్ ఉందంటారు. మరి ఆ రంగులు ప్రకృతి నుంచే రావాలి తప్ప రసాయనాల నుంచి ఉత్పన్నం కాకూడదు. హరివిల్లులో ఏడు రంగులు ఉంటే ప్రకృతిలో వేల రంగులు ఉంటాయి. ఒక్కో రంగు ఒక్కో తత్వాన్ని చెబుతుంది. జీవితంలోని అర్థం, పరమార్థం ఈ పండుగ చెబుతుంది. అందుకే రంగుల విషయంలో శ్రద్ధ వహించి మన ఆరోగ్యాన్ని కాపాడు కుందాం. కాబట్టి సహజ సిద్ధమైన రంగులు వాడుతూ ఆరోగ్యకర వాతావరణం లో ఈ పండుగను జరుపు కుందాం. జీవితం సప్తవర్ణ శోభితం కావాలని ఆశిస్తూ.. స్నేహితులందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

# జుట్టుకు జీవం పోస్తాయివి..

**జుట్టును స్ట్రెయిట్‌గా, కర్లీగా, అలా కాకుండా.,** ఇలా ఎలా పడితే అలా మార్చుకోవడానికి ప్రస్తుతం చాలామంది అమ్మాయిలు వివిధ రకాల హెయిర్‌స్టైలింగ్ టూల్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. అయితే వీటి వల్ల జుట్టు అప్పటికప్పుడు అందంగా కనిపించవచ్చు.. కానీ వీటి



నుంచి వెలువడే అధిక వేడి కారణంగా కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బ తింటుందని నిపుణులు చెబు తున్నారు. చివర్లు చిట్లిపోవడం, జుట్టు పొడిబారి పోవడం, గడ్డి లాగా తయారవడం, తెగిపోవడం.. వంటి సమస్యలొస్తాయంటున్నారు. అయితే ఇలా వేడి కారణంగా దెబ్బతిన్న జుట్టును తిరిగి పూర్వపు స్థితికి తెచ్చుకోవాలంటే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు. అవేంటో తెలుసుకుందాంరండి..

**కొబ్బరి నూనె మాస్క్..!**



తేమ కోల్పోయి పొడిబారిన జుట్టును తిరిగి రిపేర్ చేయడానికి కొబ్బరి నూనె చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. ఇది జుట్టు కోల్పోయిన తేమను తిరిగి అందించి వెంట్రుకలు కురుళ్ల నుంచి బలంగా పెరిగేలా చేస్తుంది. ఒక టేబుల్‌స్పూన్ ఆర్గాన్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెలో.. ఒక విటమిన్ 'ఇ' క్యాప్సూల్, కొద్దిగా షియా బటర్ వేసి.. వీటని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి గంట తర్వాత గాడత తక్కువగా ఉంటే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల వేడి వల్ల డ్యామేజ్ అయిన జుట్టు తిరిగి తేమను సంతరించుకుంటుంది.. ఈ చిట్కా జుట్టు రాలడాన్ని తగ్గించడంలోనూ సమర్థంగా పనిచేస్తుంది. ఉంగరాల వారి వెంట్రుకలు సాధారణంగా పొడిబారినట్లుగా, గడ్డిలాగా కనిపిస్తాయి. బలాంటి వారు తమ జుట్టుకు హీటింగ్ ఉత్పత్తులను వాడితే అది మరింత డ్యామేజ్ అవుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే సాల్ట్ చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు. కండిషనర్ సాల్ట్, ఇతరత్రా సమపాళ్లలో తీసుకొని కొద్దిగా వేడిచేయాలి. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత ఈ మిశ్రమాన్ని కుదుళ్లు, జుట్టుకు పట్టించాలి. ఆపై అరగంట పాటు అలాగే ఉంచుకొని చల్లటి నీళ్లతో కడిగేస్తే సరి పోతుంది. ఈ చిట్కా వల్ల పొడివారిన కుదుళ్లు, జుట్టు తిరిగి తేమను సంతరించుకుంటాయి.

**కెఫీన్‌తో రిపేర్ ! .....**

బ్లో డ్రయర్స్ ఇతర హెయిర్ స్టైలింగ్ టూల్స్ వల్ల జుట్టు చిక్కులు కడుతుంది. ఇలాంటి జుట్టును రియర్ చేయడం టీ తోనే సాధ్యమంటున్నారు నిపుణులు. ముందుగా.. కొన్ని తేయాకులు/టీ పొడిని నీటిలో వేసి మరిగించాలి. ఈ మిశ్రమం చల్లారాక జుట్టు, కుదుళ్లపై నుంచి ఫోన్ ఆపై జుట్టును టవల్ చుట్టేయాలి. ఇలా ఇరవై నిమిషాల పాటు ఉంచుకొని చల్లటి నీటితో తల స్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఈ టీ మిశ్రమంలోని కెఫీన్ జుట్టుకు, కుదుళ్లకు సహజ సిద్ధమైన తేమను అంది స్తుంది. నుండి జుట్టు సిల్కీగా తయారై. చిక్కులు కట్టకుండా జాగ్రత్తపడచ్చు.

# నూనె చిట్లి కాలకుండా..

వంట చేసే చేతులు కాలడం చాలామంది మహిళలకు అనుభవమే! ముఖ్యంగా వేపుళ్లు, ఇతర కూరలు పోపు వేసేటప్పుడు నూనె చిట్లి చేతులు, ఒంటిపై పడుతుంటుంది. దీనివల్ల కూడా ఆయా భాగాల్లో బొబ్బలెక్కడం, కాలిన మరకలు ఏర్పడడం.. క్రమంగా జరుగుతుంటాయి. మరోవైపు కిచెన్ టైల్స్ పైనా ఈ నూనె మరకలు పడి జిడ్డుగా మారుతుంటుంది. మరి, ఇలా జరగకుండా ఉండాలంటే ఈ చిన్న చిట్కాలు పాటిస్తే సరిపోతుందంటున్నారు నిపుణులు.



నూనెకు, నీటికి పడదు. ఈ కావాలి ఆకు కూరలు, కూరగాయలు మొదలైనవి ముందుగానే కడిగి, కట్ చేసి గిన్నెలో లేదా జాలీ లాంటి పాత్రల్లో వేసుకుంటే సులభంగా ఆరి పోతాయి. ★ నూనె బాగా వేడెక్కినా.. అందులో పోపు దినుసులు, ఇతర పదార్థాలు వేశాక చిట్లు ఉంటుంది. అలాగే అవి త్వరగా మాడిపోతాయి కూడా! కాబట్టి మరీ ఎక్కువగా వేడెక్కకుండా చూసుకోవాలి. ★ ఫ్రిజ్‌లో విల్వ ఉంచిన కాయగూరల ముక్కలు, ఇతర పదార్థాల్లో తేమ నిలిచి ఉంటుంది. వాటిని వెనువెంటనే నూనెలో వేసిన చిట్టి ప్రమాదం చాలా ముందుగానే వాటినిట్లో నుండి తీసి గది వేడి వద్ద ఉంచాలి. వాటిలోని చల్లదనం తగ్గాక.. వాడితే సమస్య ఉండటం ★ నూనె కుడా అందులో కొద్దిగా ఏదైనా పిండి చిన్న చిన్న బ్రెడ్ ముక్కలు చేసినా ఫలితం ఉంటుంది. ఇవి ఆయా పదార్థాల్లోని తేనెను గ్రహించి.. నూనె చిట్లకుండా చేస్తుంది. అలాగనికి ఎక్కువగా చేయకుండా కొద్దిగా చల్లు కోవడం మంచిది. ఇక బ్రెడ్ ముక్కల్ని వేపుళ్లలో వాడితే పంటకు రుచిగా పెరుగుతుందా? ఒక్కసారి తొందరలోగా ఉన్న పాత్రలోనే నూనె పోస్తుంటాం. దీనివల్ల కూడా నూనె చిట్లుతుంటుంది. కాబట్టి పాత్ర కాస్త వేడెక్కాక నూనె పోయడం మంచిది. చాలా మంది వంట త్వరగా పూర్తి కావాలన్న ఉద్దేశంతో మంట పెంచేస్తుంటారు. దీని వల్ల నూనె బాగా వేడెక్కి చిట్లడంతో పాటు కూర కూడా మాడి పోతుంది.



అందుకే తక్కువ మంటపై వండితేనే అటు రుచి, ఇటు సురక్షితం. ★ నూనె చిట్లి మీద పడకుండా గ్లోవ్స్ ధరించడం, పొడవటి స్లీవ్స్ ఉన్న దుస్తులు వేసుకోవడం, గరిట హ్యాండిల్ పొడవుగా ఉండేలా చూసుకోవడం.. జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ★ అలాగే కిచెన్ ప్లాట్‌ఫామ్, స్టౌ బర్నర్స్, వెనక వైపున టైల్స్, ర్యాక్స్‌పై నూనె మరకలు పడకుండా ఉండేందుకు ఆయా ప్రదేశాలు, వస్తువులపై బేకింగ్ షీట్లు అతికించవచ్చు. అలాగే నూనె చిట్లి మీద పడకుండా, కిచెన్ ప్లాట్ఫాం జిడ్డుగా మారకుండా.. ఇప్పుడు వివిధ రకాల గ్యాడ్జెట్స్ అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి వాటిని కూడా వినియోగించవచ్చు.

# సహజ రంగులతో ..



వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చిన్నపిల్లలుగా మారిపోయే వేడుకంటే హోలీనే గుర్తొస్తుంది కదూ! ఎంత సేపు ఆడినా తనివి తీరదు... సమయమూ తెలియదు. ఒళ్లంతా రంగులతో నిండిపోతే మనసుకీ తెలియని ఉత్సాహం. మరి ఆ తరువాత? రంగుల్ని వదలగొట్టడానికి నానా తిప్పలు పడాలి. అంతేనా? రంగుల్లోని రసాయనాల కారణంగా చర్మం. కురులు దెబ్బతింటాయి. కళ్లు, శ్వాస సంబంధిత సమస్యలూ ఎదురవుతాయి. కాబట్టి, సహజ రంగుల్నే వాడండి. ఇంట్లో తయారీ ఇబ్బంది అనుకుంటే ఆన్‌లైన్ సాయం తీసుకోండి. బోలెడు సంస్థలు వీటిని అందిస్తున్నాయి. పసుపు, గులాబీ రేకలు, వేప, బీట్రూట్,




నేరేడు.... వీటిని ఉపయోగించి రంగుల్ని సిద్ధం చేస్తున్నారు. కావాల్సిన రంగులన్నీ దొరుకుతాయి. పైగా సహజ సిద్ధం. నచ్చినట్టుగా రంగుల కేళీ ఆడేసుకోవచ్చు. ఇది కదా ఆనందం. మరి ప్రయత్నించారా సహజ రంగులు! ఆడేద్దామా ఆరోగ్యంగా హోలీ?

# పరీక్షల్లో ఏకాగ్రత కోసం..

**పరీక్షల్లో పాఠాలన్నీ గుర్తు ఉండాలంటే** ఏకాగ్రతతోపాటు, మెదడూ మరుగ్గా ఉండాలి. దీనికి అనుషా బ్రెయిన్ పర్కపచ్చితో మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. శారీరక దారుడ్యం కోసమే కాదు. మెదడు చురుకుగా ఉండాలన్న దానికీ వ్యాయామం కావాలి, మనసును నిత్యం తాజాగా ఉంచుకోగలిగితేనే అది ఏకాగ్రతగా పనిచేయగలదు. జ్ఞాపకశక్తి, సృజనాత్మకత మెరుగ్గా ఉంటాయి. గంటల తరబడి చదువుతూనే ఉండకుండా విరామం మధ్యలో తీసుకోవాలి. ఆ సమయంలో చిన్న పజిల్ తీసుకోవాలి. సరదాగా సుడోకు, క్రాస్వర్డ్ పరిష్కరించేలా పిల్లలను ఉత్సాహపరచాలి. దీనితో పరిష్కార నైపుణ్యాలు పెరగడమే కాదు, ఏ జాగ్రతను పెంచుతాయి.



మెదడుకూ వ్యాయామం.ఓ అయిదు నిమిషాలు తీసుకునే విరామంలో ఈ గేమ్‌ను ఆడించొచ్చు. మొదట ఒక పండు లేదా పువ్వు పేరు చెప్పమనాలి. దానికి మరొకదాన్ని జత చేయాలి. ఇలా పది పండ్లు లేదా పలవరకు పేర్లు చెప్పమని వాట స్థిర వరసగా గుర్తు ఉంచుకోమనాలి, తిరిగి వాటిని చెప్పమనాలి. ఈ మెమొరీ చెయిన్ గేమ్‌లో నెగ్గినవారికి బహుమతి ఇవ్వాలి. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుంది.

**కథలతో....** ఒక కాగితంపై పిల్లలకు నచ్చిన నాలుగైదు బొమ్మలు గీయమనాలి. వాటిని కలిపి చిన్న కథ చెప్పడానికి ప్రయత్నించమని ప్రోత్సహించాలి. పిల్లలకు ఇది సరదాగానూ ఉంటుంది. చదువు మధ్యలో విరామంటానూ పనిచేస్తుంది. ఈ గేమ్‌లో సృజనాత్మకత పెరుగుతుంది. దీనితోపాటు ఉదయం నిద్ర లేచిన వెంటనే పది నిమిషాలపాటు ధ్యానం చేయడం నేర్పించాలి. దీనివల్ల పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది.

# బృందావనంలో శ్రీకృష్ణుడు

హోలీని **డోలో జాత్రా,** దౌల్ ఉత్సవ్, దోలాపూర్ణిమ అని కూడా పిలుస్తారు. ఈ రోజు శ్రీకృష్ణపరమాత్మణ్ణి పూజిస్తారు. డోల అంటే ఊయల. శ్రీకృష్ణణ్ణి ఉయ్యాలలో ఉంచి ఆరా కనుక 'డోలోత్సవం' అంటారు. ఊయలలో అర్చించిన గోవిందుణ్ణి దర్శించిన వారికి వైకుంఠ లోక ప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. హోలీ రోజు లక్ష్మీనారాయణ వ్రతం, అశోక పూర్ణిమా వ్రతం, శయనదాన వ్రతం, శశాంక పూజ రాధాకృష్ణుల కల్యాణం చేస్తారని చతుర్వర్గ చింతామణి, పురుషార్థ చింతామణి లాంటి గ్రంథాలు చెబుతున్నాయి. మధుర మీనాక్షి తపస్సు చేసి సుందరేశ్వరస్వామిని వివాహమాడింది ఆ ఫాల్గుణ పూర్ణిమ నాడే కనుక.. ఈ రోజు ఆలయాల్లో కళ్యాణవ్రతం నిర్వహించారు. బృందావనంలో శ్రీకృష్ణుడు, గోపికలు వసంతకేళి ఆడేవారు. పురాణ కథను అనుసరించి.. ఒకరోజు కృష్ణుడు తల్లి యశోద వద్దకు వెళ్లి రాధ సౌందర్యాన్ని వర్ణించి ఆమె మేని రంగుకు తన ఒంటి ఛాయ పూర్తి కాకుండా తన ప్రేమను అంగీకరించడమేనని సందేహం వ్యక్తం చేశాడు. అప్పుడు యశోద నవ్వి.. నచ్చిన రంగును రాధ ముఖానికి పులమమని సరదాగా అంది. తల్లి సలహాతో కృష్ణుడు రాధ ముఖానికి రంగులు పులిమాడు. రాధమ్మ తానూ తగ్గేది లేదన్నట్టు కృష్ణుడి మీద రంగులు చల్లింది. అలా వసంతకేళి మొదలైంది. నాటి నుంచి బృందావనం, మధుర, నందగావ్ ప్రాంతాలలో హోలీ సంబరాలు చేసుకోవటం ఆచారమైంది. హరియాణాలో ధూలెండి, ధులంది పేరుతో ఉత్తరప్రదేశ్లో లత్మార్ హోలీ పేరుతో, బెంగాల్లో బసంత ఉత్సవ్ పేరుతో వేడుకలు జరుగుతాయి. లోకిఅగ్నితో అనుబంధంహోలీ అంటే అగ్నితో పునీతమైందని అర్థం. ఈ పండుగ ప్రస్తావన 'స్మృతి కౌస్తుభం'లో ఉంది. ఇది రాక్షస పీడ నివారణకు సంకేతం, పౌరాణిక కథనం ప్రకారం.. ప్రహ్లాదుణ్ణి విష్ణుభక్తి నుంచి మరలించటానికి హిరణ్యకశిపుడు చేసిన ప్రయత్నాల్లో సోదరి హోళికని నియోగించడం ఒకటి. ఆమె హిరణ్యకశిపూడి సోదరే. బాలుణ్ణి మంటలకు ఆహుతి చేయమని కోరగా.. ప్రహ్లాదుని ఒడిలో కూర్చోబెట్టుకొని అగ్నిలోకి దూకిందామె. విష్ణుమాయతో ప్రహ్లాదుడు రక్షణ పొందాడు కానీ హోళిక రాక్షసి చనిపోయింది. దీనికి సూచనగా హోలీ పండగకు మంటలు వేస్తారు..



ఆధ్యాత్మికం

# రుచికరమైన మిఠాయిలు

కొత్త సంవత్సరం అంటేనే మిఠాయిల కదా! మీరూ మిఠాయిలు చేస్తుంటే.. ఈ చిట్కాలని కాస్త చూసేయండి.



**పాలు కలిపి :** క్యారెట్ హల్వా చేస్తున్నారా? అయితే క్యారెట్ తురుమని ముందుగా నేతిలో వేయించి తర్వాత పాలల్లో ఉడికించండి. చివరిగా చక్కెర వేసి చిక్కబడే వరకు కలుపుతూ ఉంటే, మృదువుగా ఉండే రుచకరమైన క్యారెట్ హల్వా తయారవుతుంది.

**రుచి పెంచేద్దాం :** గులాబ్‌జామూన్ తయారీలో కోవాతో పాటు కాస్తంత తురిమిన పనీర్‌ను కూడా జోడించండి. ఈ ఆజామూన్ల రుచి బ్రహ్మాండంగా ఉంటుంది.

**పాలపొడితో:** చిక్కగా కాగిన పాలల్లో సమపాళ్లలో పాలపొడి కలిపి తగినంత చక్కెర పొడి వేసి చల్లారిస్తే చాలు, కావాల్సిన ఆకారంలో రుచికరమైన పాలపొడి స్వీటు సిద్ధం. పెద్దగా సమయం లేనప్పుడు ఈ స్వీటు చేసుకోవచ్చు.

**కొబ్బరితో :** నేతిలో కొబ్బరి వేయించి తగినంత పంచదార కలిపి చల్లారాక కొద్దిగా మిల్క్‌మెయిడ్ వేసి లడ్డూలు చుట్టేయండి, బలే రుచిగా ఉంటుంది కొబ్బరి లడ్డూ.

**వీటిని పాటిస్తే :** చక్కెరకు బదులుగా ఖర్జూరం, ఎండుద్రాక్ష, తేనె వాడుకోవచ్చు. సహజమైన చక్కెర్లు అందుతాయి. అలాగే మైదాతో చేసే స్వీట్ల తయారీలో గోధుమపిండిని కలిపి చూడండి. రుచీ పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలూ ఉండవు.



# మాస్టర్స్ టెన్నిస్ టోర్నీలో..
# ఇండ్, స్వీడన్ ద్వయం జోరు

**న్యూఢిల్లీ:** తమ కెరీర్లో ఆడుతున్న తొలి మాస్టర్స్ సిరీస్ టెన్నిస్ టోర్నీలో ఇండియా, స్వీడన్ జోడీ జోరు కొనసాగుతోంది. ఇండియన్ వెల్స్ మాస్టర్స్-1000 సిరీస్ టోర్నీలో భారత డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ-ఆంద్రీ గొరాన్సన్ (స్వీడన్) ద్వయం క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. కాలిఫోర్నియా వేదికగా జరిగిన పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో యూకీ-గొరాన్సన్ జంట 6-2, 5-7, 10-5తో సూపర్ టైబ్రేక్స్‌లో రెండో సీడ్, ప్రపంచ మూడో, నా లుగో ర్యాంకుల్లో ఉన్న హెన్రీ ప్యాటెన్ (బ్రిటన్)-హెలియోవారా (ఫిన్లాండ్)లను బోల్తా కొట్టించింది. 85 నిమిషా లపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ-గొరాన్సన్ ఒక ఏస్ సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్స్ చేసింది. వాస్తవానికి ఈ టోర్నీలో తమ ర్యాంకింగ్ ప్రకారం యూకీ-గొరాన్సన్లకు క్వాలిఫయింగ్‌తో పాటు, మెయిన్ డ్రాలోనూ చోటు దక్కలేదు. అయితే మెయిన్ డ్రాలో ఉన్న మార్కోస్ గిరోన్-లెర్నర్ టియెన్ (అమెరికా) చివరి నిమిషంలో వైదొలగడంతో రిజర్వ్ పూల్‌లో ఉన్న యూకీ-గొరాన్సన్లకు ఈ టోర్నీలో ఆడే అవకాశం లభించింది. ఇక క్వార్టర్ ఫైనల్ చేరడంతో యూకీ బాంబ్రీ-గొరాన్సన్లకు 65 వేల డాలర్ల (రూ. 56 లక్షల 67 వేలు ప్రైజ్ మనీతో పాటు, 180 ర్యాంకింగ్ పాయింట్లు ఖరారయ్యాయి.

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..
# టేబుల్ టాపర్‌గా ఢిల్లీ క్యాపిటల్

### ప్లే ఆఫ్స్‌కు గుజరాత్ జెయింట్స్.. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ ఔట్



**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో ఢిల్లీ క్యాపిటల్స్ హ్యాట్రిక్ సాధించి వరుసగా మూడో సీజన్‌లో ఫైనల్‌కు చేరింది. డబ్ల్యూపీఎల్ 2025లో టేబుల్ టాపర్‌గా నిలువడం ద్వారా ఈ ఘనత దక్కించుకుంది. గత రెండు సీజన్లలో ఫైనల్స్‌కు చేరినా ఢిల్లీకి టైటిల్ అందని ద్రాక్షలానే ఉంది. మెగ్ లాన్నింగ్ సేన ఈసారైనా టైటిల్ నెగ్గుతుందో లేదో అనేది ఆసక్తికరంగా మారింది. ఇక డబ్ల్యూపీల్ ప్రారంభం (2023) నాటి నుంచి అద్భుత విజయాలు సాధిస్తూ వస్తున్న ఢిల్లీ ఫైనల్లో మాత్రం ప్రత్యర్థులకు తలొగ్గుతుంది. ఆ సీజన్ ఫైనల్లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిన ఢిల్లీ, గత సీజన్ ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు చేతిలో చిత్తైంది. కాగా ప్రస్తుత సీజన్‌లో మెగ్ లాన్నింగ్ నేతృత్వంలోని ఢిల్లీ జట్టు ఆడిన 8 మ్యాచ్‌ల్లో 5 విజయాలు సాధించి టేబుల్ టాపర్‌గా నిలిచి ఫైనల్‌కు చేరింది. టేబుల్ టాపర్ అయ్యే అవకాశాన్ని ముంబై ఇండియన్స్ తృటిలో కోల్పోయింది. చివరి గ్రూప్ మ్యాచ్‌లో ఢిల్లీ 0.396 రన్ రేట్ కలిగి ఉండగా, ముంబై 0.192 రన్ రేట్‌తో గ్రూప్ దశ ముగించింది. తాజా మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ రాయల్ ఛాలెంజర్స్ చేతిలో ఓడినప్పటికీ రన్ రేట్ ఇంకాస్త పెంచుకుని ఉండినట్లయితే ఫైనల్‌కు చేరేది. అక్కడికిమెరుగైన రన్ రేట్ సాధించేందుకు ముంబై తీవ్రంగా పోరాడింది. తొలుత బ్యాటింగ్ చేసిన బెంగుళూరు 199 పరుగులు చేయగా, ముంబై వేట 188 పరుగుల వద్దే ఆగిపోయింది. ఈ ఎడిషన్‌లో ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయిన మరో జట్టు గుజరాత్ జెయింట్స్. గత రెండు సీజన్లలో అట్టడుగు స్థానంలో నిలిచిన గుజరాత్, ఈ సీజన్లో అనూహ్య విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంది. ఈ సీజన్లో గుజరాత్ 8 మ్యాచ్‌లు ఆడగా, అందులో 4 విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. ఇక డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ ఆదిలో అదిరిపోయే విజయాలు సాధించినప్పటికీ ఆ తర్వాత వరుసగా ఐదు ఓటములు ఎదుర్కొని ప్లే ఆఫ్స్ రేస్ నుంచి నిష్క్రమించింది. ఇక ముంబైతో జరిగిన నామమాత్రపు మ్యాచ్‌లో మంచి స్కోర్ చేసి గెలవడంతో బెంగుళూరు నాలుగో స్థానాన్నైనా దక్కించుకోగలిగింది. ఈ మ్యాచ్‌లో ఓడినా లేక నామమాత్రంగా గెలిచినా ఈ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ ఆఖరి స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ఈ సీజన్లో ఆ జట్టు ఎనిమిదింట మూడు విజయాలు సాధించింది. యూపీ వారియర్జ్ విషయానికొస్తే ఈ జట్టు గత రెండు సీజన్ల లాగే ఈ సీజన్‌లోనూ నామమాత్రపు ప్రదర్శనలు చేసి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. యూపీ ఈ సీజన్లో బెంగుళూరు వలె ఆడిన 8 మ్యచ్‌ల్లో 3 గెలిచి చివరి స్థానంలో నిలిచింది. యూపీతో పోలిస్తే రాయల్ ఛాలెంజర్స్ రన్ రేట్ కాస్త మెరుగ్గా ఉంది.

## కోట్లు కురిపించిన హండ్రెడ్ లీగ్ వేలం:
# న్యూజిలాండ్ కెప్టెన్ బ్రేస్‌వెల్‌కు జాక్‌పాట్

**న్యూఢిల్లీ:** హండ్రెడ్ లీగ్-2025 వేలంలో న్యూజిలాండ్ ఆల్రౌండర్ మైఖేల్ బ్రేస్‌వెల్ జాక్‌పాట్ కొట్టాడు. అతనితో పాటు, ఆఫ్ఘనిస్తాన్ యువ స్పిన్నర్ నూర్ అహ్మద్‌ను సైతం భారీ ధరకు కొనుగోలు చేశారు. ఈ ఇద్దరు ఊహించని ధర 2 లక్షల పౌండ్లకు (రూ.2.26 కోట్లు) అమ్ముడుపోయారు. బ్రేస్‌వెల్‌కు గత సీజన్ రన్నరప్ సధరన్ బ్రేవ్ ఫ్రాంచైజీ దక్కించుకోగా, నూర్ అహ్మద్‌ను మాంచెస్టర్ ఒరిజినల్స్ ఫ్రాంచైజీ సొంతం చేసుకుంది. బ్రేస్‌వెల్ త్వరలో స్వదేశంలో పాకిస్తాన్‌తో జరుగబోయే టీ20 సిరీస్‌కు న్యూజిలాండ్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈసారి ఈ డ్రాఫ్ట్‌లో (వేలం) బ్రేస్‌వెల్, నూర్ అహ్మద్‌తో పాటు, మరో ఇద్దరు ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా 2 లక్షల పౌండ్లకు (రూ.2.26 కోట్లు) అమ్ముడుపోయారు. ఆల్రౌండర్ జేమీ ఓవర్టన్‌ను లండన్ స్పిరిట్, మరో ఆల్రౌండర్ డేవిడ్ విల్లేను ట్రెంట్ రాకెట్స్ సొంతం చేసుకున్నాయి. ఈ డ్రాఫ్ట్‌లో మరో మేజర్ సైనింగ్ ఆసీస్ వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌ది.గత ఏడాది డ్రాఫ్ట్‌లో అమ్ముడుపోని అతడిని ఈ సారి లండన్ స్పిరిట్ 1.2 లక్షల పౌండ్లకు సొంతం చేసుకుంది. అలాగే న్యూజిలాండ్ స్టార్ ఆల్రౌండర్, ఛాంపియన్స్ ట్రోఫీ హీరో రచిన్ రవీంద్రను మాంచెస్టర్ ఒరిజినల్స్ ఇదే ధరకు 1.2 లక్షల పౌండ్లు (రూ.1.35 కోట్లు) దక్కించుకుంది. ఈ సారి డ్రాఫ్ట్‌కు అందుబాటులో ఉండిన ఇంగ్లండ్ మాజీ పేసర్ జేమ్స్ ఆండర్సన్‌కు చుక్కెదురైంది. ఆండర్సన్‌ను వేలంలో ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. ఇక మహిళల వేలం విషయానికొస్తే న్యూజిలాండ్ ప్లేయర్ సోఫి డివైన్, జార్జియా వాల్, పెయిజ్ స్కోల్ ఫీల్డ్ మంచి ధరలు దక్కించుకున్నారు. పురుషులు, మహిళల డ్రాఫ్ట్‌లో మొత్తం 66 మంది ప్లేయర్లు అమ్ముడుపోయారు.

## ఇంగ్లండ్ బ్యాడ్మింటన్‌లో సింధు ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు భారీ షాక్ తగిలింది. గాయం తర్వాత కోలుకుని బరిలోకి దిగిన ఈ డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించి నిరాశపరిచింది. బర్మింగ్‌హామ్‌లో జరిగిన మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో సింధు 21-19, 13-21, 13-21తో కొరియా అమ్మాయి కిమ్ గ యున్ చేతిలో ఓటమిపాలైంది. తొలి గేమ్‌లో 2012తో తిరుగులేని ఆధిక్యంలో ఉన్న సింధు, ఆ తర్వాత కిమ్ అనూహ్య పోరాటంతో వెనుకడుగు వేసింది. తొలి గేమ్ ఆఖర్లో పుంజుకున్న కిమ్ వరుసగా రెండు గేమ్‌లు గెలుచుకుని సింధును ఇంటికి పంపించింది. మిగిలిన మ్యాచ్‌ల విషయానికొస్తే, మిక్స్‌డ్ డబుల్స్‌లో గద్దే రుత్విక-రోహన్ కపూర్ జంట 21-10, 17-21, 24-22తో తైవాన్ జోడీ యీ హాంగ్ వీనికోల్ చన్‌ను మట్టి కరిపించి ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. మహిళల డబుల్స్‌లో గాయత్రి త్రిసా 2117, 2113తో సుంగ్ షువో యున్ చెన్ సు యు (తైవాన్)ను చిత్తు చేశారు. అలాగే పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం 2022, 1821తో డానియల్ లడ్‌గార్డ్, మాడ్స్ వెడ్‌గార్డ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. దీంతో లీగ్ దశలోనే సాత్విక్, చిరాగ్ పోరాటం ముగిసినట్లయ్యింది.




## ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో ఒక్క విజయం లేకుండానే
# ముగిసిన ఇంగ్లండ్
### ఆస్ట్రేలియా చేతిలో 3 వికెట్ల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ ఆరంభ ఎడిషన్‌ను (2025) ఇంగ్లండ్ మాస్టర్స్ ఒక్క విజయం కూడా లేకుండానే ముగించింది. రాయ్‌పూర్‌లోని షాహిద్ వీర్ నారాయణ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 3 వికెట్ల తేడాతో ఓడింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేసి భారీ స్కోర్ చేసినా దాన్ని కాపాడుకోలేకపోయింది. ఆస్ట్రేలియా బ్యాటర్లు మరో 5 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించారు. ఇంగ్లండ్ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ విధ్వంసకర హాఫ్ సెంచరీ, బౌలింగ్‌లో టిమ్ బ్రెస్నన్ 5 వికెట్ల ఘనత వృధా అయ్యాయి. ఇయాన్ మోర్గాన్ 64, టిమ్ ఆంబ్రోస్ 69 (నాటౌట్), ఫిల్ మస్టర్డ్ 17, డారెన్ మ్యాడీ 29, బ్రెస్నన్ 18 (నాటౌట్) పరుగులు చేయడంతో ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో పాట్టిసన్, మెక్గెయిన్, స్టీవ్ ఓకీఫీ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఆస్ట్రేలియా 19.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. నాథన్ రియర్డాన్ (83), డేనియల్ క్రిస్టియన్ (61) విధ్వంసకర అర్ధ శతకాలు బాది ఆసీస్‌ను గెలిపించారు. విజయానికి ముందు ఆసీస్ కొద్దిగా తడబడింది. 19 ఓవర్లో బ్రెస్నన్ చెలరేగిపోయి కేవలం 5 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అయితే అప్పటికే ఆసీస్ గెలుపు ఖరారైపోయింది.
చివరి ఓవర్ రెండో బంతిని వైడ్‌గా వేసిన సైడ్‌బాటమ్ ఆసీస్‌కు విన్నింగ్ రన్‌ను ఇచ్చాడు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో షాన్ మార్ష్ 20, బెన్ కట్టింగ్ 12, పీటర్ నెవిల్ 28, కెప్టెన్ షేన్ వాట్సన్ 1 (నాటౌట్) పరుగు చేశారు. ఆఖర్లో పాట్టిసన్, హిల్ఫెన్హాస్ డకౌట్లయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రెస్నన్ 5, ర్యాంకిన్, పనేసర్ తలో వికెట్ తీశారు. ఈ ఓటమితో ఇంగ్లండ్ ఒక్క విజయం కూడా లేకుండా టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ టోర్నీలో ఇంగ్లండ్ 5 మ్యాచ్‌లు ఆడగా ఐదింట ఓడింది. మరో వైపు ఆసీస్ 5 మ్యాచ్‌ల్లో 3 విజయాలతో సెమీ ఫైనల్‌కు క్వాలిఫై అయ్యింది. మొత్తం 6 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో శ్రీలంక, భారత్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్ సెమీస్కు క్వాలిఫై కాగా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ టోర్నీ నుంచి నిష్క్రమించాయి.

# వాణిజ్యం

# క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్ సూచీలు, ఇంట్రాడేలో ఆ లాభాలను కోల్పోయాయి. హోలీ సందర్భంగా శుక్రవారం బీఎస్ఈ, ఎన్ఎస్ఈకి సెలవు కావడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ట్రంప్ అనుసరిస్తున్న విధానాల వల్ల ఎప్పుడేం జరుగుతోం దోనన్న భయాలు ప్రపంచ మార్కెట్లను వెంటాడుతు న్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా పొజిషన్లు తీసుకొనేందుకు ఇన్వెస్టర్లు ముందుకు రాలేదని అనలి స్టులు చెబుతు న్నారు. దీంతో సెన్సెక్స్ వరు సగా ఐదో రోజు నష్ట పోగా, నిఫ్టీ సైతం 22,400 దిగువన వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిసింది. బీఎస్ఈ స్మాల్, మిడ్ క్యాప్ సూచీలూ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 74,392.54 పాయింట్ల వద్ద (క్రితం 74,029.76) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,401 వద్ద గరిష్ఠాన్ని తాకింది. తర్వాత అమ్మకాలతో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి 200.85 పాయింట్ల నష్టంతో 73,828.91 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 73.30 పాయింట్ల నష్టంతో 22,397.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 22 పైసలు బలపడి 87గా ఉంది. సెన్సె 30 సూచీలో జొమాటో,టాటామోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్టీపీసీ, సన్‌ఫార్మా, టాటాస్టీల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 70 డాలర్లు, బంగారం ఔన్సు 2953 డాలర్ల వద్ద ట్రేడవుతు న్నాయి.




# పైలట్లకు భారీ డిమాండ్..

**న్యూఢిల్లీ, మార్చి 13:** దేశీయ విమానయాన సంస్థలు తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకుంటున్నందున రాబోయే 15-20 సంవత్సరాలలో భారతదేశానికి 30,000 మంది పైలట్లు అవసరం అవుతుందని పౌర విమానయాన మంత్రి కె రామ్మోహన్ నాయుడు తెలిపారు. దేశీయ విమానయాన సంస్థలు తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకుంటున్నందున 1,700 కంటే ఎక్కువ విమానాలను ఆర్డర్ చేశాయని స్పష్టం చేశారు. దేశంలో విమానయాన పరిశ్రమ కోసం మంత్రిత్వ శాఖ ఒక సమిష్టి విధానంతో పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. అధికారులు 38 ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్‌కు సంబంధించిన వివిధ అంశాలను ధ్రువీకరిస్తున్నారని, అలాగే ఈ సంస్థలకు రేటింగ్ ఇస్తున్నారని వివరించారు. 200 శిక్షణ విమానాల ఆర్డర్ కోసం అవగాహన ఒప్పందం చేసుకునే కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తన అభిప్రాయాలను వెల్లడించారు. భారతీయ విమానయాన సంస్థలు 1,700కు పైగా విమానాలకు ఆర్డర్లు ఇచ్చాయని. ప్రస్తుతం 800కు పైగా



విమానాలు ఉన్నాయని నాయుడు చెప్పారు. ప్రస్తుతం దేశంలో ఆరు వేల నుంచి ఏడు వేల మంది పైలట్లు పనిచేస్తున్నారని రాబోయే 15 నుంచి 20 సంవత్సరాలలో దేశానికి 30,000 మంది పైలట్లు అవసరమవుతారని స్పష్టం చేశారు. ముఖ్యంగా భారతదేశాన్ని పైలట్స్ శిక్షణా కేంద్రంగా మార్చాలని కూడా యోచిస్తున్నట్లు వివరించారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పౌర విమానయాన మార్కెట్లలో భారతదేశం ఒకటిగా ఉందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో విమానాశ్రయాలను వర్గీకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. వీటిలో కార్గో, ఎఫ్‌టీఓల కోసం ప్రత్యేక విమానాశ్రయాలు ఉండే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వచ్చే యేడాది ఐటీ నియామకాలు డబుల్!




**న్యూఢిల్లీ, మార్చి 13:** ఐటీ రంగంలో నూతన నియామకాలు పుంజుకొనే అవకాశం ఉంది. ఏప్రిల్ నుంచి మొదలుకానున్న ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 1,50,000మందిని కంపెనీలు నియమించుకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే దాదాపు రెట్టింపు నియామకాలు జరగనున్నాయి. ఈ విషయాన్ని రిక్రూటింగ్ సంస్థ టీమ్‌లీజ్ తన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి ఐటీలో కొత్తగా నియమించుకొనే వారి సంఖ్య 85వేల నుంచి 95 వేలకు చేరే అవకాశం ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో దీని సంఖ్య దాదాపు రెట్టింపు కానుంది. ఇక యాక్సెంచర్, క్యాప్‌జెమిని, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ఐటీసేవల సంస్థలు 1,60,000 నుంచి 1,80,000మంది వరకు ఫ్రెషర్లను నియమించుకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. 2024లో పెద్దఎత్తున ఉద్యోగాల కోతలు, నూతన నియామకాలు నెమ్మదించడం వల్ల 280 బిలియన్ డాలర్లకు పైగా ఉన్న ఔట్ సోర్సింగ్ పరిశ్రమ సవాళ్లను ఎదుర్కొంది. ఇక 2025 ఆర్థిక సంవత్సరంలో ఫ్రెషర్ల నియామకాలు తగ్గినప్పటికీ కొంత మొత్తం ఉద్యోగుల సంఖ్య కాస్త పెరిగింది. అమెరికాఅధ్యక్షుడు చేపడుతున్న సుంకాల ప్రతి పాద నలు, ఆర్థిక అనిశ్చితి విధివిధా నాల కారణంగా సెంటిమెంట్ మరీ దెబ్బతింది. అయితే చాలా కంపెనీలు తమ శ్రామిక శక్తిని, ముఖ్యంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ పరివర్తనలో పాత్రల కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ నైపుణ్యంతో తాజాగా గ్రాడ్యుయే షన్ పూర్తి చేసుకొని వచ్చే వారి నియామకాలు పెరిగే అవకాశం ఉందని టీమ్‌లీజ్ డిజిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నీతి శర్మ అన్నారు.

# ఫ్లిప్‌కార్ట్ కోఫౌండర్ కొత్త కంపెనీ

**ముంబై, మార్చి 13:** ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్ ఆసియా అంతటా విభిన్న కంపెనీలు తమ వినియోగదారులను పెంచుకోవడానికి, బ్రాండ్లను విస్తరించడానికి సహాయపడేలా 'ఆప్ట్రా' అనే కొత్త కంపెనీని ప్రారంభించారు. టెక్నాలజీ, సప్లై చైన్ నైపుణ్యం, ఫ్రాంచైజింగ్ భాగస్వామ్యాలను ఉపయోగించుకొని కొత్త మార్కెట్ లోకి ప్రవేశించేటప్పుడు బ్రాండ్లు ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేలా ఈ స్టార్టప్ ఆయా కంపెనీలను సర్వీసు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వాల్‌మార్ట్ కొనుగోలుకు ముందు ఫ్లిప్‌కార్ట్‌ను ప్రపంచంలోని ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ల్లో ఒకటిగా మార్చడంలో బన్సాల్ కీలక పాత్ర పోషించారు. సాంస్కృతిక, నియంత్రణ, మౌలిక సదుపాయాల అవరోధాలతో పోరాడుతున్న బ్రాండ్లకు ప్రస్తుతం బిన్నీ ఆప్ట్రాను ఒక పరిష్కారం గా చూపించే ప్రయత్నం చేస్తున్నారు.



డిజిటల్ సాధనాలు, మాస్టర్ ఫ్రాంచైజ్ అవకాశాలను ఏకకాలంలో అందించడం ద్వారా గ్లోబల్ మార్కెట్‌లోకి ప్రవేశాన్ని సులభతరం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మొత్తం కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి ఆప్ట్రా ఎఐ ఆధారిత సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. డేటా అనలిటిక్స్, ఆటోమేషన్, సమర్థవంత మైన వ్యూహాలను సమీకృతం చేయడంద్వారా కంపెనీ అంతరాయంలేని మార్కెట్ ను సృష్టించాలని భావిస్తుంది. ఇ-కామర్స్ కార్యకలాపాలను విస్తరించడంలో బన్సాల్ అను భవం కంపెనీ సామర్థ్యాన్ని పెంచ డానికి రోబోటిక్స్, ఆటోమేషన్‌తో కూడిన గ్లోబల్ సప్లై చైన్‌ను నిర్మించడానికి ఎంతో ఉపయోగపడు తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇ-కామర్స్, రిటైల్ రంగా లకు చెందిన అనుభవజ్ఞులైన నిపుణులతో ఆప్ట్రా నాయకత్వ బృందాన్ని సిద్ధం చేసింది. నోకియా, యాపిల్ అమెజాన్ ఇండియాలో మాజీ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసిన రంజిత్ బాబును ఎలక్ట్రా నిక్స్ అండ్ జనరల్ మర్కండైజ్ సీఈఓగా నియమిం చారు. గతంలో లెండింగ్ కార్ట్, ఫ్లిప్‌కార్ట్‌లో పనిచేసిన గిరిధర్ యాసను కంపెనీ టెక్నాలజీ విభాగానికి నేతృత్వం వహించేలా ప్రణాళికలు సిద్ధంచేశారు. సప్లై చైన్ కార్యకలాపా లను ఫ్లిప్‌కార్ట్, స్విగ్గీలో అనుభవం ఉన్న ఆనంద్ రాజ్ పర్యవేక్షి స్తున్నారు. ఎక్స్ప్రీరియో, టెర్రాస్పాన్ బ్రాండ్లలో కీలక స్థానాల్లో పని చేసిన పునీత్ ఖన్నా, రాహుల్ గుప్తాలు ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నా రు. ప్రపంచంలోని మొత్తం వినియోగదారుల వృద్ధిలో ఆసియా సుమారు 70శాతం వాటాను కలిగి ఉంది. ఇది ఇ-కామర్స్, మారుతున్న వినియోగ దారుల అలవాట్లకు కీలక మార్కెట్‌గా అవతరిస్తోందని కంపెనీ నమ్ముతుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.